తెలుగు సామెతలు

తెలుగు సామెతలు

సరస్వతి పబ్లికేషన్
సత్యనారాయణపురం,
విజయవాడ - 520 011

TELUGU SAMETALU

First edition
2003

Cover Design
N.V. RAMANA

Printed at
Kamakshi web offset

Published by
SARASWATHI PUBLICATION
Satyanarayanapuram,
Vijayawada-11

Price
Rs50/-

తెలుగు
సామెతలు

అ

అత్తకొట్టిన కుండ అడుగోటికుండ, కోడలు కొట్టినకుండ కొత్తకుండ.
అత్త చేసిన పనులకు ఆరుళ్ళు లేవు.
అత్త పేరు బెట్టి కూతురిని కుంపట్లో వేసినట్టు.
అత్త మంచి, వేముల తీపు లేదు.
అత్త వల్ల దొంగతనమును, మగనివల్ల రంకును నేర్చుకొన్నట్టు.
అత్తిపండు పగల కొట్టితే అన్నీ పురుగులే.
అత్తి పూచినట్టు.
అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.
అందము చిందినట్టు, నాగరికము నష్టమయినట్టు.
అంగటి వీధిలో ఆలిని పడుకోబెట్టి వచ్చేవారు పోయేవారు దాటిపోయినారు అన్నట్లు.
అంగట్లో అన్నీ ఉన్నవి,అల్లుని నోట్లో శనివున్నది.
అంగడి అమ్మి గొంగళి కొన్నట్టు.
అంగిట విషము, మున్నాలికన తియ్యదనము.
అంచుడాబే గాని, పంచె డాబు లేదు.
అందులో పసలేదు, గంజిలో వార్చుమన్నట్లు.
అంధునకు అద్దము చూపినట్టు.
అంబటికిఆశ, మీసాలకూ ఆశ.
అంబటి యేరు వచ్చినది అత్తగారూ అంటే, కొలబుర్ర నా చేతిలో వున్నది కోడలా అన్నదట.
అంబలితాగేవారికి మీసాలు యెగబట్టేవారు కొందరా.
అక్కన్న మాదన్నగారు అందలమెక్కితే, సాటికి సరప్ప చెరువు ఎక్కినాడట.
అగడ్తలో పడ్డ పిల్లికి అదే వైకుంఠం.
అగస్త్య భ్రాత.
అగ్గున అయితే అంగడికి వస్తుంది.
అగ్గువ అయితే అందరూ కొంటారు.
అగ్నికి వాయువు సహాయమయినట్టు.
అటయితే వైద్యకట్నము, ఇటయితే వైతరణీ గోదానము.
అట్లు వండే అత్తకు అరవై ఆరు ఎత్తులు పెట్టినట్లు.
అడక్కుండా చెప్పులిచ్చాడు, అడిగితే గుట్ట మిస్తాడని అనుకొన్నట్లు.

అడగనేరను పూడ్చి పెట్టమన్నట్లు.
అయితే ఆదివారం, కాకుంటే సోమవారం.
అయ్య దాసండ్లకు పెట్టితే, అమ్మ జంగాలకు పెట్టినది.
అయ్యవారు అటికంత, అయ్యవారి పెండ్లాము పుటికంత.
అయ్యేదాక అరిసెల పాకం, అయిం తరువాత బూరెల పాకం.
అరకాసు పనికి ముప్పాతిక బాడుగ.
అరగ దీసిన గంధపు చెక్కకు వాసన తగ్గునా?
అరచేతి రేగుబంటికి అద్దము కావలెనా ?
అరచేతిలో ఉప్పు పెడితే ఆరు నెలలు తలచుకోవలెను.
అరచేతిలో వైకుంఠము చూపినట్లు.
అరవై ఏండ్లయిన తర్వాత అమ్మా అన్నాడట.
అదృష్టం కలిసొస్తే ఆలు పెండ్లామవుతుంది.
అదుగో అంటే ఆరు నెలలు.
అగ్నిలో మిడత పడ్డట్టు.
అగ్నిహోత్రమునకు పోయిన సోమిదేవమ్మ ఆరునెలల గర్భముతో వచ్చినది.
అచ్చం తిరుమణిధారి అయితే పుల్ల పట్టడంలో తెలుసును.
అటయితే కందిపప్పు, ఇటయితే పెసరపప్పు.
అదును చూసి పొదల్లో చల్లినా పండుతుంది.
అదే పతకమయితే మనము బ్రతకమా?
అద్దము మీద పెసరగింజ పడ్డట్టు.
అంటే ఆరడి అవుతుంది అనకుంటే అలుసవుతుంది.
అందములో పుట్టిన గంధపుచెక్క, అముదములో పుట్టిన మడ్డి
అందని పూలు దేవునికి అర్పణ.
అద్దెకు వచ్చిన గుర్రాలు అగడ్తలు దాటుతవా?
అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పిపోదు.
అదృష్టం అందలమెక్కిస్తానంటే, బుద్ధి బురదలోకి లాక్కెళ్ళిందట.
అదృష్టవంతుణ్ణి చెరిపేవారు లేరు, భ్రష్టుణ్ణి బాగుపరిచేవారూ లేరు.
అధమునికి ఆలయ్యేకంటే, బలవంతునికి బానిస అయ్యేది మేలు.
అడివి ఉసిరికాయ, సముద్రపు ఉప్పు కలిసినట్టు.
అడుక్కు తినేవానికి అరవై ఊళ్ళు.
అడుగులోనే హంస పాదా
అడ్డగోడమీది పిల్లి.
అధికాశ లోక దారిద్ర్యము.
అనుభవం ఒకరిది, అర్భాటం ఇంకొకరిది.
అనుమానం ముందు పుట్టి ఆడది తర్వాత పుట్టింది.
అనుమానం మొగుడు ఆలిని వీపుకు కట్టు కొంటే. పెండ్లాము మిండమగని కొప్పులో

బెట్టుకున్నదట.
అన్నము లేకపోతే వరి అన్నము, బట్టలేక పోతే పట్టుబట్ట.
అన్న వస్త్రాలకు పోతే ఉన్న వస్త్రం ఊడిపోయింది.
అన్యాయపురిలో ఆలి మొగుడికి రంకు.
అన్నీ పండించిన రైతుకు అన్నం కరువు.
అప్పిగాడుపోతే అపంచా నాకే, పాపిగాడు పోతే ఆపైపంచా నాకే
అప్పు అక్కరకు వచ్చునా ?
అన్నెం పున్నెం తినడానికి ఆలి తమ్ముడు, మగని తద్దినం పెట్టడానికి మగని తమ్ముడు.
అపనింద అవతలికి పోతే, నిందవచ్చి నెత్తిమీద పడ్డది.
అప్పు దొరికితే పప్పుకూడు.
అప్పు మెప్పు.
అప్పు లేకపోతే ఉప్పుగింజే మేలు.
అప్పుల వాని నమ్ముకొని అంగడికి పోరాదు, మిండని నమ్ముకొని జాతరకు పోరాదు.
అప్పులేని గంజి దొప్పెడే చాలును.
అబద్ధమాడినా గోడ పెట్టినట్టు వుండవలెను.
అబద్ధం చెపితే అన్నం పుట్టదు. నిజం చెబితే నీళ్లు పుట్టవు.
అబద్ధాల నోటికి అరవీసెడు సున్నం కావాలి.
అబ్బ పెంచిన బిడ్డయినా కావాల, అమ్మ పెంచిన బిడ్డయినా కావాల, ముండపెంచిన బిడ్డ మండలాధిపతి అవుతాడా?
అబ్బిగాడు చస్తే ఆ పంచె నాది.
అబ్బురాన బిడ్డ పుట్టెను. దగ్గపార తేరా చెవులు కుట్టుతాను.
అభ్యాసము లేని రెడ్డి అందలమెక్కితే అటూ ఇటూ అయినదట.
అమర్చినదాంట్లో అత్తగారు వేలు పెట్టినది.
అయితే అరుగు, కాకపోతే కంది.
అయినవారందరు ఆ దోవనుపోగా, జంగాన్ని పట్టుకొని జాము ఏడ్చినాడు.
అయినోడిని అడిగేకంటె, కానోణ్ణి కాళ్ళు పట్టుకొనేది మేలు.
అయినవారు లోతుకు తీస్తే, కానివారు మెట్టకు తీస్తారు.
అయ్యకు విద్యా లేదు, అమ్మకు గర్వమూ లేదు.
అమ్మదగ్గిర కింద పడుకొన్నా, అబ్బ దగ్గర నేల పడుకున్నా ఒకటే !
అన్నీ వున్నవి, అయిదవతనము లేదు.
అన్నీ సాగితే రోగమంత భోగం లేదు.
అప్ప ఆర్భాటం, బావ బడాయేగాని, ఆకలి వేస్తే అన్నంమెతుకు లేదు.
అప్ప చెల్లెలు బ్రతుకగోరితే, తోడి కోడలు చావు కోరుతుంది.
అప్పటి మాటకు దుప్పటి యిచ్చినాను గాని, కలకాలము కప్పుకోనిచ్చినానా?
అమ్మ పెట్టే నాలుగు అప్పుడే పెడితే చెయ్యనా?
అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి.

అరటి పండు వలిచి చేత వుంచినట్టు.
అరుంధతీ కనపడదు, అధ్వాన్నమూ కనపడదు, అరవై వరహాల అప్పు మాత్రము కనపడుతున్నది.
ఆర్తి దుఃఖం ఆరునెలలు, కడుపు దుఃఖం కలకాలం.
అలకాపురం కొల్లగొట్టినా అదృష్టహీనుడికి ఏమీ దక్కదు.
అలవాటు లేని ఔపాసనం చెయ్యబోతే మీసాలన్నీ తెగకాలినవి.
అలివిగాని ఆలిని కట్టుకొని మురిగి చచ్చెరా ముండా కొడుకు.
అల్లుడికి నెయ్యిలేదు, అల్లుడితోటి కూడా వచ్చిన వారికి నూనె లేదు.
అల్లుడికి వండిన అన్నము కొడుకుకు పెట్టి కొట్టుకొన్నదట.
అవలక్షణము గలవానికి అక్షంతలు యిస్తే, అవతలికి పోయి నోట్లో వేసుకున్నాడట.
అవసరగానికి ఆకులో పెట్టు, నాకు నేలను పెట్టు.
అంగట్లో బెల్లం, గుళ్ళో లింగానికి నైవేద్యం.
అందనిపూలు దేవునికి అర్పణ అన్నట్లు.
అందని మ్రాని పండ్లకు ఆశపడ్డట్లు.
అగ్నికి వాయువు తోడైనట్లు.
అగ్నిలో ఆజ్యం పోసినట్లు.
అడకత్తెరలో పోక చెక్కవలె.
అడవి కాచిన వెన్నెల.
అడుసులో నాటిన స్తంభము.
అర్ధరాత్రి వేళ అంకమ్మ సివాలు.
అర్ధశేరు బియ్యం తింటావురా ? అంటే మూడు మెతుకులు విడిచి పెడతానన్నాడట.
అర్థమూ, ప్రాణమూ ఆచార్యాధీనము, తాళమూ, దేహమూ నా అధీనము.
అర్జీలకు పనులు కావు, ఆశీర్వచనాలకు బిడ్డలు పుట్టరు.
అతి రహస్యం బట్ట బయలు.
అత్తపేరు పెట్టి కూతుర్ని కుంపట్లో వేసినట్లు.
అదంత్రునికి ఆశపెట్టరాదు – బలవంతునికి చోటివ్వరాదు.
అద్దెకు వచ్చిన గుర్రాలు – అగడ్తలు దాటుతాయా?
అన్నీ తెలిసినవాడూ లేడూ ఏమీ తెలియనివాడూ లేదు.
అప్పు లేకపోతే ఉప్పు గంజేమేలు.
అంగట్లో అరువు తలమీద బరువు.
అంగటి వీధిలో అబ్బా! అంటే, ఎవరికి పుట్టావురా కొడకా! అన్నట్లు.
అంగిట్లో బెల్లం, ఆత్మలో విషం.
అంటక ముట్టక దేవుడికి పెడుతున్నాను, ఆశపడకండి బిడ్డలారా! అవతలికి పోండి అన్నాడట!
అంటుకోను ఆముదం లేదుకాని, మీసాలకు సంపెంగ నూనె.
అంటుబొద్దు, ఆవుతల, ఎద్దుకు – జారుబొద్దు, చనుకట్టు, ఆవుకు ముఖ్య లక్షణాలు.

అండ 'వుంటే' 'కొండ' బద్దలు కొట్టవచ్చు.
అంతంత కోడికి అర్ధశేరు మసాలా.
అంతనాడులేదు, ఇంతనాడులేదు, సంతనాడు కట్టింది ముంతంత కొప్పు.
అంత పెద్ద పుస్తకం చంకలో వుంటే, పంచాంగం చెప్పలేవా అన్నట్టు.
అంతా నిండా మునిగాక చలేమిటి?
అంతము లేని చోటు లేదు, ఆదిలేని ఆరంభం లేదు.
అంత వురిమీ – ఇంతేనా కురిసింది.
అంతా అన్నీ తెలిసినవాడూ లేడు, ఏమి తెలియనివాడూ లేడు.
అంతా అయిన వాళ్ళే, మంచినీళ్ళు పుట్టవు.
అంతా ఆడపిల్లలే ఉంటే అన్నీ అబద్దాలే చెప్పాలట.
అంతా బ్రాహ్మణులే అయితే కోడిపెట్ట ఏమైనట్లు.
అంతా మనవాళ్ళే గాని, అన్నానికి రమ్మనే వాళ్ళే లేరు.
అంత్య నిష్ఠూరం కన్నా, ఆది నిష్ఠూరం మేలు.
అందం చందం లేని మగడు మంచం నిండా వున్నట్లు.
అందని ద్రాక్షపండ్లు పుల్లన అన్నట్లు.
అంద ముంటే ఆయెనా? అదృష్టం వుండద్దా?
అందరికన్నా తాడిచెట్టు పెద్ద.
అందరి కాళ్ళకు మొక్కినా అత్తారింటికి పోక తప్పదు.
అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు.
అందరికీ అన్నం పెట్టేవాడు – రైతే.
అబద్ధమాడినా అతికినట్లుండాలి.
అబద్ధాల పంచాంగానికి అరవై ఘడియలూ వర్జ్యమే.
అమ్మ పెట్టను పెట్టదూ, అడుక్కు తిననూ తిననివ్వదు.
అవ్వాకావాలి, బువ్వా కావాలి.
అందరినీ మెప్పించడం అలవిగాని పని.
అందరూ అందలమెక్కితే మోసేదెవరు?
అందరూ మాటలు చెప్పేవారే గాని, ఉద్యోగ మిచ్చేవారు ఒకరూ లేరు.
అయ్యవారిని చేయబోతే కోతి అయింది.
అందరూ శ్రీ వైష్ణవులే – బుట్టెడు రొయ్యలు మాయమయ్యాయి.
అందానికి దాల్చిన ఆభరణం ఆపదలో ఆదుకుంటుంది.
అందితే తియ్యన, అందకుంటే పుల్లన.
"అ ఆ"లు రావు, కానీ అగ్రతాంబూలం మాత్రం కావాలి.
అకటా వికటపు రాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారం.
అక్క ఆరాటమేగాని, బావ బతకడు.
అంధునికి అద్దం చూపినట్లు.
అక్కరకురాని అర్థమెందుకు? అక్కరకురాని చుట్టమెందుకు?

అక్కరకు వచ్చినవాడే అయిన వాడు.
అక్క మనది అయితే బావ మన వాడవుతాడా?
అక్కర గడుపుకొని తక్కెడ పొయ్యిలో బెట్టినట్లు.
అక్కర తీరితే, అక్క మొగుడు కుక్క.
అగ్నిలో ఆజ్యం పోసినట్లు.
అగ్ని శేషం, ఋణ శేషం, శత్రు శేషం ఉంచరాదు.
అచ్చమ్మ పెళ్లిలో బుచ్చమ్మ శోభనం.
అచ్చిరాని కాలంలో అదుక్కు తినబోతే ఉన్నబొచ్చె కాస్త ఊడ్చుకొని పోయిందట.
అచ్చివచ్చిన భూమి అడుగయినా చాలు.
అచ్చివస్తే హనుమంతుడి మూర, లేకపోతే కోతిమూర.
అగ్రహారం పోతే పోయింది గాని యాక్టు అంతా బాగా తెలిసింది.
అగ్గి మీద గుగ్గిలం చల్లినట్లు.
అగ్గువ కొననీయదు, ప్రీతి అమ్మనీయదు.
అత్తవారిల్లంటే కత్తుల బోను.
అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు.
అత్తా ఒక ఇంటి కోడలే, మామా ఒక ఇంటి అల్లుడే.
అత్తా నీ కొంగు తొలిగిందన్నా తప్పే తొలగ మబలేదన్నా తప్పే.
అజీర్ణానికి ఆకలి మెండు.
అడిగితే చిరాకు, అడగకపోతే పరాకు.
అడిగేవాడికి చెప్పేవాడు లోకువ.
అడ్డము దిడ్డము తిరిగెడి తెడ్డెరుగునె పాడి తీపి.
అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలనాడు బిడ్డలా.
అడ్డాలు రాకుంటే అసలు పనిలో సాయపడ్డట్టే.
అటుకులు బొక్కేనోరు, ఆడిపోసుకొనే నోరు ఊరుకోవు.
అడగబోయిన అల్లీ సాబ్ రాలేదు, పిలవబోయిన పీరు సాబ్ రాలేదు.
అడవిలో ఆంబోతై తినాలి, అత్త ఇంట్లో అల్లుడై తినాలి.
అడగందే అమ్మయినా పెట్టదు.
అడ్డేటు మీద గుడ్డేటు.
అతికించిన కోరమీసం అట్టే నిలుస్తుందా?
అతిచేస్తే గతి చెడుతుంది.
అతివృష్టి అయినా, అనావృష్టి అయినా ఆకలిబాధ తప్పదు.
అత్త కాలం కొన్నాళ్లు కోడలి కాలం కొన్నాళ్లు.
అడుక్కు తినేవాడికి ఆలి అయ్యేకంటే – భాగ్యవంతుడికి బానిస అయ్యేది మేలు.
అడుగు తప్పితే పిడుగు తప్పుతుంది.
అత్త చచ్చిన ఆరు నెలలకి కోడలు వలవలా ఏడ్చిందట.
అత్త చస్తే కోడలు ఏడ్చినట్లు

అత్త బద్దలు కొడితే మట్టి కుండ, కోడలు బద్దలు కొడితే బంగారు కుండ.
అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు
అత్త మెచ్చిన కోడలూ లేదు. కోడలు మెచ్చిన అత్తా లేదు.
అత్తలేనమ్మ ఉత్తమురాలు, మామ లేనమ్మ మరీ భాగ్యశాలి.
అత్త లేని కోడలుత్తమురాలు, కోడలు లేని అత్త గుణవంతురాలు.
అత్త వారి ఇంటి ఐశ్వర్యం కన్నా పుట్టింటి గంజి మేలు.
అత్తవారింటి సుఖము మోచేతి దెబ్బవంటిది.
అదను ఎరిగి సేద్యమూ పదును ఎరిగి పైరు.
అదరా బదరా పదరా మొగుడా అని ఏ పని చేయవద్దు.
అదుపుకు రాని ఆలిని, అందిరాని చెప్పును విడవమన్నారు.
అదుక్కు తినేవాడికి అరవై ఇళ్ళు/ఊళ్ళు
అడుసు తొక్కనేల? కాలు కడగనేల?
అదిగో అంటే ఆరునెలలు.
అదేమిటి రెడ్డి, వంగి వంగి నడుస్తావంటే ఎప్పటి కాలు ఇంత కాలం పని చేసిందే గొప్ప అన్నాడుట.
అదృష్టం వుంటే చేయి జారిపోయేది కూడా చేతికి వస్తుంది.
అధికారం బంగారు గొలుసుల బందిఖానా.
అధికారికి చెవులుంటాయిగాని కళ్లుండవు.
అధికారి భార్యపోతే అందరూ మూలుగుతారు. అధికారే పోతే ఎవ్వరూ రారు.
అనుభవం ఒకరిది ఆర్భాటం ఇంకొకరిది.
అనుమానం ప్రాణ సంకటం.
అనువుగాని చోట అధికులమనరాదు.
అద్దె వస్తే అణా, వాడై పోతే రూపాయి.
అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పిపోదు.
అదృష్టవంతుణ్ణి చెరిపే వారు లేరు, భ్రష్టుణ్ణి బాగుపరిచేవారు లేరు.
అన్నం అరగడిలో అరుగుతుంది, ఆదరణ శాశ్వతంగా వుంటుంది.
అన్నం చొరవేగాని, అక్షరం చొరవలేదు.
అధికారీ, తలారీ ఒకటైతే అనుకున్నట్లు దొంగిలించవచ్చు.
అనంతపురం అప్పయ్యదీ బట్టతలే, నా మొగుడిదీ బట్టతలే: అయితే అప్పయ్యది ఐశ్వర్యపు బట్టతలయితే నా మొగునిది పేను కొరికిన బట్టతల.
అనగా అనగా రాగం తినగా తినగా రోగం.
అన్నం తిన్నవారు, తన్నులు తిన్నవారు మరిచిపోరు.
అయినవాడు కాలుదువ్వితే, కానివాడు మీదికి వస్తాడు.
అయినవాళ్ళకు ఆకులలోను, కానివాళ్ళకు కంచాల లోను.
అయినోణ్ణి అడిగే దానికంటే, కానోణ్ణి కాళ్లు పట్టుకునేది మేలు.
అన్నమైతేనేమిరా? సున్నమైతేనేమిరా ? ఈ పాడుపొట్టకు అన్నమే వేతమ్మురా.

అన్నవారు బాగున్నారు, పడినవారు బాగున్నారు, నడుమ వున్న వారే నలిగి చచ్చారు.
అన్ని కార్తెలు తప్పినా హస్తకార్తె తప్పదు.
అన్నిటికి వాతే మందనే వైద్యుణ్ణి అవతలే ఉంచు.
అన్ని రసాలకన్న అధర రసము మిన్న.
అన్ని దానాలకంటే నిదానం మంచిది.
అన్ని రుచులు సరేగాని, అందులో ఉప్పులేదు.
అన్నీ పండించిన వాడికే అన్నం కరువు.
అన్నీ వున్న విస్తరి అణిగి మణిగి వుంటుంది; ఏమీలేని విస్తరి ఎగిరెగిరి పడుతుంది.
అన్యాయపు ఊరిలో ఆలూ మొగుడికే రంకు.
అపండితుడికంటే అర్ధపండితుడే అపాయకరం.
అపకారికైనా, ఉపకారం చేయాలి.
అప్పు ఎప్పటికైనా ముప్పే.
అప్పు తీర్చేవాడికి, అపహరించే వాడికి పత్రం (ప్రాంసరి నోటు) అవసరం లేదు.
అప్పు ఇచ్చివాడు బాగు కోరును, తీసుకున్నవాడు చెడు కోరును.
అప్పులున్న వాడి వెంట, చెప్పులున్న వాడివెంట పోరాదు.
అప్పులేనివాడు అధిక సంపన్నుడు.
అబద్ధం చెపితే అన్నం పుట్టదు, నిజం చెపితే నీళ్ళు పుట్టవు.
అబద్ధముల నాలకించు ఆఫీసరుకు ఉద్యోగులందరూ చెడ్డవారే.
అబ్బలేని బిడ్డ, కంచెలేని చేను, కన్నతల్లి లేని బిడ్డ ఒకటే.
అభాగ్యుడికి ఆకలెక్కువ, నిర్భాగ్యుడికి నిద్ర ఎక్కువ.
అభ్యసించిన విద్య అంతరించదు.
అభ్యాసము కూసు విద్య.
అమరం నోటికి వసంత కావ్యాలెందుకు? కాల్చనా!
అమరితే ఆడది అమరకుంటే గాడిద.
అమ్మ పుట్టిల్లు మేనమామ కెరుక.
అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినా తిననీయదు.
అమ్మబోతే అడివి కొనబోతే కొరివి.
అడగందే అమ్మయినా పెట్టదు.
అయితే అవతల ఒడ్డు, కాకుంటే ఇవతలి ఒడ్డు.
అయితే అమీరు కాకపోతే గరీబు.
అయితే ఆరిక (ధాన్యం) కాకుంటే కంది.
అయిదవతనం లేని అందం అడుక్కుతిననా?
అయిదులో వంగనిది అరవైలో వంగుతుందా?
అయిదేళ్ళ ఆడపిల్ల అయినా మూడేళ్ళ మగపిల్లవాడికి లోకువే.
అయిపోయిన పెళ్లికి మేళం ఎందుకు.
అసలు కన్నా వడ్డీ ముద్దు – వడ్డీ ఆశ అసలుకే నష్టం.

అసలు కన్నా వడ్డీ ముద్దు, కొడుకుకన్న మనవడు ముద్దు.
అవ్వకు మనుమడు ఆవులింత నేర్పినట్లు.
అవ్వను పట్టుకొని వసంతా లాడినట్లు.
అసలు దేవుడికే లేక అఘోరిస్తుంటే ఆంజనేయులు నాకూ గుడి అన్నట్టు.
అసలే అయోమయం, అందుకుతోడు అంధకారం.
అయ్యకు ఆరాటమేగాని పోరాటం తక్కువ.
అయ్యకు తొంభై ఎనిమిది మంచి గుణాలున్నాయి. కానీ, రెండు గుణాలు తక్కువ. అవి – ఒకటి : తనకుగా తోచదు, మరొకరు చెపితే వినరు.
అయ్యతో సద్దన్నం తిని అక్కతో వేడన్నం తిని, అమ్మతో మారన్నం కూడా తింటాడు.
అయ్యకు రెండో పెళ్లి అని సంతోషమేగాని అమ్మకు సవతి పోరు అని ఎరుగడు.
అయ్యకు వణుకు ప్రాయం అమ్మకు కులుకు ప్రాయం.
అవ్వ వడికిన నూలు తాత మొలతాడుకి సరి.
అవ్వా కావాలి, బువ్వా కావాలి అంటే ఎలా?
అశుద్ధం మీద రాయివేసి ముఖమంతా చిట్లించుకున్నట్లు.
అసత్యంతో సంపాదించుకున్న పలుకుబడి, సత్యం బయట పడే వరకే ఉంటుంది.
అసలే కోతి దానికితోడు కల్లు తాగింది, పైన తేలు కుట్టింది.
అసూయ ముందు, ఆడది వెనుక.
అయ్యేపూజ అవుతుందనీ, ఊదే శంఖం ఊదేస్తాం.
అరక అరిగితే గరిసె విరుగుతుంది.
అల్లుడి కత్తికి రెండువైపులా పదునైతే, అతని అక్కకు ఆరువైపులా పదును.
అల్లుడితో భోజనం, కొడుకుతో చదువు లాభసాటి వ్యవహారం.
అవివేకితో చెలిమి కంటే వివేకితో విరోధం మేలు.
అరకాసుకి కోల్పోయిన శీలం, అంతులేని ధనమిచ్చినా తిరిగి రాదు.
అరగని కూడు, జరగని మాట.
అరచేతిలో వెన్నబెట్టుకొని నెయ్యికి ఊరంతా తిరిగినట్టు.
అరచేతిలో వైకుంఠం చూపినట్టు.
అరణ్య రోదనం.
అరనిమిషం తీరిక లేదు, అర్ధరూపాయి సంపాదన లేదు.
అరవం అధ్వాన్నం, తెలుగు తేట, కన్నడం కస్తూరి.
అరవ ఏడుపు.
అల్పుడెప్పుడు పల్కు ఆడంబరముగాను, సజ్జనుండు పల్కు చల్లగాను.
అల్పుని దగ్గరికి జేరిస్తే అధిక ప్రసంగం చేస్తాడు.
అరవ చాకిరి మంగలి (సర్వాంగ క్షౌరం చేసే మంగలి) అందరికి దొరకొద్దూ?
అరవల పొట్ట, తమలపాకుల కట్ట, ఎప్పుడూ తడుపుతూనే ఉండాలి.
అరవై అడుగుల గడనెక్కి ఆడినా, అతను కిందికి దిగి పైసలు తీసుకోవాల్సిందే.

అరవై ఆరు పిండివంటలు ఆవు చంటిలోనే వున్నాయి.
అరవై ఏండ్లు నిండినవాణ్ని ఆలోచన అడక్కు, ఇరవై ఏండ్లు నిండని వానికి పెత్తనమీయకు.
అరవై వరహాలు యిచ్చినా అత్తవంటి బానిస దొరకదు.
అలకాపురికి రాజైనా అమితంగా ఖర్చు చేయగూడదు.
అలల సముద్రమైనా దాటి అర్థం(ధనం) ఆర్జించాలి.
అల్ప పాండిత్యం అనర్థానికి మూలకారణం.
అలిగి అత్తవారింటికి, చెడి చెల్లెలింటికి పోకూడదు.
అలిగే బిడ్డతో, చెలిగే గొడ్డుతో ఏగేది కష్టం.
అరకాసు పనికి ముప్పాతిక బాడుగ.
అరఘడియ భోగం, ఆరు నెలల రోగం.
అలివిగాని ఆలిని కట్టుకొని మురిగి చచ్చెరా ముండాకొడుకు.
అల్పుడికి ఐశ్వర్యం వస్తే అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట.
అల్లమంటే తెలియదా బెల్లం మాదిరి పుల్లగా వుంటుంది అన్నాడట.
అల్లునికి బెట్టు ఇల్లాలికి గుట్టు.
అరిటాకు మీద ముల్లుపడ్డా, ముల్లుమీద అరిటాకు పడ్డా అరిటాకుకే ముప్పు.
అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు.

ఆ

ఆశపడి పోసినన్నం తింటే, పాడుపడి పది లంఖణాలు చేసినట్లు.
ఆశలేని కూటికి ఆకలి లేదు.
ఆశ్లేష వాన అరికాలు తడవదు.
ఆ సోది మాటలకు అర్థమూ లేదు, గుడ్డికంటికి చూపూ లేదు.
ఆచారం ఆరు బారలు, గోచి పాత మూడు బారలు.
ఆకు వేసి నేలమీద వడ్డించినట్లు.
ఆగడపలు వేసినవి అత్తా అంటే, అట్లకు బియ్యం నానబొయ్యి కోడలా అన్నదట.
ఆకును అందదు, పోకను పొందదు.
ఆకు పోయి నూతపడితే, వెతకపోయి ఏడుగురు పడ్డారట.
ఆచారం ఆచారం అన్నం బొట్లు అంటే, పెద్ద చెరువు కుక్క ముట్టుకున్నది అన్నట్లు.
ఆచారం ఆరుబారలూ, గోచిపాత మూడు బారలూ.
ఆగం అడివప్పా అంటె, మడిగ తెరువప్పా అన్నదంట.
ఆచారం ముందర, అనాచారం వెనుక.
ఆచారానికి అంతము లేదు, అనాచారానికి ఆదీ లేదు.
ఆ అంటే అపరాధము ఊ అంటే ఉపరాధము నారాయణ అంటే బూతుమాట.
ఆ అంటే అలుసైపోతుంది, ఊ అంటే ఊపిరిపోతుంది.
ఆ ఇంట్లో ఆరాడే బాల వితంతువు నీ భార్యా, మీ అన్న భార్యా? అని అడిగాడంట.

ఆ ఊరికి ఈ ఊరెంత దూరమో ఈ ఊరికి ఆ ఊరు అంతే దూరం.
ఆటాపాటా మాయింట, మాపటి భోజనం మీ ఇంట.
ఆడకాడక సమర్తాడితే, చాకలోడు కోక ఎత్తుకు పోయినాడట.
ఆడది తిరిగి చెడును, మగవాడు తిరగక చెడును.
ఆ తుష్టికి యీ నష్టికీ సరి.
ఆత్మా రావే నూతపడుదాము అంటే, ఆదివారము రోజున అందరమూ పడుదాము అన్నదట.
ఆదాయము లేకనే శెట్టి వరదబోదు.
ఆపద మొక్కులు, సంపద కుంట్లు.
ఆపదలైనా, సంపదలైనా ఒంటరిగా రావు.
ఆకలి గొన్న కరణము కవిలె తీసినాడు.
ఆడది బొంకితే గోడపెట్టినట్టు, మొగవాడు బొంకితే తడిక పెట్టినట్టు.
ఆడలేక మద్దెల ఓడన్నట్లు.
ఆపస్తంబులా ఆశ్వలాయనులా అంటే ఆపస్తంబులమూకాము, ఆశ్వలాయనులమూ కాము, అప్పారావు గారి హర్కారాలము అన్నారట.
ఆమడలు దూరమైతే అంతఃకరణలు దూరమా ?
ఆవు ఎక్కడ తిరిగితే నేమి మన ఇంటికి వచ్చి పాలిస్తే సరి.
ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా.
ఆవును కొంటే దూడను గూడా కొన్నట్లే.
ఆవు పాడి ఎన్నాళ్ళు? ఐశ్వర్యమెన్నాళ్లు? బఱ్ఱె పాడి ఎన్నాళ్లు భాగ్యమెన్నాళ్ళు.
ఆవు ముసలిదైనా పాల రుచి తగ్గుతుందా?
ఆవు మేత లేక చెడింది, పైరు చూడకుంటే చెడింది.
ఆకలని రెండుచేతులతో తింటారా?
ఆకలి అవుతున్నది అత్తగారూ అంటే, రోకలి మింగవే కోడలా అన్నదట.
ఆకలి ఆకాశమంత, నోరు సూది బెజ్జమంత.
ఆకలి గొన్నవాడు ఎంగిటికి యేవగించడు.
ఆకలి అవుతుంది అత్తగారూ అంటే, రోకలి మింగవే కోడలా అన్నదట.
ఆడలేక మద్దెల వానిపై గోడు పోసుకున్నట్లు.
ఆకులు ఎత్తరా అంటే, విస్తళ్ళు లెక్కబెట్టినట్లు.
ఆకులున్న చెట్టుకి నీడ వుంటుంది, పిల్ల తల్లికి పాలుంటాయి.
ఆడి తప్పరాదు, పలికి బొంకరాదు.
ఆడింది ఆట, పాడింది పాట.
ఆడే కాలు, పాడే నోరు ఊరికే వుండవు.
ఆ పప్పు ఈ నీళ్ళకు వుడకదు.
ఆయష్షు లేక చస్తారు గాని, ఔషధంలేక కాదు.
ఆయుష్షు తీరినవాడు ఆరు నెలలకు చస్తే, అనుమాన పడినవాడు అప్పుడే చస్తాడు.

అరగించగా లేనిది అడిగితే వస్తున్నదా?
ఆయష్షు వుంటే గాయమంత సుఖము లేదు.
ఆ గొడ్డు మంచిదయితే ఆ ఊళ్లోనే అమ్ముడుపోయేది.
ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ.
ఆరు ఆవులమ్మ మూడావులమ్మ ఇంటికి నేతికి వెళ్ళిందట.
ఆరుద్రవాన అరుదువాన.
ఆరునెలల నుంచి వాయించిన మద్దెల ఒట్టిదా గట్టిదా అన్నట్లు
ఆరునెలల దుమ్ము గూట్లో ఉన్నదేమిరా అంటే, నేను పనిలో చేరి మూడునెలలే అయ్యింది అన్నాడట.
ఆరెలమాను కింద బూరెలమాను విరగబడ్డట్టు.
ఆర్చేవా, తీర్చేవా, అక్కరకు వస్తే మునిగేవా !
ఆలికి గంజిపోయనివాడు ఆచారము చెప్పే తల్లికి గంజిపోయనివాడు తగవు చెప్పినట్టు.
ఆలిని వల్లనివానికి ఈలకూరలో ఉప్పుచాలదు.
ఆశపడి ఆరులంఖణాలు చేస్తే, ఆవేళా జొన్నమెతుకేనా.
ఆచారం చెప్పిన పెద్దమనిషి ఆకూటికే వచ్చాడుట.
ఆచారానికి అంతం లేదు. ఆనాచారానికి ఆది లేదు.
ఆచార్యుడికి ద్రోహం చేసినా ఆత్మకు ద్రోహం చేసుకోరాదు.
ఆడదాని చేతి డబ్బూ, మగవాడి చేతి బిడ్డా బ్రతకవు.
ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు.
ఆడే కాలూ, పాడే నోరూ ఊరుకోవు.
ఆకలి లేకుండా నీకు మందు చెబుతా ముందు నాకు కాస్త గంజి నీళ్ళు పోయ్యమన్నట్లు.
ఆకలి గొన్న కరణం పాత ఫైళ్ళు బయటికి తీశాడట.
ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు. వలపు సిగ్గెరుగదు.
ఆకారం చూచి ఆశపడ్డానేగాని అయ్యకు అందులో పసలేదని నాకేమి తెల్సు.
ఆకారం పుష్టి నైవేద్యం నష్టి.
ఆ మాటకూ ఈ మాటకూ పెద్దకోడలు, ఆ చేతి పెట్టుకు ఈ చేతి పెట్టుకు అడ్డుగోడ.
ఆముదములో ముంచిన మేకువలె వున్నాడు.
ఆగ్రహాన ఆన బెట్టుకొన్నట్లు.
ఆటాపాటా మాయింట, మాపటిభోజనం మీయింట.
ఆడదాని నోటిలో నువ్వుగింజ నానదు.
ఆడదానికి పురిటిపురిటికి గండం, మగాడికి దినదిన గండం.
ఆశకు అంతులేదు, నిద్రకు సుఖం లేదు.
ఆశకు పోతే గోచి ఊడిందట.
ఆశగలమ్మ దోషమెరుగదు, పూటకూళ్లమ్మ పుణ్యమెరుగదు.
ఆరాటపు కదురు యేరాటాన బెట్టినా బరబర.
ఆరాటపు పెండ్లి కొడుకు పేరంటాళ్ళ వెంటబడ్డాడట.

ఆలూమగల కలహం ఆకూ వక్కా నమిలినంతసేపే.
ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగము.
ఆలు లేత, నారు ముదురు కావాలి.
ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా?
ఆడదే అమృతం, ఆడదే హాలాహలం.
ఆడదై పుట్టే కంటే అడవిలో మానై పుట్టేది మేలు.
ఆకాశానికి నిచ్చెన వేసినట్లు.
ఆలోచన తక్కువ, ఆవేశం/ఆగ్రహం ఎక్కువ.
ఆలోచిస్తామంటే ఆరు నెలలు, పరిశీలిస్తామంటే పది నెలలు.
ఆవగింజ దూరేంత సందే ఉంటే అప్పుడే అరవై గారెలు తిననా?అన్నాడట.
ఆవులిస్తే పేగులు లెక్కబెట్టినట్లు.
ఆడపడుచు ఉసూరుమంటే ఆరుతరాలు అరిష్టం.
ఆడపిల్ల పుట్టిందంటే ఆయువు సగం క్రుంగిందన్న మాటే.
ఆడపిల్ల పెళ్లి, అడుగు దొరకని బావి, అంతం చూసేవి.
ఆడబిడ్డ అర్ధ మొగుడు.
ఆడలేక పాత గజ్జెలు అన్నట్లు.
ఆలు మొగని సందు పోట్లాట, అద్దముమీద పెసరగింజ నిలిచనంత సేపు.
అవగింజ అట్టేదాచి, గుమ్మడికాయ గుల్లకాసుగాయెంచేవాడు
ఆవును చంపి, చెప్పులు దానం చేసినట్లు.
ఆత్రగానికి బుద్ధి తక్కువ.
ఆదర్శాలు శిఖరమెక్కి కూర్చుంటే అవసరాలు అగాధంలోకి ఈడుస్తాయి.
ఆదాయం లేనిదే శెట్టి వరదను బోడు.
ఆదిలోనే హంసపాదు.
ఆపదలో అడ్డుపడ్డవాడే చుట్టం. అక్కరకు వచ్చినవాడే అయినవాడు.
ఆపద వేళలో అబద్ధం అప్పులేదు.
ఆపదలో ఆదుకున్నవాడే ఆప్తుడు.
ఆపదలో ఆదుకోవాలి, ఆస్తిలో పంచుకోవాలి.
ఆపదలో మ్రొక్కులు, సంపద రాగానే మరపులు.
ఆ బుర్రలో విత్తనాలే.
ఆమెకు ఆన్నీ వున్నాయి కానీ, అయిదోతనమే (ముత్తయిదుతనం) లేదు.
ఆమె పేరు కేశసుందరి, తల చూస్తే బోడి.
ఆయం తప్పితే గాయమంత సుఖం లేదు.
ఆయనేవుంటే మంగలాయన ఎందుకు.
ఆయుస్సు గట్టిగా వుంటే అడవిలో వున్నా అయోధ్యలో వున్నా భయంలేదు.
ఆరంభ శూరుడికి ఆర్భాటమెక్కువ.
ఆరాటమేగాని, పోరాటం లేదు.

ఆరికకు చిత్తగండం, ఆడదానికి పిల్ల గండం.
ఆరుద్ర కురిస్తే దరిద్ర్యం లేదు.
ఆరునెలలు సాము చేసి మూలనున్న ముసలమ్మను పొడిచినట్లు.
ఆరునెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు.
ఆడదాని బ్రతుకు అరిటాకు వంటిది – ముల్లు వచ్చి అరిటాకు మీద పడ్డా, అరటాకు వచ్చి ముల్లు మీద పడ్డా అరిటాకుకే నష్టం.
ఆడదానికి మగవాడు, అప్పులవాడికి షాహుకారు మొగుళ్లు.
ఆశ సిగ్గెరుగదు, నిద్ర సుఖ మెరుగదు.
ఆశ బోధిస్తుంది. అవమానం బాధిస్తుంది.
ఆస్తి కొక పుత్రుడు, ప్రేమ కొక పుత్రిక.
ఆహారంపట్ల వ్యవహారంపట్ల మొగమాటం పనికిరాదు.
ఆమడలు దూరమైతే, అంతఃకరణలు దూరమా?
ఆముదపు చేటేకాని, బిడ్డ బతకదు.
ఆముదపు విత్తులు ఆణి ముత్యాలగునా?
ఆలుకాదు, అది (అతని) తల వ్రాలు.
ఆలుబిడ్డలు అన్నానికి ఏడుస్తుంటే చుట్టానికి బిడ్డలు లేరని రామేశ్వరం పోయినాడట.
ఆలు బెల్లమాయె, తల్లి విషమాయె.
ఆకలి కాకుండా నీకు ఔషధము యిస్తాను, నీ యింట్లో చద్ది నాకు పెట్టు అన్నాడట.
ఆ వూరి దొర ఈ ఊరికి తలారితో సమానం.
ఆశ అరవై రోజులు, మోహం ముప్పై రోజులు.

ఇ

ఇల్లు ఎక్కి కోక విప్పినట్లు.
ఇల్లు కాలి ఇల్లాలు ఏడుస్తూంటే రంకు మొగుడొచ్చి రాళ్ళేశాడట.
ఇంటిగుట్టు పెరుమాళ్ళ కెరుక.
ఇంటి గుట్టు లంకకు చేటు.
ఇంటి దీపమని ముద్దు పెట్టుకుంటే మీసాలన్నీ కాలినవట.
ఇచ్చేవాడు తీసుకొనే వాడికి లోకువ.
ఇచ్చేవాణ్ణి చూస్తే, చచ్చేవాడు కూడా లేచివస్తాడు.
ఇంటికి ఇత్తడి, పొరుగుకు పుత్తడి.
ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు.
ఇల్లు కాలి ఇల్లాలు ఏడుస్తుంటే బొగ్గుల వ్యాపారి బేరానికి వచ్చాడట.
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు.
ఇంటి పేరు కస్తూరివారు, ఇంట్లో గబ్బిలాల కంపు.
ఇంట్లో ఈగల మోత, బయట పల్లకీల మోత.
ఇంట్లో దేవుణ్ణి వదిలి, వీధిలో దేవుణ్ణి మొక్కినట్లు.

ఇంట్లో పిల్లి, బయట పులి.
ఇంట్లో మొగుడు కొడితే, వీధిలో మాతా కవళం అనేవాడు కూడా కొడతాడు.
ఇంటివాడివలె చేసేవాడు లేడు. బయటివాడివలె తినేవాడు లేడు.
ఇంటివారు వేలు చూపితే బయటివారు కాలు చూపుతారు.
ఇచ్చి పుచ్చుకుంటూ వుంటే వ్యవహారం, వచ్చి పోతూవుంటే బాంధవ్యం.
ఇచ్చేవాడికి పత్రము ఎందుకు? చచ్చేవాడికి మందు ఎందుకు?
ఇంటికి పెద్దకొడుకై పుట్టే కన్నా అడవిలో తుమ్మమానై పుట్టేది మేలు.
ఇంట్లో ఇల్లాలి పోరు, బయట బాకీల పోరు.
ఇచ్చితినమ్మ వాయనం అంటే, పుచ్చుకుంటినమ్మ వాయనం అన్నట్లు.
ఇచ్చిన నిష్ఠూరం కంటే, ఇవ్వని నిష్ఠూరమే మేలు.
ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు.
ఇద్దరు దెబ్బలాడితే మూడవ వాడికి లాభం.
ఇరుగూరి వ్యవసాయం, ఇద్దరు భార్యల సంసారం ఒకటే.
ఇరు పోటీల ఇల్లు చెడును. వాతనొప్పుల వొళ్లు చెడును.
ఇద్దరే సత్పురుషులు – పుట్టనివాడు, గిట్టినవాడు.
ఇనుము విరిగితే అతకవచ్చు మనస్సు విరిగితే అతకలేము.
ఇరుగును చూచి, పొరుగు వాత పెట్టుకొన్నట్టు.
ఇంత బతుకు బతికి, ఇంటి వెనకాల పడి చచ్చినట్లు.
ఇక్కడ మునిగి అక్కడ తేలేవాడు.
ఇచ్చి తిరిగేది కోమటి, తీసుకొని తిప్పేది కంసాలి.
ఇంట్లో ఈగ పులి, బయట పెద్ద పులి.
ఇద్దరు పెళ్ళాల మొగుడు ఇరుకున పడక తప్పదు.
ఇల్లు కాలింది జంగమయ్యా అంటే నా జోలే నా గిన్నే నా దగ్గరే ఉన్నాయిగా అన్నాడుట.
ఇంటి ఎద్దుకు బాడుగేముంది?
ఇంటికళ ఇల్లాలే చెపుతుంది. అమ్మకళ గుమ్మంలోనే తేలుతుంది.
ఇంటికి ఒక పువ్వు, ఈశ్వరుడికొక దండ వుండాలి.
ఇంటికి గుట్టు, మడికి గట్టు వుండాలి.
ఇల్లు వీడిన ఆడది – చెట్టు వీడిన కోతి ఒక్కటే.
ఇల్లే తీర్థం, వాకిలే వారణాసి, కడుపే కైలాసం.
ఇష్టంలేని పెళ్లాన్ని 'ఒసే' అన్నా తప్పే 'అమ్మా' అన్నా తప్పే.
ఇష్టం లేని భార్యకు చెయ్యి తగిలినా తప్పే కాలుతగిలినా తప్పే.
ఇంగువ కట్టిన గుడ్డ, బెల్లం వండిన పొయ్యి.
ఇల్లు ఇరకటం, ఆలి మరకటం.
ఇల్లరికపుటల్లుడు ఇంటికి చేటు, కొమ్ముబర్రె కొట్టానికి చేటు.
ఇల్లలుకగానే పండుగ అవుతుందా.
ఇంటి నిండా కోళ్లువున్నవి గాని, కూసేటందుకు కోడి లేదు.

ఇంటి పేరు కస్తూరి వారు, యిల్లు గబ్బిలాల వాసన.
ఇంట గెలవనివాడు రచ్చ గెలుచునా.
ఇంటి దొంగను ఈశ్వరుడూ పట్టలేదు.
ఇంటివాడు గొడ్డుగేదె అంటే, పొరుగువాడు పాడిగేదె అన్నట్టు.
ఇంటివాణ్ణిలేపి, దొంగచేతికి కర్ర యిచ్చినట్లు.
ఇంటివారు వేలు చూపితే, బయటివారు కాలు చూపుతారు.
ఇంటిసొమ్ము యివ్వపిండి, పొరుగుసొమ్ము పొడి బెల్లం.
ఇంట్లోతిని యింటి వాసాలు లెక్క పెట్టినట్టు.
ఇంట్లో పెండ్లి అయితే, ఊళ్లో కుక్కలకి హడావిడి.
ఇనుము కరిగేచోట ఈగలకేమున్నది.
ఇల్లెక్కి కొరివి తిప్పినట్టు.
ఇవ్వని మొండికి విడవని చండి.
ఇసుక తక్కిడ, పేడ తక్కిడ.
ఇస్తే చెడేదిలేదు, చస్తే వచ్చేదిలేదు.
ఇస్తే పెండ్లి, ఇవ్వకపోతే పెటాకులు.
ఇహము, పరము లేని మొగుడు ఉంటే నేమి ? పోతే నేమి?
ఇనుమును గూర్చి అగ్నికి సమ్మెట పోట్లు ఇనుము విరిగితే అతకవచ్చుగాని, మనసు విరిగితే అతకలేము.
ఇల్లు యిచ్చిన వానికి, మజ్జిగ పోసిన వానికి మంచి లేదు.
ఇప్ప పూలకూ వాసన వెతకవలెనా ?
ఇరుసుకు కందెన పెట్టక పరమేశ్వరుని బండి అయినా పారదు.
ఇల్లాలు గుడ్డిదయితే ఇంటికుండలకు చేటు.
ఇల్లుమింగే అత్తగారికి యుగము మింగే కోడలు
ఇల్లు వదలిపోరా నంబీ అంటే, నా మాన్యము యెక్కడ, అని అడిగినాడట.

ఈ

ఈతకు మించిన లోతు, గోచీకి మించిన దారిద్ర్యమూ లేదు.
ఈనిన పిల్లికి ఇల్లూ వాకిలీ తెలియనంత ఆకలి.
ఈ సంబరానికేనా ఇంత ఆర్భాటం.
ఈగను కప్ప మింగితే కప్పను పాము మింగుతుంది.
ఈతనేర్చిన వాడికే జలగండం.
ఈదబోతే తాగనీళ్ళు లేవు.
ఈనగాచి నక్కలపాలు చేసినట్లు.
ఈ నెలలో వడ్డీలేదు, వచ్చేనెలలో మొదలూ లేదు.
ఈ అంబటికేనా ఇరవై నాలుగు నామములు.

ఈ ఊరిరెడ్డి, పొరుగూరికి పసుల పోలుగాడు.
ఈచేత చేసి ఆచేత అనుభవించినట్లు.
ఈత చెట్టు క్రింత పాలు త్రాగినా కల్లే అంటారు.
ఈ ఊరికి ఆ ఊరు ఎంతో, ఆ ఊరికి ఈ ఊరు అంతే (దూరం)
ఈ వూరికి ఆ వూరెంతో, ఆ వూరికి యీ వూరంతే
ఈదబోతే –త్రాగ నీళ్ళు లేవు.
ఈన గాచి నక్కలపాలు చేసినట్లు.
ఈ వూళ్ళో పెద్దలు ఎవరంటే తాళ్లు, దాతలు ఎవరంటే చాకళ్ళు.
ఈగకు పుండే ఇంద్రలోకం.
ఈ కష్టాల కన్నా మా అత్త పెట్టే కష్టాలే బాగున్నాయన్నదంట.
ఈడిగవాని ఇంట్లో పాలు తాగినా కల్లే అంటారు.
ఈడు చూచి పిల్లనియ్యి, పిడి చూచి కొడవలియ్యి.
ఈత గింజ ఇచ్చి తాటి గింజ లాగేవాడు.
ఈగ వ్రణం కోరు, నక్క శవం కోరు.

ఉ

ఉన్నవాడు వూరికి పెద్ద, చచ్చినవాడు కాటిక పెద్ద
ఉపనయనమునాటి మాట వుండకపోదు.
ఉపాధ్యాయుడు ఏం చేస్తున్నాడంటే, అబద్ధాలు వ్రాసి దిద్దు కొంటున్నాడు అన్నాడట.
ఉపాయం ఎరుగనివాణ్ణి వూళ్ళో వుండ నివ్వకూడదు.
ఉండి చూడు వూరు అందం, నానాటికి చూడు నా అందం.
ఉన్నమాట చెపితే, వూరు అచ్చిరాదు.
ఉంటే వూరు, పోతే పాడు.
ఉండటానికి స్థలమిస్తే, పడుకోవటానికి మంచమడిగినట్లు.
ఉరుకు ఉరుకుమనే నా సవతేకాని, తోడు వురికే నాసవతి ఒకతీ లేదు.
ఉర్సులకు పోతే కర్సులకు కావాలి.
ఉలవలు తింటావా బసవన్నా? అంటే ఊ అన్నట్లు.
ఉల్లి చేసిన మేలు తల్లి గూడా చేయలేదు.
ఉల్లి పది తల్లుల పెట్టు.
ఉల్లి మల్లి అవుతుందా? ఉంచుకున్నది పెళ్లామవుతుందా?
ఉల్లి వుంటే మల్లి వంటలక్కే.
ఉండనిస్తే పండుతుంది, ఊడదీస్తే ఎండుతుంది.
ఉత్తర చూచి ఎత్తర గంప.
ఉపాయం లేనివాడు ఉపవాసంతో చస్తాడు.
ఉన్నమాట అంటే ఉలుకు ఎక్కువ/ఎందుకు?

ఉన్నవాడు ఉన్నవాడికే పెట్టును. కాని, లేనివాడు ఉన్నవాడికే పెట్టును.
ఉపాయం వున్నవాడు ఊరిమీద బతుకుతాడు.
ఉపాయాన్ని మించిన అపాయంలేదు.
ఉంటే అమీరు సాబ్, లేకుంటే ఫకీరుసాబ్, చస్తే పీరుసాబ్.
ఉద్యోగికి ఒక ఊరని లేదు; ముష్టివానికి ఒక ఇల్లని లేదు.
ఉన్న ఊరు కన్నతల్లి వంటిది.
ఉయ్యాలలో పిల్లను వుంచి వూరెల్లా వెతికినట్టు.
ఉల్లిగడ్డంత కోడలు వస్తే వలికలో (స్మశానం) ఉన్న అత్తగారు ఉలికి పడ్డదంట.
ఉల్లిపాయ పెట్టని కోమటి, ఊరంతా ధార పోసినట్లు.
ఉసురువుంటే ఉల్లి అమ్ముకొని బతకొచ్చు
ఉంటే ఊరు – ఉండకపోతే పాడు
ఉంచుకున్నవాడు మగడు కాదు, పెంచుకున్నవాడు కొడుకు కాదు.
ఉండ్రాళ్ల మీద భక్తా, విఘ్నేశ్వరుని మీద భక్తా.
ఉచ్చగుంటలో చేపలు పట్టినట్లు/పట్టే రకం.
ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గానికెక్కునా?
ఉండేది గట్టి, పొయ్యేది పొట్టు
ఉత్త చేతులు మూర వేసినట్లు.
ఉన్నమాట అంటే ఉన్న ఊరు అచ్చిరాదు.
ఉమ్మడి గొర్రె పుచ్చి చచ్చింది.
ఉద్దర భోజనమంటే మేమిద్దరం అన్నాడట.
ఉన్నదిపోయె – ఉంచుకున్నదీ పోయే.
ఉమ్మడి గొర్రె పుచ్చి చచ్చింది.
ఉమ్మడి బేరం, ఉమ్మడి సేద్యం ఇద్దరికీ చేటు.
ఉయ్యాలలో బిడ్డను పెట్టి ఊరంతా వెతికినట్లు.
ఉరిమిన మబ్బు, కురవక మానదు.
ఉరిమిన మబ్బు, తరిమిన పాము వూరికే పోవు.
ఉడతకు ఉడతా భక్తి.
ఉత్తర జూచి ఎత్తర గంప, విశాఖ జూచి విడువర కొంప.
ఉత్తరపు వాకిలి ఇల్లు ఊరకే యిచ్చినా వద్దు.
ఉద్యోగం పురుష లక్షణం, అదిపోతే అవలక్షణం.
ఉడుముకు రెండు నాలికలు.
ఉత్తకుండకు ఊపులెక్కువ.
ఉప్పుకు నిప్పువలె.
ఉప్పు, పులుసు, కారం తినే శరీరానికి ఊపిరున్నంతవరకు కామం వుంటుంది.
ఉట్టిమీద వెన్నవుండగా, వూరెల్లా నేతికి దేవులాడనేల?

ఉడకకే ఉడకకే ఓ వుల్లిగడ్డ, నీ వెంతవుడికినా నీకంపుపోదు.
ఉడుము పోయినా చెయ్యివస్తే చాలును.
ఉడుమును చంకపెట్టుకొని ఊళ్లో ప్రవేశించినట్లు.
ఉత్త చెవికన్నా తాటాకు చెవి మేలు.
ఉత్తముండ కన్నా అత్తముండ మేలు.
ఉన్నవాడు ఊరికి పెద్ద. చచ్చినవాడు కాటికి పెద్ద.
ఉన్నవాడు ఖర్చుపెట్టకుంటే అంటారు. లేనివాడు ఖర్చు పెడితే అంటారు.
ఉన్న వూళ్ళో అమ్ముడు పోని ఎద్దు పొరుగూళ్ళో అమ్ముడు పోతుందా?
ఉపకారానికి పోతే అపకారం వెంట వచ్చినట్లు.
ఉంటే ఉగాది లేకుంటే శివరాత్రి.
ఉండేది ఒక పిల్ల – ఊరంతా మేనరికం.
ఉప్పు తినేవాడు నీళ్ళు తాగుతాడు.
ఉప్పువాడూ చెడె, పప్పువాడూ చెడె తమలపాకువాడు తమాం చెడె.
ఉత్తరంలో ఊడ్చేకంటే, గట్టు మీద కుర్చుని ఏడ్చేదిమేలు
ఉద్యోగం పురుషలక్షణం, అదిపోతే అవలక్షణం.

ఊ

ఊరకుండటం కంటే ఊగులాడడం ఆరోగ్యం.
ఊరికి వచ్చినమ్మ నీరుకు రాదా?
ఊరికో సొంపూ ఏటికో వంపూ.
ఊరి ముందరికి వచ్చినా పెండ్లాము పిల్లలూ ఎట్లావున్నారని అడిగినాడట
ఊరివాడికి కాటి భయం, పొరుగూరి వాడికి నీటిభయం
ఊరివారి బిడ్డను నగరివారు కొట్టితే, నగరివారి బిడ్డను నారాయణుడు కొట్టును.
ఊళ్ళు ఏలే కొడుకుకన్నా, వుపాదానమెత్తే పెనిమిటి నయం.
'ఊ' అంటే తప్పు 'ఆ' అంటే తప్పు నారాయణ అంటే బూతు
ఊదు కూడు యెన్నాళ్ళు, వుద్యోగము యెన్నాళ్లు
ఊరి ఉసిరికాయంత. తగవు తాటికాయంత.
ఊగి, ఊగి వుయ్యేల మొదట వున్న చోటికే వస్తుంది.
ఊపిరి ఉంటే ఉప్పు అమ్ముకొని బతకవచ్చు.
ఊరంతా ఒక తోవ, ఉలిపి కత్తెది ఒక తోవ.
ఊరక రారు మహానుభావులు.
ఊసరవిల్లి వలె రంగులు మార్చేవాడు.
ఊరంతా వడ్లు ఎండ పెట్టుకుంటుంటే, నక్క తోక ఎండ పెట్టుకుందట.
ఊళ్లో అధికారమైనా ఉండాలి, ఊరంచు పొలమైనా ఉండాలి.
ఊరకుంటే ఉత్తముడు ఏమన్నా అంటే యెధవ.

ఊరికి ఉపకారంగా ఆలికి కోక కొనిపెడతాను యింటింటికీ డబ్బు యివ్వండి అన్నాడట.
ఊరు పొమ్మంటుంది, కాడి రమ్మంటుంది.
ఊరు విడిచి పొరుగూరికి పోయినా వూనిన కర్మము మానదు.
ఊరు ఉసిరికాయంత, సిద్ధాంతం తోటకాయంత.
ఊరే చేరవద్దు రౌతా అంటే, గుర్రాన్ని ఎక్కడ కట్టేది అన్నాడట.
ఊరపిచ్చుక మీద వాడి వజ్రాయుధమా?
ఊరికి పోయ్యేవానికి లేకపోయినా, బహిర్భూమికి పొయ్యే వానికి భత్యము కట్టమన్నట్లు.
ఊరికి ఒక భోగముది యెవరివద్ద ఆడును.
ఊరికే చేసేవాడు ఊళ్ళోవుంటే, అప్పుకు చేసేవాడు ఆరామడ నుంచి వచ్చినాడట.
ఊరికే పెట్టే అమ్మను, నీ మొగుడితో పాటు పెట్టమన్నట్టు.
ఊరికే వస్తే మావాడు మరొకడున్నాడు.
ఊరికే వుండలేకపోతే ఉరిపోసుకో
ఊరిపిడుగు వచ్చి వీరిశెట్టిని కొట్టుకొనిపోయినది.
ఊపిరి పట్టితే బొజ్జ నిండునా?

ఎ

ఎక్కడి నీరూ పల్లానికే చేరుతుంది.
ఎక్కినవానికి ఏనుగు లొజ్జు.
ఎన్నడూ యెరగని రెడ్డి గుర్రము ఎక్కితే, ముందు వెనకాయెను.
ఎన్ని పుటాలేసినా ఇత్తడి ఇత్తడే, పుత్తడి పుత్తడే.
ఎన్ని మూతులైనా పిడికెడు కొర్రలు కావు.
ఎన్నో రణాలు కోశినానుగాని, నా రణమంత తీపులేదన్నట్టు
ఎప్పటిమేలు అప్పటికే.
ఎరువులు సొమ్ములు ఎరువులవారు ఎత్తుకుపోతే, పెండ్లికొడుకు ముఖాన పేడ నీళ్ళు చల్లినట్టే వుంది.
ఎలుక చావుకు పిల్లి మూర్చపోవునా.
ఎంత ప్రాప్తో అంత ఫలము.
ఎంత పోట్లాడుకున్నా కల్లు దుకాణం కాడ ఒకటే.
ఎంగిలాకులు ఎత్తమంటే వచ్చిన వాళ్ళను లెక్క బెట్టినాడట.
ఎంగిలి చేత్తో కాకిని అదల్చనివాడు భిక్షం పెట్టునా.
ఎండా వానా కలిసివస్తే, కుక్కలకు నక్కలకు పెండ్లి.
ఎంతలావు మొగవాడైనా ఆడదానికి లోకువే.
ఎంగిలి ఎగ్గులేదు, తాగుబోతుకు సిగ్గులేదు.
ఎంచబోతే మంచమెల్లా కంతలే.
ఎండాకాలంలో ఏకులు వడికి, వానాకాలంలో వడ్లు దంచినట్లు.

ఎంత పెరిగినా గొర్రెకు బెత్తెడు తోకే.
ఎంత పెద్ద చెట్టెక్కినా ముడ్డి నేలనే చూస్తుంది.
ఎంత నేర్చినా, ఎంత జూచినా ఎంత వారలైనా కాంత దాసులే.
ఎంత పెద్ద గుమ్మడి కాయ అయినా కత్తిపీటకు లోకువే.
ఎక్కడా దొరక్క పోతే అక్క మొగుడే దిక్కు
ఎక్కడ మేసినా మన ఇంట్లో పాలిస్తే సరి.
ఎరిగి, ఎరిగి చేసిన పాపం ఏడ్చి ఏడ్చి పోగొట్టుకోవలె.
ఎరువు లేని పైరు, పరువు లేని రైతు.
ఎప్పటి మేలు అప్పటికే.
ఎముక లేని నాలుక ఏమయినా పలుకుతుంది.
ఎరను చూపి చేపను పట్టినట్టు.
ఎవరూ లేకపోతే అక్కమొగుడే గతి.
ఎదటి పొయ్యిమండితే తన పొయ్యిలో నీళ్ళుపోసుకొన్నట్లు.
ఎద్దును అడిగా గంత కట్టడము.
ఎద్దు ఎండకు లాగితే, దున్న నీడకు లాగిందట.
ఎద్దుమోసినంత, గోనెపట్టినంత.
ఎలుక ఎంత ఏడ్చినా పిల్లి కనికరిస్తుందా ?
ఎలుక తోలు ఎంత తోమినా నలుపే.
ఎలుక మీద కోపంతో ఇంటికి చిచ్చు పెట్టుకొన్నట్టు.
ఎవడి నోటి కంపు వాడికి తెలియదు.
ఎక్కడికి వెళ్తున్నావు విధవమ్మా? అంటే వెంట వస్తాను పదవమ్మా అన్నదట.
ఎక్కడయినా బావా / వదినా అనుగాని, వంగతోటలో మాత్రం అనవద్దు.
ఎక్కమంటే ఎద్దుకు కోపం, దిగమంటే కుంటికి కోపం.
ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు.
ఎక్కడ వున్నావే కంబళీ అంటే వేసిన చోటే వెంగళీ అన్నదట.
ఎక్కడ కట్టితేనేమి? మన మందలో ఈనితే సరి.
ఎక్కువ తెలివి ఏడ్పుల కారణం, తక్కువ తెలివి తన్నులకి కారణం.
ఎక్కువ వెల పెట్టి గుడ్డను, తక్కువ వెల పెట్టి గొడ్డును కొనరాదు.
ఎగతాళికి ధర లేదు. కథకు మోకాళ్ళు లేవు.
ఎంచబోతే మంచమంతా కంతలే.
ఎద్దు ఎండకు లాగ, దున్నపోతు నీడకు లాగ.
ఎన్నో వ్రణాలు కోశాను గాని, నా వ్రణమంత తీపు లేదన్నాడుట మంగలి.
ఎలుకకు పిల్లి సాక్షి.
ఎలుక చావుకు పిల్లి మూర్ఛ పోతుందా?
ఎలుగు బంటికి వెంట్రుకలు లాగినట్లు.

ఎవరి ప్రాణం వారికి తీపి.
ఎవరి పిచ్చి వారికి ఆనందం.
ఎగిరెగిరి దంచినా అంతే కూలి. ఎగరక దంచినా అంతే కూలి.
ఎడమచేత్తో చేసింది కుడిచేత్తో అనుభవించవలె.
ఎడ్డెమంటే తెడ్డెమన్నట్లు.
ఎత్తుకున్న బిడ్డ మొత్తుకున్నా దిగదు – చంకకు ఎక్కిన పిల్ల చచ్చినా దిగదు.
ఎదురు గుండా అద్దముంటే ఎక్కిరించుకో బుద్దవుతుంది.
ఎద్దు ఈనిందంటే గాటికి కట్టివేయమన్నట్లు.
ఎద్దు కొద్దీ సేద్యం, సద్ది కొద్దీ పయనం.
ఎద్దుకేమి తెలుసు అటుకుల రుచి, గాడిదకేమి తెలుసు గంధపు చెక్కవాసన.
ఎవరి వెర్రి వాళ్ళకు ఆనందం.
ఎవరి ప్రాణం వారికి తీపి.
ఎవరి ఇంటి దోసెకైనా తూట్లే.
ఎద్దు చచ్చినా వాత బాగా పడింది.
ఎద్దువలె తిని మొద్దు వలె నిద్ర పోయినట్లు.
ఎద్దయినా ఏడాదికి నేర్చును, మొద్దు ముప్పై ఏళ్ళకయినా నేర్వదు.
ఎనుబోతుమీద వాన కురిసినట్లు.
ఎన్నడూ ఎక్కని రెడ్డి గుఱ్ఱమెక్కితే వెనుక ముందయిందట.
ఎవరికి వారే యమునా తీరే.
ఎవరి వల్ల చెడ్డావోయ్ వీరన్నా అంటే, నానోటివల్లేనోయి పేరన్నా అన్నాడట.
ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు.
ఎంచివేస్తే ఆరి తరుగునా?
ఎండగాచిన చోటే వెన్నెలగూడా కాసేది.
ఎండిన ఊళ్ళగోడు ఎవరికి కావాలి, పండిన ఊళ్ళకు అందరు ప్రభువులే.
ఎంత చెట్టుకు అంతే గాలి.
ఎంతమంచి పంది అయినా, అమేద్యము తినకమానదు.
ఎగదీస్తే బ్రహ్మహత్య, దిగదీస్తే గోహత్య.
ఎచ్చులకు ఏలేస్వరం పోతే, పక్కతోలు కుక్కలెత్తుకు పోయినవి.
ఎత్తుపడ్డ గొడ్డు పులికి జడుస్తున్నదా?
ఎదుట అన్నదిమాట, ఎదాన పెట్టింది వాత!
ఎవరు ఇచ్చినది ఈ మాన్యము అంటే, నేనే ఇచ్చుకొన్నాను అన్నాడట.
ఎద్దేమి ఎరుగురా అటుకులచవి, గాడిదేమి యెరుగురా గంధపొడి వాసన.
ఎనుబోతుమీద వానకురిసినట్టు.
ఎనుము తన్నునని గుర్రము వెనక్కపోయినట్లు.
ఎవరిజానతో వారు ఎనిమిది జానలే.

ఏ

ఏ గ్రహముపట్టినా ఆగ్రహము పట్టరాదు.
ఏరు ఎన్ని వంకలు పోయినా సముద్రంలోనే పడాలి.
ఏరు ఆమడదూరం ఉండగానే చీర విప్పి చంకన పెట్టుకొని పోయినట్లు.
ఏలుకోవటానికి ఊళ్ళు లేకపోవచ్చు గాని, అడుక్కు తినటానికి ఊళ్ళు లేవా?
ఏనుగు బతికినా వెయ్యి, చచ్చినా వెయ్యి.
ఏటికి ఏఱు, మాటకు మాట.
ఏటికి ఎదురీదినట్లు.
ఏట్లో వేసినా ఎంచి వెయ్యవలెను.
ఏడుమెతుకులు తింటే ఏనుగంత సత్తువ.
ఏడ్చినా ఆమేగా బిడ్డని కనాలి.
ఏదారి అంటే గోదారి అన్నట్టు.
ఏడిచే బిడ్డకు అరటి పండు చూపినట్లు.
ఏడుస్తూ ఏరువాక సాగితే కాడిమోకులు దొంగలెత్తుకొని పోయారుట.
ఏనుగుకు కాలు విరగడమూ, దోమకు రెక్క విరగడమూ ఒక్కటే.
ఏనుగుకు వెలక్కాయ ఏ మూలకు.
ఏనుగు దాహానికి చూరు నీళ్ళా?
ఏనుగును చూచి కుక్కలు మొరిగినట్లు.
ఏనుగు పడుకొన్నా గుర్రమంత ఎత్తే.
ఏమీ లేని విస్తరి ఎగిరెగిరి పడితే, అన్నీ వున్న విస్తరి అణిగిమణిగి వుంటుంది.
ఏరు మూరెడు తీస్తే, కయ్య బారెడు తీస్తుంది.
ఏనుగును చూచి కుక్కలు మెరిగినట్టు.
ఏనుగుమీద దోమ వాలినట్లు.
ఏనుగులు తినేవాడికి పీనుగులు పిండాకూడు.
ఏనుగంత తండ్రి ఉండే కంటే ఏకంత తల్లి ఉండేది మేలు.
ఏనుగులే ఎగిరిపోతూంటే దోమ లొక లెక్కా ?
ఏ అన్నమైతే ఏం ? వరి అన్నమే వడ్డించమన్నాడట.
ఏ ఆకు రాలినా ఈతాకు రాలదు.
ఏ ఎండకు ఆ గొడుగు పట్టేవాడు.
ఏమి తోచకపోతే ఎక్కిరించినాడట.
ఏమిరా వెర్రిమొగుడా? అంటే ఏమి చేయమంటావు చిన్నాయనా అన్నాడట.
ఏమిచేసి బతుకుదునమ్మా అంటే, నోరుచేసుకు బతుకుబిడ్డా! అన్నదట.
ఏనుగు మీద ఎండవేసినట్లు.
ఏటి అవతలి ముత్యాలు తాటి కాయంత అన్నట్లు.

ఏ కాలు జారినా పిల్లకే ప్రమాదం.
ఏగాని ముండకు డబ్బున్నర క్షౌరం.
ఏ గాలికి ఆ చాప ఎత్తినట్టు.
ఏ గూటి పక్షి ఆ గూటికి చేరును.
ఏ పాటు తప్పినా సాపాటు తప్పదు.
ఏ పుట్టలో ఏ పాము వుంటుందో ఎవరికెరుక ?
ఏ పూజ తప్పినా పొట్టపూజ తప్పదు, అతివృష్టి, అనావృష్టి అయినా ఆకలి బాధ తప్పదు.
ఏబ్రాసికి పని ఎక్కువ, దేబిరాసికి తిండి ఎక్కువ.
ఏమండీ కరణంగారు ? గోతిలో పడ్డారే అంటే, కాదు కసరత్తు చేస్తున్నాను అన్నాడట.
ఏమిచేస్తున్నావురా! అంటే ఒలకబోసి ఎత్తుకుంటున్నాను. అన్నట్లు.
ఏమే ? వాడి దగ్గర పండుకొన్నావటగదా! అంటే అంత పెద్దమనిషి చేయి పట్టుకుంటే కాదనేదెట్లా అన్నదట.
ఏ రాయి అయితే ఏం? పండ్లూడ గొట్టుకోడానికి ?
ఏరుక తినేవాడి వెంట జీరుక తినేవాడు పడ్డాడుట.
ఏరుదాటాక తెప్ప తగులబెట్టే రకం.
ఏరు దాటే వరకు ఎంగన్న ఏరు దాటాక సింగన్న.
ఏ రోటి దగ్గర ఆ పాట పాడాలి.
ఏలగల మగవానికి ఏడుగురు భార్యలు.

ఒ

ఒకే మద్దెలను చెరి కాసేపు వాయించుకొన్నట్లు.
ఒక్కొక్క రాయి తీస్తుంటే కొండయినా తరుగుతుంది.
ఒక కంచాన తిని ఒక మంచాన పడుకొనేవారు.
ఒక చేతివేళ్ళే ఒకటిగా వుండవు.
ఒకనాటి భోగం, ఆరునెలల రోగం.
ఒకరినీ, ఇద్దరినీ చంపితేగాని వైద్యుడు కాడు.
ఒళ్ళు వంగనమ్మ కాలి మెట్టెలకే కందిపోయిందట.
ఒకనాటి అదును ఏడాది బతుకు.
ఒక పాము చేత రెండు సార్లు కరిపించుకుంటామా ?
ఒగిచే వారే కాని, ఓదార్చే వారుండరు.
ఒంటికి లేని వ్యాధి కొని తెచ్చుకున్నట్టు.
ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవు.
ఒక కన్ను కన్నూ కాదు, ఒక కొడుకు కొడుకూ కాదు.
ఒట్టి గొడ్డుకు అరుపులెక్కువ.
ఒళ్ళు ఒంగనివాడు దొంగలలో కలిసి నాడట.
ఒక అబద్ధం కప్పి పుచ్చటానికి వెయ్యి అబద్ధాలు ఆడాలి.

ఓ

ఓపలేని అత్తకు వంగలేని కోడలు.
ఓరిస్తే ఓరుగల్లు పట్టణమవుతుంది.
ఓలి తక్కువని గుడ్డిదాన్ని పెండ్లాడితే, దొంతికుండలన్నీ పగుల కొట్టిందిట.
ఓంకారము లేని మంత్రం అధికారము లేని ప్రజ్ఞ.
ఓటి కుండలో నీరు పోసినట్లు.
ఓలి యిచ్చిన మొగుడి కంటే కూలి యిచ్చిన మొగుడెక్కువ.
ఓకారం రానివాడు వడ్లు గుణించినట్లు.
ఓపనివాడికి వద్దన్న వారే తల్లిదండ్రులు.
ఓబీ, ఓబీ నీవు వడ్లు దంచు నేను పక్కలు ఎగురవేస్తాను.
ఓపలేని దానికి ఒళ్ళు బరువు. చేపలేని దానికి చళ్ళు బరువు.
ఓర్చలేని కరణం వుండీ చెరచెను, చచ్చీ చెరచెను.
ఓర్చలేనమ్మ ఒడిని నిప్పులు కట్టుకుంటే ఒడి, దడి కాలాయట.
ఓడ ఎక్కేదాక ఓడమల్లయ్య, ఓడ దిగగానే బోడిమల్లయ్య.
ఓర్పు గలవారే భూమి నేల గలరు.

క

కాళిదాసు కవిత్వం కొంత, నా పైత్యం కొంత.
కోతికి తేలుకుట్టినట్లు.
కోతికైనా గీత బాగుండాలి.
కోతిపుండు బ్రహ్మ రాక్షసి.
కోటి విద్యలూ కూటి కొరకే.
కోడలు గృహప్రవేశం - అత్త గంగా ప్రవేశం.
కొండకు వెంట్రుక ముడివేస్తే, వస్తే కొండే వస్తుంది పోతే వెంట్రుకే పోయేది.
కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక కాస్తా ఊడిపోయిందట.
కొండంత దూదికి కొండంత నిప్పు ఏల?
కొండను మింగేవానికి గోపురం ఒక లెక్కా?
కోరి కోరి బావతోపోతే, కుంటివాడు పుట్టాడట?
కోరికలు కొండలెక్కుతుంటే అదృష్టాలు అడుగంటుతుంటాయి.
కోరు గింజలు కొంగులోకే సరి.
కోర్టుకు బోవడమంటే కొల్ల పోవడమే.
కోర్టు కెక్కి గెలిచినవాడు ఇంట్లో ఏడిస్తే, ఓడినవాడు వీధిలో ఏడుస్తాడు.
క్షేత్రమెరిగి విత్తనం, పాత్ర నెరిగి దానం.
కక్కొచ్చినా, కళ్యాణమొచ్చినా ఆగదు.

కట్టినవాని కొంప ఇల్లయితే అద్దెకున్నవానికి అన్నీ ఇండ్లే.
కత్తి తీసి కంపలో వేసి ఏకు తీసి పొడుచుకుంటానన్నట్టు.
కత్తిపోటు తప్పినా కలం పోటు తప్పదు.
కథకు కాళ్ళు లేవు, ముంతకు చెవులులేవు.
కడుపు కూటికి ఏడిస్తే, కొప్పు పూలకు ఏడ్చింది.
కంచిలో దొంగిలించే దానికి కాళహస్తి నుంచి వంగిపోయినట్లు.
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా ?
కంచె లేని చేనూ కన్నతల్లి లేని బిడ్డా ఒకటే.
కదం చెప్పినవాడు కవి, పందిని పొడుచువాడు బంటు.
కందకు లేని దురద కత్తిపీట కెందుకు?
కంపు నోటివాడు గడిస్తే కమ్మని
కడుపు నిండిన వానికి గారెలు చేదు.
కడుపు నిండిన బేరము.
కడుపే కైలాసం, ఇల్లే వైకుంఠం.
కథ కంచికి మనమింటికి.
కనుక్కొని రారా అంటే కాల్చివచ్చేవాడు.
కర్ర లేనివాణ్ణి గొర్రె అయినా కరుస్తుంది.
కలిగిన వారి కోడలు కులుకు మానదు.
కలిమి లేములు కావడి కుండలు.
కష్టపడి ఇల్లు కట్టి, కల్లు తాగి తగుల బెట్టినట్లు.
కాడిని మోసేవాడికి తెలుస్తుంది బరువు సంగతి.
కాని కాలము వస్తే కర్రే పాము అవుతుంది.
కాని దానికి కష్టం మెండు. చెల్లని కాసుకు గీతలు మెండు.
కానివాడు లేనివాడితో జత.
కానున్నది కాక మానదు. రానున్నది రాక మానదు.
కాపురం గుట్టు రోగం రట్టు.
కాపుల చదువులు కాసులు నష్టం, బాపల సేద్యం భత్యం నష్టం.
కాపుల జాతకాలు కరణాల కెరుక.
కామా తురాణం నభయం నలజ్జా.
కామానికి కండ్లు లేవు గుడిసేటికి గుణం లేదు.
కన్నూ మనదే, వేలూ మనదేనని పొడుచుకుంటామా?
కన్నె నిచ్చినవాన్ని, కన్నిచ్చినవాన్ని కడవరకు మరువరాదు.
కరణాన్ని, కంసాలిని కాటికి పోయినా నమ్మరాదు.
కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం.
కరువు కాలంలో ఒల్లని మొగుడు – పంటకాలంలో పంపమని వచ్చాడట.
కరువులో అరువు.

కర్ణునితో భారతం సరి, కార్తీక మాసంతో వానలు సరి.
కఱ్ఱ విరగకుండా పాము చావకుండా కొట్టు.
కర్రి కుక్క కపిల గోవు అవుతుందా?
కలిగినవాడు కలిగిన వాడికే పెడతాడు. లేనివాడూ కలిగిన వాడికే పెడతాడు.
కలిగిన వానికి అందరూ చుట్టాలే.
కల్పవృక్షం క్రింద గచ్చ పొద ఉన్నట్లు.
కలిమికి పొంగరాదు లేమికి కుంగరాదు.
కవితలో పస – యతి ప్రాసలే తెలుపుతాయి.
కలిగిన వారింటికి కడపటి కోడలయ్యే కంటే, పేదవారింట పెద్ద కోడలయ్యేది మేలు.
కన్న తండ్రి గొప్పతనం కన్ను మూస్తే తెలుస్తుంది.
కన్న తల్లి బంగారమైనా కంసాలి వదలడు.
కన్నులెంత పెద్దవైనా కలిమే, చన్నులెంత పెద్దవైనా జవ్వనమే.
కన్ను ఎర్రనైనా, మిన్ను (ఆకాశం) ఎర్రనైనా కారక మానదు.
కష్టాలు కలకాలం కాపురముండవు.
కసాయి వాడికి కత్తి అందించినట్లు.
కళ్ళం (పంట కల్లం) పళ్ళెం పెద్దదిగా వుండాలి.
కప్పలకు తక్కెడకు వేసినట్లు.
కయ్యానికైనా, వియ్యానికైనా నెయ్యానికైనా సమత వుండాలి.
కరణానికి కాపులకే జత, ఉలికి గూటానికే జత.
కరణం, కంసాలి కపటం మరువరు/విడువరు.
కరణానికి తిట్టు దోషం లేదు, చాకలికి ముట్టు దోషం లేదు.
కళ్ళు రెండున్నా కనిపించే వస్తువొకటే.
కలకాలం బతికినా కాటికి పోక తప్పదు.
కన్ను తగిలే పుల్లను కనిపెట్టవద్దా?
కన్ను పోయేటంత కాటుక ఎందుకు?
కళ్ళు లేని వాడికి మతి ఎక్కువ.
కళ్ళు కావాలంటుంటాయి, కడుపు వద్దంటుంది.
కాంచనం కర్మ విమోచనం.
కారణం లేకనే కార్యం పుట్టదు.
కావడి ఎన్ని వంకలు పోతేనేమి ఇల్లు చేరిస్తే సరి.
కాంత, కనకం, కాశ్యపులే (భూములు) కయ్యాలకు మూలం.
కాకి గూటిలో కోకిల పిల్లవలె.
కారు చిచ్చుకు గాడ్పు తోడయినట్లు.
కార్యం నాడు తలవంచుకుంటే కలకాలం తలెత్తి తిరగవచ్చు.
కాలం తప్పిన వాడిని, పై బట్టే పామై కరుస్తుంది.
కాకి పిల్ల కాకికి ముద్దు.

కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు.
కాగల కార్యం గంధర్వులే తీర్చారు.
కాచిన చెట్టుకే కర్ర దెబ్బలు.
కాడికిందకు వచ్చిన గొడ్డు, చేతి కిందకు వచ్చిన బిడ్డ ఒకటే.
కలిమి వున్నంతసేపు బలగము, కండ వున్నంత సేపు బలము.
కలుపు తీస్తే బలుపు.
కల్లా కపటం లేని వారికి కష్టాలు తప్పవు.
కల్ల పసిడికి కాంతి మెండు.
కవితకు మెప్పు కాంతకి కొప్పు వుండాలి.
కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి.
కాలు జారితే తీసుకోగలం కానీ మాట జారితే తీసుకోగలమా?
కులం కన్నా గుణం ప్రధానం.
కులం చెడ్డా, సుఖం దక్కవలె.
కాలువ దాటలేని వాడు కడలి (సముద్రం) దాటగలడా?
కుక్క వస్తే రాయి దొరకదు, రాయి దొరికితే కుక్క రాదు.
కుప్ప తగుల బెట్టి పేలాలు వేయించుకొని తినేవాడు.
కుమ్మరి ఆవంలో గచ్చకాయ వేసినట్లు.
కుమ్మరి వీథిలో కుండలు అమ్మినట్లు.
కూలికి వచ్చి పాలికి మాట్లాడినట్లు.
కూసేగాడద వచ్చి మేసే గాడిదను చెడగొట్టింది.
కంచే చేనుమేస్తే కాపేమి చేయగలడు.
నోటివాడు కాజేశాడట.
కడుపుతో వున్నమ్మ కనక మానదు, వండినమ్మ తినక మానదు.
కడుపులో చల్ల కదలకుండా.
కడుపులోని మంట కానరాని మంట.
కడుపులో లేనిది కౌగిలించుకుంటే వస్తుందా?
కక్కిన కూటికి ఆశించినట్లు.
కక్కుర్తిపడ్డా సుఖం దక్కాలి.
కలిసి వచ్చే కాలంలో నడిచి వచ్చే కొడుకులు పుడతారు.
కట్టిన ఇంటికి వంకర్లు చెప్పేవారు వెయ్యిమంది.
కట్టుకున్న వాడిమీద కంటే - పెట్టుకున్న వాడిమీద ప్రేమ ఎక్కువ.
కట్టుకున్న మగడు, పెట్టినున్న నగలు ఎప్పుడైనా వాడుకోవచ్చు.
కట్టుచీర లేనినాడు పట్టుచీర బయటికి వస్తుంది.
కట్టె లేదు కంపా లేదు కాచి పొయ్య నీళ్ళూ లేవు.
కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందట.
కోడిపెట్ట ఎక్కడున్నా మనసు గుడ్లమీదే.

కోతికి కల్లు తాగించినట్లు.
కోతికి కొబ్బరికాయ దొరికినట్లు.
కుడవబోతూ కూరల రుచి అడగడమెందుకు?
కూచిపూడిలో కుక్క - మొరిగినా సంగీతమే.
కులమెరిగి చుట్టము, స్థల మెరిగి వాసము.
కూచుని తింటే (సంపాదన లేకుండా) కొండయినా తరిగిపోతుంది.
కూటికి గతిలేదు గాని, మీసాలకు సంపెంగ నూనె.
కూటికి తక్కువైతే కులానికి తక్కువా?
కూటికి లేకున్నా కాటుక మానదు.
కూటిలోని రాయి తీయలేనివాడు ఏటిలోని రాయి తీయగలడా?
కాలే కడుపుకు మండే గంజి.
కుమ్మరికి ఆరునెలలు, బెత్తమున్నవాడికి అరగడియ.
కూడే కూడే కాపురం తీయకపోతే నేను నీ రంకు మొగుణ్ణే కాదన్నాడట.
కూడు లేనమ్మకు గుడ్డలేని వాడు జతపడ్డట్టు.
కూతురు కనలేకపోతే అల్లుడి మీద ఏడ్చినట్టు.
కూతురు చెడితే తల్లిది తప్పు, కొడుకు చెడితే తండ్రిది తప్పు.
కూతురి తప్పు గూట్లోనూ, కోడలు తప్పు కొలువులోను.
కూరకు తాలింపు చీరకు జాడింపు అవసరం.
కించిత్తు నల్లి కుట్టిన మంచమునకు చేటు వచ్చు.
కీడెంచి మేలెంచవలెను.
కులానికి నా సాదు అంటే పాలికి గరిటేడు అన్నట్టు.
కుంటి గాడిదకు జారిందే సాకు.
కాల్చిన చట్టికేం తెలుస్తుంది కమ్మని గారెల రుచి.
కాళ్ళకు రాచుకుంటే కళ్ళకు చలువ.
కాళ్ళకు మొక్కేవాడు పోయి కంఠాన్ని పట్టుకొనేవాడు వచ్చినట్లు.
కాళ్ల దగ్గరకు వచ్చిన బేరం కాశీకి వెళ్ళినా దొరకదు.
కీలెటిగి వాత పెట్టాలి.
కుంచెడు గింజలకు కూలికి పోతే తూమెడు గింజలు దూడ తినిపోయిదంట.
కుంజర యూధంబు దోమ కుత్తుక జొచ్చినట్లు.
కుంటి కులాసం ఇంటికి మోసం.
కుంటి వానికి కుయుక్తు లెక్కువ.
కుంటోడైనా ఇంటోడు మేలు.
కుమ్మరికి ఒక ఏడు - గుదియకు ఒక పెట్టు.
కూడుగుడ్డ అడుగకపోతే నా బిడ్డను సాకినట్లు సాకుతానన్నాడుట.
కూర్చోని తింటూ ఉంటే కొండకూడ కరిగి పోతుంది.
కూర్చుంటే లేవలేడు, ఎగిరి తాటికాయలు తంతానన్నాడుట.

కుండను మూయ మూకుడున్నది గాని, లోకుల నోరు మూయను ఏమున్నది.
కుండలో కూడు నిండుగానే వుండాలి, పిల్లలు మాత్రం గుండులా వుండాలి.
కుండలో మెతుకులు అన్నీ పట్టి చూడవలెనా?
కుండ వెళ్ళి బిందెను తగిలిన, బిందె వచ్చి కుండను తగిలినా కుండకే మోసం.
కుక్క కాటుకు చెప్పు దెబ్బ.
కుక్కకి పాటు లేదు, కూర్చోనే తీరిక లేదు.
కుక్కకి పెత్తనమిస్తే చెప్పులన్నీ కొరికిందట.
కుక్కలు చింపిన విస్తరైనట్లు.
కొక్కొరోకో అనగానే తెల్లారినట్లా !
కొజ్జామొగుడు కోటలో వున్నా ఒకటే వేటలో వున్నా ఒకటే.
కొట్టకముందే ఏడుస్తావేమిరా అంటే కొడతాడేమోనని ఏడుస్తున్నానన్నట్లు.
కొడితే కొట్టాడు గాని, కొత్త కోక తెచ్చాడు.
కొడుకు బిడ్డకైనా, కూతురు బిడ్డకైనా తాత ఒక్కడే.
కుక్క తోక చక్కగా చేయగలరా?
కుక్కను అందలంలో కూర్చోనబెడితే అమేధ్యం చూచి దిగి ఉరికిందట.
కుక్కను ముద్దు చేస్తే మూతల్లా నాకుతుంది.
కుక్కలు కూసినంత మాత్రాన ఏనుగు పరువుపోతుందా?
కుక్క సంతకు పోయినట్లు
కుట్టని రవిక చేతిలో వున్నా ఒకటే, ఏలని మొగుడు ఊరిలో వున్నా ఒకటే.
కుట్టే వాడికి కుడి వైపు, చీదే వాడికి ఎడమ వైపు ఉండరాదు.
కుడుములు మింగే వానికి అప్పడాలు ఒక లెఖ్కా?
కొప్పున్నామె ఎటు తిప్పినా అందమే.
కొబ్బరి చెట్టు ఎందుకు ఎక్కినావురా? అంటే దూడ గడ్డి కోసం అన్నాడట.
కొయ్యబొమ్మ తెచ్చి కొట్టినా పలుకునా.
కొరివితో తల గోక్కున్నట్లు.
కొరివి పెట్టేవాడు కొడుకు, కూడు పెట్టేది కూతురు.
కోక డాబే గాని అసలు డాబు లేదు.
కూర లేని తిండి కుక్క తిండి, ధార (నెయ్యి) లేని తిండి దెయ్యపు తిండి.
కూరిమి గల దినములలో నేరములెన్నడును కలుగనేరవు.
కూర్చుంటే వినాయకుడు – లేస్తే ఆంజనేయుడు.
కూలిలా శ్రమించాలి, రాజులా భుజించాలి.
కూసే గాడిద వచ్చి మోసే గాడిదను చెఱచినట్లు.
కృషితో నాస్తి దుర్భిక్షం – జపంతో నాస్తి పాతకం.
కొంగ జపము చేపల కెరుక.
కొంగు తడిస్తే చలిగాని, కోకంతా తడిస్తే ఏమి చలి?

కోడి గుడ్డు పగల కొట్టటానికి గుండ్రాయి కావాలా?
కోతికి అద్దం చూపినట్లు.
కొండ మంగలి (తిరుపతి) గొరిగినట్లు.
కొంతైనా వైద్యం తెలియని వాడు, వానకు తడియని వాడు లేడు.
కొంప చెరపకురా / ముంచకురా / కూల్చకురా సుపుత్రా అంటే విన్నావా ?
కొండంత దేవుడికి కొండంత పత్రి కావాలా?
కొండతో పొట్టేలు ఢీకొన్నట్లు.
కొండవలె వచ్చి మంచువలె తేలిపోయింది.
కొడుకు ముద్దు, కోడలు మొద్దు.
కొడుకు బాగుండాలి, కోడలు ముండమొయ్యాలి.
కొడుకు మనవాడయితే కోడలు మనదవుతుందా?
కొత్త అప్పుకు పోతే పాత అప్పు పైన పడ్డదట.
కొత్త ఒక వింత పాత ఒక రోత.
కొత్త చాకలి, పాత మంగలి వుండాలి.
కొత్త చింతకాయ తొక్కు, కొత్త చుట్టరికమూ రుచి.
కొత్తనీరు వచ్చి పాతనీరు కొట్టుకపోయినట్లు.
కొత్త బిచ్చగాడు / సేద్యగాడు పొద్దెరుగడు.
కొత్త ఆవకాయ, కొత్త పెళ్లాము రుచి.
కొత్త వైద్యుని కంటే పాత రోగి మేలు.
కొన్నది వంకాయ, కొసరింది గుమ్మడికాయ.
కోరి పిల్లనిస్తామంటే కులం తక్కువ అన్నాడుట.
కొంటే రానిది – కొసరితే వస్తుందా?
కొండంత తెలివికంటే గోరంత కలిమి మేలు.
కొండ అద్దమందు కొంచెమై వుండదా?
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.
కోడలు వచ్చినవేళ, గొడ్డు వచ్చినవేళ మంచిదైతే అంతా మంచే జరుగుతుంది.
కోడలు కొడుకును కంటాను అంటే అత్త వద్దంటుందా.
కుప్ప తగులపెట్టి, పేలాలు వేయించుకున్నట్లు.
కులట బిడ్డ కొడుకగునా, మెఱుపు దీపమగునా.
కుల విద్యకు సాటిలేదు గువ్వల చెన్నా.
కాళ్ళను చుట్టుకొన్న పాము కరవక మానునా?

గ

గతిలేనివాడు గాడిదకాళ్ళు పట్టుకున్నట్లు.
గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు.

గాడిదలతో సేద్యం చేస్తూ, కాలి తన్నులకు దడిస్తే ఎట్లా?
గడ్డంకాలి ఏడుస్తుంటే చుట్టకు నిప్పిమ్మని వెంట బడ్డాడట.
గడ్డివాములో సూది వెదికినట్టు.
గతి చెడినా మతి చెడరాదు.
గతిలేనమ్మకు గంజే పానకం.
గాడిద పుండుకు బూడిద మందు.
గాలిలో దీపం పెట్టి దేవుడా! నీ మహిమ అంటే ఆగుతుందా?
గుడ్డి ఎద్దు చేలో పడ్డట్టు.
గుడ్డి కంటికి పగలైతేనేమి ? రాత్రయితేనేమి ?
గుడ్డి కన్నా మెల్ల మేలు.
గుడ్డి కన్ను మూసినా ఒకటే తెరిచినా ఒకటే
గుడ్డి మొగుడికి రేచీకటి పెళ్లాం.
గొళ్ళెంలేని తలుపు కళ్ళెం లేని గుర్రం.
గోటితో పోయేదానికి గొడ్డలెందుకు.
గోడకు పెట్టిన సున్నం సానెదాని కిచ్చిన సొమ్ము తిరిగి రావు.
గురివిందగింజ తనకింద నలుపెరుగదు.
గురువులేని విద్య గుడ్డి విద్య.
గురువుకు పంగనామాలు పెట్టినట్లు.
గూట్లో దీపం నోట్లో ముద్ద.
గాడు పట్టిన గంగానమ్మ పూజారితో పోయినట్లు.
గట్టు చేరిన తరువాత పుట్టి వానితో పోట్లాడినట్లు. (పుట్టివాడు అంటే పడవవాడు)
గడిచి బ్రతికామని గంతులు వేయకూడదు.
గుండ్లు తేలి బెండ్లు మునిగినట్లు.
గారాబం గారెలకు ఏడిస్తే, వీపు దెబ్బలకు ఏడ్చిందట.
గాలి వున్నప్పుడే తూర్పార బట్టాలి.
గాలికి పుట్టి ధూళికి పెరిగినట్టు.
గాలికి పోయే కంపను కాలికి తగిలించుకొన్నట్లు.
గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టు.
గొడ్డుకు ఒక దెబ్బ, మనిషికి ఒక మాట.
గంజి తాగే వానికి మీసాలు ఎగబట్టే వాడొకడు.
గుంటూరు పొగాకు గూట్లో వున్నా ఒకటే నోట్లో వున్నా ఒకటే.
గుడిచుట్టూ తిరిగి కడుపు చూచుకున్నట్లు.
గొర్రె ఏడిస్తే తోడేలుకు విచారమా ?
గొర్రె కొవ్వినంత గొల్లనికే లాభం.
గొర్రెను అడిగి గొంతు కోస్తారా ?

గొర్రెను తినేవాడుపోయి బర్రెను తినేవాడు వచ్చినట్లు.
గొర్రెల మందలో తోడేలు పడ్డట్టు.
గంజిలోకి ఉప్పు లేకుంటే పాలలోకి పంచదారట.
గండం గడిచి పిండం బయట పడినట్లు.
గంతకు తగ్గ బొంత దొరకనే దొరుకుతుంది.
గాలిలో మేడలు కట్టినట్టు.
గిరాకీ కొననివ్వదు మందం అమ్మనివ్వదు.
గంధం చెక్క అరిగినా వాసన తరగదు.
గట్టిని విడిచి పొట్టుకు పోరాడినట్లు.
గడార్లు గాలికిపోతుంటే ఏకులకట్ట నా గతేమిటి అందట.
గోరుచుట్టుపై రోకలిపోటు.
గంగగోవుపాలు గరిటెడైనను చాలు, కడవడైననేమి ఖరముపాలు.
గంగలో మునిగినా కాకి హంస అవుతుందా?
గంజాయి తోటలో తులసి మొక్కవలె.

చ

చేసేపని వదిలి నేసేవాని వెంట పోయినట్లు.
చేసేవి లోపాలు, చెపితే కోపాలు.
చేసేవి తప్పులు, చెపితే నొప్పులు.
చేసేవి శివపూజలు, చెప్పేవి అబద్దాలు.
చొప్పవామిలో నిప్పు దాచుకున్నట్లు.
ఛీ! కుక్కా! అంటే, ఏమక్కా! అన్నదట.
చెరుకు రసము కన్నా చెలిమాట తీపిరా.
చెలిమి మాట చెరకు వూట.
చెలిమితో చేదు తినిపించవచ్చు బలిమితో పాలు తాగించలేము.
చెలిమి చేసేముందు బాగా ఆలోచించుకో ఆ తర్వాత మరేమి ఆలోచించకు.
చెల్లెలి వరుస చెడి చేసుకోవాలి, తల్లి వరుస తప్పి చేసుకోవాలి.
చద్దికంటే వూరగాయ ఘనం.
చద్దికూడు తిన్నమ్మ మగని ఆకలి ఎరుగదు.
చచ్చినవాడికి చారెడు కళ్ళు.
చక్రవర్తి చేస్తే శృంగారం, చాకలి చేస్తే వ్యభిచారం.
చచ్చే రోగికి మందు పట్టదు.
చదవేస్తే వున్న మతి పోయింది.
చీకటి కొన్నాళ్ళు. వెన్నెల కొన్నాళ్ళు.
చెడిందిరా పిల్ల అంటే చేరిందిరా చెన్నపట్నం అన్నట్లు.

చెపితే మానం పోతుంది. చెప్పకుంటే ప్రాణం పోతుంది.
చెప్పటం తేలిక చేయడం కష్టం.
చెప్పిన బుద్ధి కట్టిన సద్ది నిలవదు.
చెప్పుకింది తేలు.
చావు తప్పి కన్ను లొట్టపోయినట్టు.
చింత చచ్చినా పులుపు చావదు.
చింతలేనమ్మా సంతలో నిద్ర పోయిందట.
చిక్కితే దొంగ, చిక్కకుంటే దొర.
చితి – చచ్చినవానిని, చింత – బతికిన వానిని కాలుస్తుంది.
చిత్తం మంచిదయితే చేదుకూడా తీపు (మంచిది) అవుతుంది.
చిత్త చినుకు తన చిత్తమున్నచోట పడుతుంది.
చిత్తశుద్ధి లేని శివ పూజలేల? భాండ శుద్ధిలేని పాకమేల.
చిత్త చిత్తగించి స్వాతి చల్లచేసి విశాఖలో విసరకుంటే అనురాధలో అడిగినంత పండుతాను అంటుంది భూదేవి.
చినికి చినికి గాలివాన అయినట్లు.
చచ్చినపామును కొట్టడానికి అందరూ తయారు.
చచ్చిన పామును కొట్టినట్లు.
చిన్నపామునైనా పెద్ద కఱ్ఱతో కొట్టవలె.
చెరపకురా చెడేవు, ఉరకకురా పడేవు.
చెరువు ఎండితే చేపలు బయటపడతాయి.
చెరువుమీద అలిగి కాళ్ళు కడుక్కోక పోయినట్టు.
చిన్నపిల్లలు లేని ఇల్లు ఇల్లూ కాదు, జీలకర్ర లేని కూర కూరగాదు.
చిలక ముక్కున దొండపండు వున్నట్లు.
చంకలోతుకు దిగినవాడికి చలేమిటి?
చంకలో పిల్లను పెట్టుకొని వూరంతా గాలించినట్లు.
చంద్రుని చూచి కుక్కలు మొరిగినట్లు.
చక్కనమ్మ చిక్కినా చక్కనే (అందమే)
చక్కని రాజమార్గముండగా సందుల్లో దూరడమెందుకు?
చక్కెర తిన్న నోటితో తవుడు బొక్కినట్లు.
చీడ అంటుతుంది గాని సిరి అంటదు.
చీదితే ఊడేముక్కు ఎన్నాళ్ళు నిలుస్తుంది.
చీర స్త్రీకి శింగారం.
చూచి రమ్మంటే కాల్చివచ్చినాడట.
చాదస్తం అంటే చెరి సగం అన్నట్టు.
చాలుపై చాలుదున్నితే చచ్చు చేనైనా పండుతుంది.
చీడ/జీల సిగ్గెరగదు, ఆకలి రుచియెరగదు.

చచ్చిన వాని పెండ్లికి వచ్చిందే లాభం.
చావుకు పెడితే గాని లంఖణాలకు తేలదు.
చావుకు మళ్లీ చావు వస్తుందా?
చావా చావదు మంచం వదలదు.
చావు కబురు చల్లగా చెప్పమన్నారు.
చావుకన్నా దుఃఖం పెండ్లికన్నా సంతోషం వుండవు.
చూడబోతే చుట్టాలు, రమ్మంటే కోపాలు.
చూపులకు మగాడే కాని, సుఖానికి మగడు కాదు.
చూస్తూ ఊరకుంటే మేస్తూ పోయిందట.
చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకొన్నట్లు.
చెట్టుముందా, విత్తుముందా అన్నట్లు.
చెడుతుంది బుద్ధి మొదట, చేటు వస్తుంది పిదప.
చాకలిదాని చక్కదనానికి సన్యాసులు గుద్దుకొని చచ్చారట.
చాకలి తెలుపు, మంగళి నునుపు తప్ప, అయ్యదగ్గర పస ఏమీలేదు.
చెప్పుడుమాటలు వింటే చేటు కలుగుతుంది.
చెప్పి చెప్పి చెప్పుతో తన్నించుకో, మళ్లీ వచ్చి మాతో తన్నించుకో.
చెప్పేవానికి చేసేవాడు లోకువ.
చెప్పేవి శ్రీరంగ నీతులు దూరేవి దొమ్మరి గుడిసెలు.
చెవికోసిన మేకవలే అరుస్తాడు.
చెవుడా? అంటే తవుడా? అన్నట్లు.
చేటను కొట్టి పిల్లిని బెదిరించినట్లు.
చేతకానమ్మకు చేష్టలు మెండు, చెల్లని రూకకు గీతలు మెండు.
చేతకానమ్మకు శౌర్యమెక్కువ.
చేనుకి గట్టు, వూరికి కట్లు వుండాలి.
చేనులో చేను కలిసినా, స్థలంలో స్థలం కలిసినా పోనియ్యరాదు.
చేనికి ఎరువు మడికి మంద.
చేపపిల్లకు ఈత నేర్పవలెనా?
చేసిన పాపం గోచిలో పెట్టుకొని కాశీకి పోయినా తీరదు, కాటికి పోయినా తీరదు.
చేసిన పాపం చెబితే తీరుతుంది/పోతుంది.
చేసుకున్న కడుపు దించుకోక తప్పదు.
చనువిచ్చిన – ఆలు చంకనెక్కు.
చమత్కారం లేందే నమస్కారం లేదు.
చల్లకుండకు, చంటిబిడ్డకు చాటుండాలి.

జ

జయాపజయాలు దైవాధీనంబు.
జింక ఏడ్పు వేటగానికి ముద్దా!
జిహ్వాకొక రుచి, పుఱ్ఱెకొక బుద్ధి.
జీతం, బత్తెం లేకుండా తోడేలు గొఱ్ఱెలను కాస్తానన్నదట.
జీలకర్రలో కర్ర లేదు నేతిబీరలో నెయ్యిలేదు.
జుట్టువున్నమ్మ ఏ కొప్పయినా పెట్టవచ్చు.
జోగీ జోగీ రాసుకుంటే బూడిద రాలిందట.
జన్మతో పుట్టినది చెప్పుతో కొట్టినా పోదు.
జాతి కొద్దీ బుద్ధి, కులంకొద్దీ ఆచారం.
జోడులేని బతుకు తాడు లేని బొంగరం.
జ్వరజిహ్వకు పంచదార చేదు.
జగమెరిగిన బ్రాహ్మడికి జందెమేల?
జయం వున్నంత వరకు భయం లేదు.

డ,ఢ

డూడూ బసవన్న అంటే తలాడించినట్లు.
డబ్బులు వుంటే కొండమీది కోతి అయినా దిగివస్తుంది.
డాబుసరిబావా! అంటే, డబ్బులేదు మరదలా అన్నాడట.
ఢిల్లీ పాదుషా కూతురైనా పెళ్ళికొడుకుకు లోకువే.
డబ్బుయిచ్చి తేలు కుట్టించుకున్నట్లు.
డబ్బులేనివానికి భోగముది తల్లి వరుస.
ఢంకాపలాసు కొంప క్లోస్ (ఖాళీ)

త

తాజెడ్డ కోతి వనమెల్ల చెరిచింది.
తెగేదాక లాగరాదు.
తౌడు తినేవానికి మీసాలెత్తే వాడు.
తలగడ కింది తాచుపాములవలె.
తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదురుతాయా.
తాటాకు చప్పుళ్ళకు దయ్యంబులు వెఱచునె.
తాటిచెట్టునీడను పాలుతాగినా కల్లు తాగారనుకుంటారు.
తాటిచెట్టు ఎక్కా లేవు,తాటిగెల కొయ్యాలేవు.
తాటిచెట్టు నీడ నీడా కాదు, తగులుకున్నవాడు మొగుడూకాదు.
తల్లి అయినా ఏడవనిదే పాలు యివ్వదు.
తల్లి చనిపోతే తండ్రి పినతండ్రితో సమానం.
తల్లి పుట్టిల్లు మేనమామ వద్ద పొగిడినట్లు.

తెలిసేవరకు బ్రహ్మవిద్య, తెలిస్తే కూసువిద్య.
తెల్లనివన్నీ పాలూకావు – నల్లనివన్నీ నీళ్ళూకావు.
తిండికి తిమ్మరాజు, పనికి పోతరాజు.
తిండికి ఏనుగు, పనికి పీనుగు.
తిక్కోడి పెళ్ళిలో తిన్నవాడే బుద్ధిమంతుడు.
తింటే మీగడ తినాలి, వింటే బేగడ రాగం వినాలి.
తిరిగి ఆడది, తిరగక మగవాడు చెడును.
తిరిపెముకు వచ్చి పాడి బర్రెను బేరం చేసినట్టు.
తుమ్ము తమ్ముడై చెప్పును.
తురకమెప్పు, గాడిద తన్ను.
తులసి వనంలో గంజాయి మొక్క మొలిచినట్టు.
తిట్టబోతే అక్కబిడ్డ, కొట్టబోతే నిండు మనిషి.
తిట్టేవారికి సుఖమూ లేదు, ఓర్చుకునే వారికి దుఃఖమూ లేదు.
తిట్టుగాదురా తొత్తుకొడకా
తాడి తన్నేవాడుంటే వాడితలను తన్నేవాడుంటాడు.
తగిలించుకోవడం సులభం, వదిలించుకోవడం కష్టం.
తాతా పెళ్లాడుతావా అంటే – నాకెవరిస్తారురా అబ్బాయి అన్నాడుట.
తాతకు దగ్గు నేర్పవలెనా?
తాతచార్ల తద్దినానికి, పీర్ల పండుగకు ఏమి సంబంధం.
తాతా నీకెందుకోయ్ పెండ్లాం అంటే అందరికీ ఎందుకో నాకూ అందుకే అన్నాడట.
తాను దూర సందులేదు. మెడకొక డోలు.
తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళు.
తడిగుడ్డతో గొంతుక కోసేవాడు.
తనకు తెలియని అబద్ధం లేదు. తల్లికి తెలియని చూలూ లేదు.
తనకు మాలిన ధర్మము మొదలు చెడ్డ బేరము.
తనకు రొట్టె, ఇతరులకు ముక్క.
తన కొంగున వున్న రూక తనకు పుట్టిన బిడ్డ పనికి వస్తాయి.
తన సొమ్మే అయినా దాపుగా తినవలెను.
తండ్రి ఓర్వని బిడ్డను తల్లి ఓదారుస్తుంది.
తండ్రి చస్తే పెత్తనం తెలుస్తుంది, తల్లిచస్తే కాపురం తెలుస్తుంది.
తంతే బూరెల బుట్టలో పడ్డట్టు – రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు.
తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలం రమ్మంటే వస్తుందా?
తక్కువవాడికి నిక్కెక్కువ, తవ్వెడు బియ్యానికి పొంగెక్కువ.
తీగకు కాయ బరువా? తల్లికి పిల్ల బరువా?
తీగలాగితే డొంకంతా కదిలినట్టు.
తీటగలవానికి, తోటగలవానికి తీరిక వుండదు.

తీటపట్టినవాడు గోక్కుంటాడు.
తీయగా తీయగా రాగం, మూల్గగా మూల్గగా రోగం.
తగినట్టె కూర్చెరా తాకెట్ల మారి బ్రహ్మ.
తద్దినానికి భోజనానికి పిలిస్తే రోజూ మీ ఇంట్లో ఇట్లే జరగాలన్నాడుట.
తన కాళ్ళకు తానే మొక్కుకున్నట్లు.
తన కంపు తన కింపు – పరులకంపు ఒకరింపు.
తన కలిమి ఇంద్రభోగం, తన లేమి లోక దారిద్ర్యం.
తాడుకు పట్టలేదు, తలుగుకు పట్టలేదు, గుంజకెందుకమ్మా గుంజులాట.
తప్పులేని వారు ధరణిలో లేరు.
తప్పెట్లు కొట్టినా పెండ్లే, చప్పట్లు కొట్టినా పెండ్లే.
తమ తమ నెలవులు తప్పిన తమ మిత్రులే శత్రువులగుదురు.
తమ్ముడు తనవాడైనా, ధర్మం సరిగా చెప్పవలె.
తలకు చెప్పులడిగినట్లు.
తనయుని పుట్టుక తల్లి యెఱుగును.
తాడు తెంచను ముహూర్తమెందుకు.
తాడు తెగిన గాలిపటం.
తాడులేకుండా బొంగరం తిప్పేవాడు.
తాడూ లేదు, బొంగరమూ లేదు.
తాను పతివత్ర అయితే సాని ఇంట కాపురముంటే మాత్రమేమి.
తాను ఒకటితలిస్తే దైవమింకొకటి తలచినట్లు.
తామరాకుపై నీటి బొట్టువలె.
తొడగిల్లి జోలపాడటం.
తల్లి లేని పిల్ల, వుల్లి లేని కూర.
తవుడు తింటూ వయ్యారమా?
తాగినవానిదే పాట, సాగినవానిదే ఆట.
తొందరపడకే సుందరవదనా! అని పెళ్ళాంతో సరసమాడటం.
తొలకరిని చెరువునిండినా, తొలిచూలిని కొడుకు పుట్టినా లాభం.
తొలకరి వానలు మొలకలకు తల్లి.
తొలి పెళ్లాం తోటకూర, మలి పెళ్ళాం మామిడి పండు.
తోక తొక్కిన పాములాగా లేచాడు.
తాయెత్తుకు పిల్లలు పుడితే ఇక తానెందుకు.
తింటే ఆయాసం, తినకుంటే నీరసం.
తింటే కదలలేను, తినకుంటే మెదలలేను.
తెలివి తక్కువ, ఆకలి ఎక్కువ.
తెలివిలేని పట్టుదల కళ్ళెంలేని గుఱ్ఱం వంటిది.
తెలిసినవాడెదురైతే మనిషి ఇకిలిస్తాడు, గుర్రం సకిలిస్తుంది.

తినగ తినగ వేము తియ్యన, గారెలు చేదు.
తినడానికి తిండి లేదు గాని – మీసాలకి సంపెంగ నూనె.
తిమ్మని బ్రహ్మని బ్రహ్మని తిమ్మని చేస్తాడు.
తిరగమరిగిన కాలూ, తిట్టమరిగిన నోరూ పూరకుండవు.
తా వలచింది రంభ, తా మునిగింది గంగ.
తాళ్ళపాకవారి కవిత్వం కొంత, తన పైత్యము కొంత.
తల ప్రాణం తోకకు వచ్చింది.
తలలో నాలుక పూసలలో దారంవలె.
తలా తోకా లేని కథ, ముక్కూ ముఖమూ లేని పిల్ల.
తింటే అజీర్ణం, తినకుంటే నీరసం.
తింటే గారెలు తినాలి, వింటే భారతం వినాలి.
తూనీగలాడితే తూమెడు వాన.
తెగబలిసిన దున్నపోతు తానెక్కదు, ఇంకోదాన్ని ఎక్కనీయదు.
తెగించినవాడికి తెడ్డేలింగం.
తల్లి చేలో మేస్తుంటే బిడ్డ గట్టున మేస్తుందా.
తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే స్వభావం వుండరాదు.
తెడ్డువుండగా చెయ్యి కాల్చుకొన్నట్టు.
తిడితే చచ్చినవాడూ లేడు, దీవిస్తే బతికిన వాడూ లేడు.
తేనె ఉన్నచోట ఈగలుంటాయి.
తేలుకు పెత్తనమిస్తే తెల్లవార్లు కుట్టిందట.
తొండముదిరి వూసరవిల్లి అయినట్టు.
తల్లిపాలు పిల్ల చెబుతుంది.
తల్లిదండ్రులు తమ పిల్లల తప్పులెన్నరు.
తల్లి మనస్సు దూది, తండ్రి మనస్సు రాయి.
తల్లిని చూచి పిల్లనడుగు, పాలను చూచి ఆవునడుగు.
తల్లిని నమ్మినవాడు ధరణిని నమ్మినవాడు చెడడు.
తల్లి కడుపు చూస్తుంది, పెళ్లాం జేబుని చూస్తుంది.
తినబోతూ రుచి అడిగినట్లు.
తిన్న ఇంటి వాసాలు లెక్కబెట్టేవాడు.

ద

దప్పిక గొన్నప్పుడు బావి త్రవ్వినట్లు.
దశకొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలు.
దానం చెయ్యని చెయ్యీ, కాయలు కాయని చెట్టూ ఒకటే.
దారిన పోయే శనిని ఇంటికి తెచ్చుకున్నట్టు.

దీపముండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలి.
దీపావళికి దీపమంత చలి.
దాసి కొడుకైనా కాసులు గలవాడే రాజు.
దాసునితప్పు దండంతో సరి.
దిగులుపడితే వెతలు తీరునా.
దాన్ని నమ్ముకొని ధర్మవరం పోతే, అదిపోయి బుక్కపట్టణం చేరిందట.
దినదిన గండం నూరేండ్ల ఆయుష్షు.
దినమూ చచ్చేవాడికి రోజూ ఏడ్చేదెవరు.
దాసిలాగ పనిచేయాలి, రాణిలాగా అనుభవించాలి.
దుక్కి కొద్దీ పంట, బుద్ధి కొద్దీ సుఖము.
దుక్కి లేని చేను తాలింపులేని కూర.
దున్ననివానికి మడి ఎందుకు, ఏలనివానికి పెళ్ళామెందుకు?
దున్నలా కష్టపడి, దొరలా తినవలె.
దొంగలూ దొంగలూ కలిసి ఊళ్లు పంచుకున్నట్లు.
దున్నపోతు ఈనిందంటే, దూడను గాటికి కట్టె అన్నాడుట.
దినము మంచిదని తెల్లవార్లూ దొంగిలించినట్లు.
దేవుడని మొక్కితే, దయ్యమై పట్టుకొన్నట్లు.
దొంగలుపడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు.
దొరలచిత్తం, చెట్లనీడ నిలకడ లేనివి.
దొంగకు భయం, వేశ్యకు సిగ్గు పనికిరావు.
దొరికితే దొంగ, దొరకకపోతే దొర.
దోచుకుపోయినాడు దొర, దొరికినవాడు దొంగ.
దయలేని అత్తకు దండం పెట్టినా తప్పే ఊరకున్నా తప్పే.
దాసి ఇల్లాలగునా ? వాపు బలమగునా?
దేవుడు తలిస్తే దెబ్బలకు కొదువా?
దొంగను తేలు కుట్టినట్టు.
దొంగ చేతికి తాళమిచ్చినట్టు.
దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడు.
దుష్టునికి దూరంగా ఉండమన్నారు.
దూడ కుడిస్తే గాని ఆవు చేపదు.
దానాలలో కెల్ల నిదానం శ్రేష్టం.
దేవుడిచ్చునే గాని తినిపించునా!
దూరపు కొండలు నునుపు.
దూషించి చెడినవారూ లేరు భూషించి చెడనివారూ లేరు.
దెబ్బకు దయ్యం వెరుస్తుంది.

దేవర చిత్తం, దాసుడి భాగ్యం.
దొంగను పట్టేందుకు దొంగే కావాలి.
దొరలు ఇచ్చిన పాలకన్నా ధరణి యిచ్చిన పాలు మేలు.
దొరికిన సొమ్ముకు దొంగ అవుతాడా ?
దగ్గుతూ పోతే శొంఠి కూడ వెల పెరుగుతుంది.
దగ్గితే నిలువని ముక్కు, తుమ్మితే నిలుస్తుందా ?
దూడకు లేకుండా, దుత్తకు లేకుండా పోయింది.
దానమియ్యని వాడు ధన్యుండు కాడయా !
దొంగతనం చేసి భాగ్యవంతుడైతే ఎక్కువకాలం అనుభవించలేదు.

ధ

ధనపతి సుఖుడైనా శివుడు భిక్షమెత్తవలసి వచ్చింది.
ధనం మాట్లాడుతూ ఉంటే సత్యం మౌనం వహిస్తుంది.
ధనానికి దాపరికం, సేద్యానికి వెల్లడి అవసరం.
ధర తక్కువ బంగారానికి తళుకు లెక్కువ.
ధర్మానికిబోతే, కర్మం చుట్టుకొన్నదట.
ధార లేని తిండి దయ్యపు తిండి.
ధీరుడయినా కావాలి, దీనుడయినా కావాలి.
ధూపం వేస్తే పాపం పోతుంది.
ధైర్యం లేని రాజు – యోచనలేని మంత్రి.

న

నక్క వినయాలు, కొంగ జపాలు.
నడమంత్రపు సిరికి నెత్తిమీద కండ్లు.
నడమంత్రపు సిరి, నరాలమీది కురుపు.
నడుము మునిగేదాక చలి – నలుగురు వినేదాకానే సిగ్గు.
నన్ను ముట్టుకోకు నామాల కాకి.
నపుంసకుని చేతికి రంభ దొరికినట్లు.
నా వేలు పుచ్చుకుని నా కన్నే పొడిచినావా ?
నిండుకుండ తొణకదు.
నిండుబండికి పాత చాట కూడా బరువే.
నేతగాడికేలరా కోతి పిల్ల.
నేను మందు తింటా నీవు పత్యముండు అన్నట్లు.
నిజం చెపితే వున్న ఊరు కూడా మెచ్చదు.
నిజమాడితే నిష్ఠూరం.

నిజం చెప్పేది పసిబిడ్డలు, తప్పతాగినవాళ్ళు.
నిజం నిలకడమీద తెలుస్తుంది.
నిజమైన రంకులాడికి నిష్టలు మెండు.
నిప్పుకు చెదలంటునా.
నీటిలో జాడలు వెతికినట్లు.
నీ భిక్షానికొక దండం కానీ నీ కుక్కను కట్టేయ్ అన్నదట.
నీళ్లలో గేదెనుబెట్టి బేరం ఆడినట్లు.
నాకింత గంజి పోస్తావా నీకు ఆకలి కాకుండా మందిస్తానన్నాడట.
నాకు ఆయుష్యమస్తు, నాకు ఆరోగ్యమస్తు అని తనకు తానే దీవించుకొన్నట్లు.
నాకే లేక నాకుతుంటే నీకు నైవేద్యమా.
నిప్పుకు నెయ్యి తోడయినట్లు.
నిప్పు తొక్కిన కోతివలె.
నోరు ఉన్నవాడిదే రాజ్యం.
నోరు ఉంటే పోరు గెలుస్తుంది.
నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
నిప్పు లేనిదే పొగరాదు.
నిమ్మకు నీరెత్తినట్లు.
నిర్భాగ్యునికి నిద్ర, అభాగ్యునికి ఆకలి ఎక్కువ.
నివురు గప్పిన నిప్పు.
నీ ఎడం చెయ్యి తీయి నా పుర్ర చేయి పెడతా అన్నట్లు.
నీకు సిగ్గులేదు నాకు ఎగ్గులేదు, ఎప్పటిలాగే వచ్చిపోతుండు అన్నదట.
నిప్పున చెదలంటునే.
నమ్మించి గొంతుకోసినట్లు.
నయము నష్టకారి, భాగ్యము భాగ్యకారి.
నడిస్తే ఊరంతా మిత్రులు, పడుకుంటే చాపకూడా శత్రువు.
నరాలు లేని నాలుక నానా విధాల పలుకుతుంది.
నలుగురితో పాటు నారాయణ, కులముతో పాటు గోవిందా.
నల్లకోడికైనా తెల్లగుడ్డే.
నల్లరేగడిలో చల్లినా తెల్ల జొన్నలే పండేది.
నవ్వితే వూడే ముక్కు తుమ్మితే వుంటుందా?
నవ్వు నాలుగు రకాల చేటు.
నష్టపడినా భ్రష్టుకారాదు.
నాతిబలం నాలుకపైన.
నా నోట్లో నీవేలు పెట్టు, నీ కంట్లో నా వేలు పెడతా.
నా పాతివ్రత్యం నా మొదటి మొగుడికే తెలుసు.

నాయనకు పెండ్లి సంబరం అమ్మకు సవితి సంకటం.
నాయనమ్మ ఏం చేస్తుంది అంటే ఒలకపోసి ఎత్తుకుంటోంది అన్నట్లు.
నూరు తిట్టినా ఒక గుమ్మడికాయ ముక్కయిస్తే సరి.
నూరు నోములు ఒక రంకుతో సరి.
నెత్తిన నోరుంటేనే పెత్తనం సాగుతోంది.
నెమలి కంటి నీరు వేటగానికి ముద్దా!
నెమలిని చూచి నక్క నాట్యమాడినట్లు.
నెల తక్కువ అయినా రాజు ఇంట పుట్టమన్నట్లు.
నేటి బిడ్డే రేపటి తండ్రి.
నేటి విత్తే రేపటి చెట్టు.
నారు పోసినవాడు నీరు పొయ్యక మానడు.
నాలుక వున్నవాడు నాలుగు దిక్కులు తిరుగగలడు.
నాలుక తేనె, మనసు విషం.
నీ సాకు చట్టబండలు గాను, నాలుగుబేకులు బేకు అన్నాడట.
నీవు పెట్టకపోయినా, పెట్టే ఇల్లు చూపు.
నువ్వుకు నూరు రోగాలు.
నూనెలేని వత్తి ఎగదోస్తేనేం, దిగదోస్తేనేం
నాలుకలోనే ఉన్నాయి లాభ నష్టాలు.
నాళ్ళలోకెల్లా చిన్నవాడే మేలు.
నావి మా రెడ్డివి కలిసి నూటొక్క ఎద్దు అన్నట్లు (ఇతనిది ఒకటే)

ప

పడిశము పది రోగాల పెట్టు.
పతి భక్తి చూపిస్తాను - మగడా చెప్పులుతే, నిప్పులు తొక్కుతాను అన్నదట.
పత్తిగింజలు తింటావా? బసవన్నా అంటే ఆహా అన్నాడట.
పదమొక బానిస, రాగమొక రంభ.
పదిమందిలో పడ్డ పాము చావదు.
పదిమంది నడిచిందే బాట.
పంచకేలరా పత్తిధర ?
పంటకు పెంట, వంటకు మంట.
పండిత పుత్రుడు పరమ శుంఠ.
పండిన దినమే పండుగ.
పండినా, ఎండినా పని తప్పదు.
పండుగనాడు కూడా పాత చీరేనా / మొగుడేనా?
పండ్లు చెట్టుకు భారమా?

పండ్లూడగొట్టుకోను ఏ రాయైతేనేమి?
పంది ఎంత బలిసినా నంది కాదు.
పందికేమి తెలుసురా పన్నీరు వాసన ?
పగ కలిగి బతకడం, పాముున్న ఇంట్లో బతకడం ఒకటే.
పగలు చెయ్యాపితే రానిది, రాత్రి కన్ను గీటితే వస్తుందా?
పగలు నిద్ర పనికి చేటు, రాత్రి జాగరణ ఒంటికి చేటు.
పగవాణ్ణి పంచాంగమడిగితే మధ్యాహ్నానికి మరణమన్నాడట.
పచ్చగడ్డి వేస్తే భగ్గుమని మండుతుంది వారిద్దరి మధ్య.
పశువు లేనిదే పెంట లేదు, పెంటలేనిదే పంట లేదు.
పసిపిల్లలు, తాగుబోతులు నిజం చెబుతారు.
పాండవుల సంపాదన కౌరవుల తద్దినాలకు సరి.
పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనబడుతుంది.
పచ్చి కంకులే దాసప్పా అంటే రాలినవి మాత్రమే గోవిందా అన్నాడట.
పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టు.
పట్టపగలు చుక్కలు పొడిపిస్తాడు.
పట్టినదల్లా బంగారం, ముట్టినదల్లా ముత్యం.
పట్టు పట్టరాదు. పట్టి విడువరాదు.
పట్టుకురా నా మహిమ చూపిస్తాను అన్నాడట.
పడతులకు బుద్ధి పెడతల నుండు.
పడ్డవారెప్పుడూ చెడ్డవారు కారు.
పదిరాళ్ళు వేస్తే ఒక్క రాయైనా తగలదా.
పదుగురాడు మాట పాడియై ధరచెల్లు, ఒక్కడాడు మాట ఎక్కదెందు.
పనికి పరారు, తిండికి హుషారు.
పని చేయనివారికి ప్రగల్భాలెక్కువ.
పానకంలో పుడకవలె.
పప్పు లేని పెళ్ళి, ఉప్పు లేని కూర.
పరకాంతలెందరైనను, కులకాంతకు సాటిరారు గువ్వలచెన్నా :
పరుగెత్తి పాలు తాగటం కన్నా కూర్చొని గంజి తాగడం మంచిది.
పరుగెత్తేవాణ్ణి చూస్తే తరిమేవాడికి లోకువ.
పరువిచ్చి పరువు తెచ్చుకో.
పల్లము దున్నినవాడు పల్లకీ ఎక్కుతాడు.
పెయ్యను కాపాడమని పెద్దపులికి అప్పచెప్పినట్లు.
పెరటిచెట్టు మందుకు రాదు.
పెళ్ళినాటి భోజనము రోజూ రమ్మంటే వస్తుందా?
పైసా!పైసా!ఏంచేస్తావంటే ప్రాణం వంటి మిత్రుణ్ణి పగచేస్తానందట.
పైసామే పరమాత్మ పై.

పొగడ్తకు పొంగి పోరాదు, తెగడ్తకు తరిగిపోరాదు.
పోరాటం లేని ఆరాటం పనికిరాదు.
పోరాని చోట్లకు పోతే రాకూడని నిందలు వస్తాయి.
పంది పాత అప్పులు తీరుస్తుంది, కోడి కొత్త అప్పులు తీరుస్తుంది.
పశువు వచ్చినవేళ, పడుచు వచ్చిన వేళ.
పాకీదానితో సరసం కంటే అత్తరు సాహెబుతో కలహం మేలు.
పాచి పండ్ల వాడు తెచ్చి పెడితే బంగారు పండ్ల వాడు తినేశాడట.
పాచి మొహంతో తింటే పర్వత మెక్కినంత ఫలితం.
పాడగా పాడగా పాట, మూల్గగా మూల్గగా రోగం.
పని దొంగకు పిల్ల ఒక వంక.
పనిలేని మంగలి పిల్లి తల గొరిగినాడట.
పప్పుకూటికి పది మైళ్ళయినా వెళ్ళమన్నారు.
పని చెయ్యనివాడు ఇంటికి దొంగ, పన్ను యివ్వనివాడు దివాణానికి దొంగ.
పంది బురద మెచ్చు – పన్నీరు మెచ్చునా?
పందిని నంది నందిని పంది చేసేవాడు.
పకపక నవ్వేవాడు, గబగబ అరచేవాడు కపటమెఱుగడు.
పప్పుచారు అడుగుది – పరమాన్నం పైపైది రుచి.
పప్పులు పెట్టి పోరు మాన్పినట్లు.
పాదుషా కూతురైనా పెండ్లి కొడుక్కి పెండ్లామే.
పాముతో చెలిమి, రాజుతో కలిమి ఒక్కటే.
పామును చావనివ్వడు, కట్టెను విరగనివ్వడు.
ప్రదక్షిణాలు చేస్తే బిడ్డలు పుడతారంటే చుట్టు చుట్టుకు కడుపు చూసుకునేదట.
పెట్టినదంతా పైరూకాదు, కడుపులన్నీ కాన్పులూ కావు.
పెదవిపై మందహాసం, ఎదలో చంద్రహాసం.
పెద్దయింటి రంకు, పెద్దచెరువు కంపు తెలియవు.
ప్రసాదం పట్టు దాసప్పా అంటే – ఏ చేని గింజలివి అని అడిగాడట.
పాలు పోసి పెంచినా పాము కరవక మానదు.
ప్రాయాన పెట్టిన పంట, ప్రాయాన కన్నకొడుకు.
ప్రీతితో పెట్టింది పిడికెడైనా చాలు.
పొదుగు కోసి పాలు తాగినట్లు.
పొద్దు పోదు నిద్దర రాదు కథన్నా చెప్పవే కామాక్షీ అని అడిగాడట.
పొయ్యి అరిస్తే బంధువులరాక – కుక్క అరిస్తే కరువు రాక.
పోరు నష్టం, పొందు లాభం.
పౌరోహిత్యం పాడిబర్రె.
పత్తికి పది చాళ్ళు. జొన్నకు ఏడుచాళ్ళు.
పొట్టివానికి పుట్టెడు బుద్ధులు.

పొట్టి మిరపకాయ కారం జాస్తి, పొట్టివానికి బుద్ధులు జాస్తి.
పోకిరికి పోలీసు, చదువురానివాడికి సర్వే.
పిండి కొద్దీ రొట్టె, తిండికొద్దీ పసరం, పెంటకొద్దీ పంట.
పిండికొన్నవాడి వద్ద రొట్టె కొన్నట్లు.
పిచ్చివాడి చేతిలో రాయిలాగా తగిల్తే తగుల్తుంది, తప్పితే తప్పుతుంది.
పిలవని పేరంటము చెప్పని వక్కపొద్దు.
పిల్లపిర్ర గిల్లి వుయ్యాల వూపేవాడు.
పిల్లకాకికేమి తెలుసు ఉండేలు దెబ్బ.
పిల్ల చచ్చినా పురిటి కంపు పోలేదు.
పిల్లలున్న వారికి, పన్నులున్న వాడికి సిగ్గుండరాదు.
పిల్లలు లేని ఇల్లు ఇల్లూ కాదు, పిట్టలు లేని తోట తోటా కాదు.
పిల్లవాడని ప్రక్కలో వేసుకుంటే రాత్రంతా నిద్ర చెడకొట్టాడట.
పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగుతూ నన్నెవరూ చూడలేదని అనుకుంటుందట.
పుండుకు పుల్ల మొగుడు.
పుండు మీద కారం చల్లినట్లు.
పుండు మీద కారం చల్లి విసనకర్రతో విసిరినట్లు.
గుమ్మడికాయల దొంగా అంటే భుజాలు తడుముకున్నట్టు.
పుట్టనివాడు గిట్టనివాడు పుణ్యాత్ములు.
పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతో గాని పోదు.
పుణ్యానికి పోతే పాపం ఎదురు వచ్చిందట.
పుదుచ్చేరిలో వీధులు సక్రమమేగాని, బుద్ధులు వక్రం.
పురుషులందు పుణ్యపురుషులు వేరయా.
పుల్లయ్య వేమారం వెళ్ళి వచ్చినట్లు.
పులికడుపున మేక పుడుతుందా?
పులి గోకటమూ, అయ్య బతకటమూనా?
పులిని చూచి నక్క వాతలు పెట్టుకున్నట్లు.
పులికి పుట్టింది పిల్లిగా మారుతుందా?
పులి దాక్కోవటం పైకి దూకడానికే.
పువ్వు అమ్మిన చోటే కట్టెలమ్ముట.
పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గదివంటిది.
పూచిన పూవులన్నీ పూజకు నోచుకోవు.
పూజకన్నా బుద్ధి, మాటకన్నా మనసు ప్రధానం.
పూజకొద్దీ పురుషుడు, పుణ్యం కొద్దీ పుత్రుడు.
పూడ్చుకోనంత గొయ్యి, తీర్చుకోనంత అప్పు – చేయరాదు.
పూబోడి అంటే ఎవర్రా బోడి? నీ అమ్మబోడి నీ అక్కబోడి అన్నదట.
పెట్టనమ్మ ఎలాగూ పెట్టదు. పెట్టేముండకేమొచ్చింది పెద్దరోగం?

పెద్దయింటి బిడ్డ అయినా కావాలి, పెద్ద చెరువు నీరయినా కావాలి.
పెనం కేమి తెలుసు పెసరట్టు రుచి.
పెనములోనుంచి పొయ్యిలో పడ్డట్టు.

బ,భ

బందరు బడాయి, గుంటూరు లడాయి.
బజారున పోయేవాడిని అబ్బా, అంటే ఎవరికి పుట్టావురా కొడకా అన్నట్లు.
బట్ట అప్పు, పొట్ట అప్పు ఎక్కువ కాలం నిలవదు.
బుద్ధిమంతురాలి జుట్టు భుజాలు దాటదట.
బుద్ధి భూములేల్తానంటే కర్మ గాడిదలను కాస్తానంటుంది.
బుద్ధి భూములేలుతుంటే అదృష్టం అడుక్కు తింటుంది.
బురద మెచ్చే పంది, పన్నీరు మెచ్చునా?
బొండుమల్లెలు బోడిముండకెందుకు.
బతికి బావగారిని, చెడి చెలికాని చేరాలి.
భజన చేయువాడు భక్తుండు కాడయా.
భరణిలో బండలు పగులును, రోహిణిలో రోళ్ళు పగులును.
బతికి పట్నం చూడాలి. చచ్చి స్వర్గం చూడాలి.
బయట పులి, ఇంట్లో పిల్లి.
బర్రె చస్తే పాడి బయటపడుతుంది.
భోజనానికి ముందు, స్నానానికి వెనుక వుండాలి.
బలవంతుడికి గడ్డిపరకా ఆయుధమే.
బలవంతమైన సర్పం... చలిచీమలచేత చిక్కి చచ్చినట్లు.
బిడ్డలను కన్నమ్మ, భిక్షం పెట్టినమ్మ చెడరు.
బాగుపడదామనిపోతే, బండ చాకిరి తగులుకొన్నట్లు.
బతికితే వైద్యుడు బతుకుతాడు, చస్తే బ్రాహ్మడు బతుకుతాడు.
బతుకు లెన్నాళ్ళు, భాగ్యాలెన్నాళ్ళు.
బ్రహ్మచారీ శతమర్కటః
భక్తి కలుగుకూడు పట్టెడైనను చాలు.
బాబుకు లేక ఏడుస్తుంటే కొడుకువచ్చి నా పెళ్ళిమాటేంటి అన్నాడుట.
బారు బంగాళాఖాతం, కొంప దివాళాఖాయం.
బాలల తుమ్ము బాలింత తుమ్ము మంచివి.
బట్టలిప్పి నీళ్లు పోసుకుంటూ, బావగారు వచ్చారని నిటారున నిల్చుందట.
బడాయి బారెడు, పొగచుట్ట మూరెడు.
బడిలేని చదువు, వెంబడి లేని సేద్యము కూడదు.
బ్రహ్మచారి ముదిరినా, బెండకాయ ముదిరినా పనికిరాదు.

బ్రహ్మకైనా పుట్టు రిమ్మతెగులు.
బ్రహ్మ తలిస్తే ఆయుష్షుకు కొదువా? మొగుడు/రాజు తలిస్తే దెబ్బలకు కొదువా?
భంగు తాగేవానికి హంగుగాళ్ళు పదిమంది.
బురద గుంటలో పందివలె.
బలుపు తీరినగాని వలపు తీరదు.
బడేసాయిబు గడ్డం బారెడైతేనేమి? మూరెడైతేనేమి?
బాలల దీవెనలు బ్రహ్మ దీవెనలు.
బాలానాం రోదనం బలం.
బావమరిది కంటే మించిన బంధువు లేదు.

మ

మంచం మీద ఉన్నంత సేపు మగడు, కిందకు దిగితే యముడు.
మంచికిపోతే చెడు ఎదురయినట్లు.
మంచి కొంచెమైనా చాలు. విత్తనం చిన్నదైనా చాలు.
మంచి మాటల చేత మన్ననలు పొందవచ్చు.
మంత్రసానితనము ఒప్పుకున్న తర్వాత బిడ్డయినా పట్టాలి గడ్డయినా పట్టాలి.
మునగ చెట్టుకు మున్నూరు రోగాలు.
ముప్పయి ఏండ్ల ఆడదీ, మూడేండ్ల మగవాడు ఒకటి. (బలంలో)
మూడునెలలు సాము చేసి మూలనున్న ముసలిదాన్ని కొట్టినట్లు.
మూడేండ్లనాడు లేని సద్బుద్ధి ముప్పదేండ్లనాడు రాదు.
మూతులు నాకేవాడికి మీసాలెత్తే వాడొకడా.
మూరెడు పొంగటం ఎందుకు? బారెడు కుంగటం ఎందుకు?
మూర్ఖచిత్తుడు కోపమునకు పెద్ద.
మూర్తి కొంచమైనా కీర్తి విస్తారము.
మూల్గగా మూల్గగా రోగం, తీయగా తీయగా రాగం.
మంత్రసాని ముందర మర్మం దాచినట్లు.
మందలింపు బెడిస్తే ముప్పు.
మందికి చెప్పానుకాని మనకు చెప్పానా.
మంచంపై ముసుగులు మనసులో విసుగులు.
మంది ఎక్కువైతే మజ్జిగ పలచన.
మందుకు పథ్యం, మాటకు సత్యం.
మందూ లేదు, గుండూ లేదు తుపాకీ పట్టుక కాల్చుమన్నట్లు.
మక్కాకు పోయినా టక్కరితనం మానలేదు.
మక్కాకు పోయి కుక్క మలము తెచ్చినట్లు.
మగడు విడిచిన ముండ, మబ్బువీడిన ఎండ.

మగడు లేని అత్తిల్లు, తల్లిలేని పుట్టిల్లు వల్లకాటితో సమానం.
మగవాడు తిరగక చెడును. ఆడది తిరిగి చెడును.
మగ్గం గుంతలో పాముంది, మగాళ్ళుంటే పిలవ్వే అన్నాడట.
మజ్జిగకు వచ్చి, ముంత దాయటమెందుకు?
మంచినీటినీ కన్న తల్లినీ ఎంచడం నేరం.
మంచివాడు మంచివాడంటే మంచమంతా పాడు చేశాడట.
మంత్ర జలం కంటే మంగలి జలం మెచ్చు.
మతి ఎంతో గతి అంత.
మన దీపమని ముద్దులాడితే మూతి కాలకుంటుందా?
మన బంగారం మంచిదయితే కంసాలి ఏమి చేయగలడు ?
మనవడు నేర్చుకొన్నట్లు అవ్వకు దురద తీరినట్టు.
మనసులోని మర్మం ముఖమే వెల్లడించును.
మనసుకు నచ్చినవాడు మగడుగాని మంగళసూత్రం కట్టగానే మగడు కాడు.
మనసులోని అందం ముఖంలో తెలుస్తుంది.
మాసికానికి ఎక్కువ, తద్దినానికి తక్కువ.
మింగను మెతుకు లేదు, మీసాలకు సంపెంగనూనె.
మేక మేయని ఆకు ఏదంటే - బండి ఆకు , రాట్నపు ఆకు.
మేకపిల్లను చంకలో బెట్టుకొని ఊరంతా వెదికినట్లు.
మేయబోతే ఎద్దులలోకి, దున్నబోతే దూడలలోకి.
మేసే గాడిదను కూసేగాడిద చెడగొట్టినట్లు.
మొండివాడు రాజుకన్నా బలవంతుడు.
మొక్కబోయిన దేవుడు ఎదురు వచ్చినట్లు.
మొక్కయి వంగనిది, మానై వంగునా?
మొగమాటానికిపోతే ముండకు కడుపైనట్లు.
మిండగాడు డబ్బివ్వకపోతే, మొగుడితో పోయినట్లనుకుంటాను పొమ్మందట.
మితం తప్పితే, అమృతమైనా విషమే.
మనిషికి మాటే అలంకారం.
మనిషికి వున్నది పుష్టి, పశువుకు తిన్నది పుష్టి.
మనుజుడొకటి తలంప దైవమొకటి తలంచు.
ముల్లు తీయను ముల్లేకావాలి - దొంగను పట్టను దొంగే కావాలి.
మనువొకచోట మనసు ఇంకొకచోట.
మనుషులు దూరంగా వుంటే ఏం - మనసులు దగ్గరగా వుంటే చాలు.
మడి దున్ని మహారాజయినవాడూ, చేను దున్ని చెడినవాడూ లేదు.
మద్దెలబోయి రోలుతో మొరబెట్టు కొన్నట్లు.
మారుమొగుడు దాన్ని కట్టుకుంటే మొదటిరాత్రే మొదటి మొగుడి సోది మొదలెట్టిందట.
ముక్కు దాటితే మురికి, నాలుక దాటితే నరకం.

మల్లిని చేయబోతే పిల్లి అయినట్లు.
మహావృక్షం క్రింద మొక్కలు పెరగవు.
మహిళల్ నేర్వగరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్.
మాంసం తింటామని, ఎముకలు మెడకు కట్టుకుంటామా?
మాంసం తినేవాడు పోతే, బొమికలు తినేవాడు వస్తాడు.
మాంసం మాంసాన్ని పెంచుతుంది.
మాలదాన్ని ఎంకటమ్మా అంటే మరీ ఎగ నీల్గిందట.
ముండ మొయ్యవచ్చునుగాని, నింద మొయ్యరాదు.
ముద్దు చేసిన కుక్క మూతి నాకును. చనువు చేసిన భార్య చంక నెక్కును.
ముద్దూ మురిపెం మావంతు ముడ్డీ దొడ్డీ మీ వంతు.
మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు.
మృగశిర చిందిస్తే ముసలెద్దు రంకె వేస్తుంది.
మృతి దగ్గరకు వచ్చినా సతి దగ్గరకు వచ్చినా మతి వుండదు.
ముండమోపి కాళ్లకు మొక్కితే, నీవు నా వలెనే వర్ధిల్లమని దీవించిందట.
ముండా కాదు, ముత్తైదువా కాదు.
ముండ్ల మీద పడ్డ బట్ట మెల్లిగా తీసుకోవాలి.
ముందుకుపోతే గొయ్యి, వెనుకకు పోతే నుయ్యి.
మాటకు మల్లి, పనికి ఎల్లి.
మా ఇంటాయనకెంత మతి మరుపంటే నీళ్ళలో పడి ఈదను మరిచిపోయినాడు.
మాటకు మా ఇంటికి, కూటికి మీ ఇంటికి.
మొగుడు చచ్చి మగనాలి ఏడుస్తుంటే మిండగాడు వచ్చి రాళ్లురువ్వాడట.
మాట వెండి, మౌనం బంగారం.
మాట్లాడుతుంటే వచ్చేవి మాటలు, గొరుగుతుంటే వచ్చేవి వెంట్రుకలు.
మాణిక్యం పోయి మసిపాత దొరికినట్లు.
మా దేవుని సత్యం మాకు తెలియదా?
మానవసేవయే మాధవ సేవ.
ముక్కులో చీమిడోయ్ : అంటే, ఏదీ నీచేత్తోనే కాస్త తీసెయ్ అన్నాడుట.
ముక్కు వున్నంత కాలం పడిశం వుంటుంది.
ముఖం మాడ్పు దీపమింటికి కొరగాదు, రంకుబోతు పెండ్లాము మొగుడికి కొరగాదు.
ముదుపులు వెంకటేశ్వరుడికి, కేకలు గోవిందుడికి.
మెచ్చితే తురక మెప్పు, తంతే గాడిదతన్నూ (రెండూ భరించడం కష్టమే).
మెడలో రుద్రాక్షలు, మదిలో మదిరాక్షులు.
ముక్కుతాడు లేనిఎద్దూ, ముండ చేతిబిడ్డా ఒకటే.
మీ ఇంటికి వస్తాను మాకేమి యిస్తావు, మా ఇంటికి వస్తే నాకేమి తెస్తావు.
ముందు వచ్చిన చెవులకంటే, వెనుక వచ్చిన కొమ్ములువాడి.

మోసేవాడికి తెలుస్తుంది కావడి బరువు.
మౌనం అర్ధాంగీకారం.
మెత్తగా వుంటే నెత్తికెక్కుతారు ఎవరైనా.
మీ ఇంట్లో తిని, మా ఇంట్లో చేయి కడుక్కోమన్నట్టు.
ముండ పెంచిన కొడుకు, ముక్కుతాడులేని ఎద్దుతో సమానం.
మొగుడి మీది కోపం పొద్దు గూకే వరకే.

ర

రాగి పోగులు తగిలించుకున్నావేమిరా?అంటే నీకు అవి గూడా లేవు కదా!అన్నాడట.
రాచపీనుగ తోడు లేకుండా పోదు.
రాజుగారి కూతురైనా చేసుకున్న వాడికి భార్యే.
రోజులు మంచివని పగలే దొంగతనానికి బయలుదేరినట్లు.
రేవతి వర్షం రమణీయం.
రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు.
రొట్టెలవాడి పనికంటె, ముక్కలవాడి పని మేలు.
రోలు పోయి మద్దెలతో మొర పెట్టుకున్నట్లు.
రోషం లేని బంటుకు మోసంలేదు.
రాయంగ రాయంగ కరణం – దగ్గంగ దగ్గంగ మరణం.
రాజుల చనువు ఎన్నాళ్ళు.
రాజు మెచ్చింది మాట, మొగుడు మెచ్చింది రంభ.
రాను రాను రాజుగారి గుర్రం గాడిదయిందట.
రెక్కాడితే గాని డొక్కాడదు.
రొయ్యకు లేదా బారెడు మీసం.
రెప్పలార్చే వాళ్ళే కొంప లారుస్తారు.
రసం ముదిరితే రాగం, పాకం ముదిరితే పాట.
రోగికి కోపమెక్కువ.
రిక్తమనసు కోర్కెలకు పెద్ద.
రూపం చేత స్త్రీలు, పరాక్రమం చేత పురుషులు రాణింతురు.
రాగం తీయనివాడు, రోగం రానివాడు లేడు.
రెండు చేతులు కలిస్తేనే చప్పుడయ్యేది.
రెండూళ్ళ వ్యవసాయం, ఇద్దరు భార్యలు చెరుపు.
రెంటికి చెడ్డ రేవడివలె.
రోహిణి ఎండకు రోళ్ళు పగులుతాయట.

ల

లెక్కలు చూచిననాడు తిక్కలు తిరుగుతాయి.
నాడెం దొరకగానే గుర్రం దొరికినట్లా?
లేని బావకంటే, గుడ్డి బావే మేలు.
లేనివాడు లేక ఏడిస్తే, వున్నవాడు తినలేక ఏడ్చాడట.
లోగుట్టు పెరుమాళ్ళకెరుక.
లోపల కంపు, వెలుపల సొంపు.
లోపల లొటలొట, మీద మిటమిట.
లక్షణం చెడితే అవలక్షణం.
లేడికి లేచిందే ప్రయాణం.
లోకులు పలు కాకులు.
లేవలేని అత్తకు వోపలేని కోడలు.
లెక్కలు చూస్తేనే బొక్కలు దొరికేది.
లేడి కడుపున పులి పుట్టునా?
లంచం లేనిదే మంచమెక్కదు.
లక్ష నక్షత్రాలైనా ఒక చంద్రుడు కాలేవు.

వ

వసుదేవుడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడట.
.
వస్తుగుణం తెలియనయ్య, వైద్యంలో మొనగాడే !
వాక్చాతుర్యము లేని వేశ్య, గుణకారములేని లెక్క
వాగ్దానం ఎందరో అవివేకులను తృప్తి పరుస్తుంది.
వంట ఇంటి కుందేలు ఎక్కడికి పోతుంది?
వండలేనమ్మకు వక్కణంబులు గొప్ప.
వచ్చిననాడు వరాచుట్టము, మరునాడు మాడచుట్టము, మూడవ నాడు ముతికి చుట్టము.
వచ్చిపోతూ ఉంటే బాంధవ్యం – ఇచ్చి పుచ్చుకుంటే వ్యవహారం.
వీపుమీద కొట్టవచ్చునుగాని కడుపుమీద కొట్టరాదు.
వెంట రావద్దంటే, ఎత్తుకోమని ఏడ్చినాడట.
వెన్న పెడితే మింగలేడు. వేలు పెడితే కొరకలేడు.
వెన్న దగ్గర వుంచుకొని నేతికి తడుముకొన్నట్టు.
వెర్రి కుదిరింది – రోకలి తలకు చుట్టమన్నాడట.

వ్యాధికి మందుగాని విధికి మందా?
వెనక చింతించుట వెర్రితనము.
వెనుకా, ముందూ చూచి మాట్లాడండి అన్నట్టు.
వ్రాతకరణమా ? మేతకరణమా?
వ్రాత రాజ్యమేలమని ఉంటే గ్రహచారం గాడిదల మేపమన్నదట.
వ్రాసేవాణ్ణి, కోసేవాణ్ణి, గీసేవాణ్ణి నమ్మరాదు.
వెర్రివాడి పెండ్లాం వాడకంతా వదిన.
వజ్రానికి సాన – బుద్ధికి చదువు.
వట్టి మాటల వల్ల పొట్టలు నిండుతాయా ?
వట్టి విశ్వాసంతోనే పనికాకపోయినా, అది లేకపోతే ఏ పనీ కాదు.
వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్నా పరవాలేదు.
వడ్డీ ముందర వడి గుఱ్ఱాలు కూడా పారవు.
వడ్డెవానికి బిడ్డై పుట్టేకన్నా రాజుగారింట దాసి అయి పుట్టేది మేలు.
వడ్లు, గొడ్లు వున్నవాడిదే వ్యవసాయం.
వాడికి కాస్త గోరోజనం (పైత్య స్వభావం) ఎక్కువ.
వాడికి వీడికి, నిప్పుకు ఉప్పుకు వున్నట్లు.
వాన వుంటే కరువులేదు, పెనిమిటి వుంటే దారిద్ర్యం లేదు.
వింటే భారతం వినాలి, తింటే గారెలు తినాలి.
విందు అయినా మూన్నాళ్ళు, మందు అయినా మూన్నాళ్ళు.
విందు మర్నాడు మందు.
విక్రమార్కుని వంటి రాజువుంటే, భట్టి వంటి మంత్రి వుండక పోడు.
విడవమంటే పాముకు కోపం. పట్టమంటే కప్పకు కోపం.
విత్తు ఒకటి వేస్తే, చెట్టు ఇంకోటి మొలుచునా?
వయస్సున్నపుడే వనిత వలపు.
వయస్సు తప్పినా వయారం తప్ప లేదు.
వరి పండని ఊరు – దొర వుండని ఊరు ఒకటే.
వర్గ రహితమైనదే స్వర్గం.
విగ్రహ పుష్టి, నైవేద్యం నష్టి.
విడిచిన ముండకు వీరేశలింగం, తెగించిన ముండకు తెడ్డే లింగం.
వలచివస్తే మేనమామ కూతురు – వరస కాదన్నట్టు.
వెంకయ్య వేమవరం వెళ్లి వచ్చినట్లు.
వెంట్రుకలున్నమ్మ ఏ కొప్పయినా చుడుతుంది.
వెధవముండకు దండం పెడితే వెయ్యేళ్ళు తనలాగే వర్ధిల్లమందిట.
వెనుక గుద్దరా అంటే వెనక గుద్దగాక మొగం వుంటుందా స్వామి అన్నాడట.
వెర్రి వెయ్యి విధాలు, పైత్యం పదివేల విధాలు.

వెళ్ళకుంటే బంధుత్వం చెడుతుంది, అడక్కుంటే అప్పు చెడుతుంది.
వేగీవేగని పెసరపప్పు, వెనుక వచ్చిన పెళ్ళాం రుచిగా వుంటాయి.
వేటుకు వేటు, మాటకు మాట.
వేషాలన్నీ గ్రాసాలకే !
వాళ్లు పిల్లనివ్వనన్నారు, నేను చేసుకోనన్నాను.
వానలుంటే పంటలు లేకుంటే మంటలు.
వానరాకడ, ప్రాణం పోకడ ఎవరికీ తెలియదు.

శ

శల్య సారధ్యం.
శీలములేని సౌందర్యం తావిలేని పువ్వు వంటిది.
శుభం పలకరా పెండ్లికొడకా ! అంటే పెళ్ళికూతురు ముండెక్కడ అన్నాడట.
శ్రీరంగనీతులు చెప్పేవారేగాని, ఆచరించేవారు లేరు.
శ్రుతిమించి రాగాన పడినట్లు.
శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు.
శ్మశానానికి పోయిన శవం తిరిగి వస్తుందా?
శాంతము లేక సౌఖ్యము లేదు ఎవ్వరికైనా
శాపాలకు చచ్చినవాడు, దీవెనలకు బతికినవాడు లేరు.
శూద్రుని పొట్ట, తమలపాకుల కట్ట, పొగాకు పట్ట ఎప్పుడూ తడుపుతూ వుండాలి.
శ్వాస ఉండేవరకు ఆశ వుంటుంది.
శకునం వేళ ఎక్కడికని అడగకూడదు కాని ఎక్కడికో చెప్పిపో అన్నట్లు.
శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు.
శనగలు తిని చేయి కడుక్కున్నట్టు.
శనిగాడికి నిద్ర ఎక్కువ, దరిద్రానికి ఆకలి ఎక్కువ.

స

సిరి కొద్దీ చిన్నెలు, మగని కొద్దీ వన్నెలు.
సిరి పోయినా చిన్నెలు పోలేదు.
సంసారం లేనివారికి సరసాలెక్కువ.
సంసారి తిరిగి చెడును, సన్యాసి తిరుగక చెడును.
సమయం తప్పితే కాళ్ళు, సమయం వస్తే రాళ్ళు.
సమయానికి లేనిది సంక నాకనా?
సముద్రమయినా ఈదవచ్చుగానీ, సంసారమీద లేము.
సంపదలున్న నాడే బంధువులు రాక, చెరువు నిండిన నాడే కప్పల చేరిక.

సంపాదన ఒకరిది అనుభవం ఇంకొకరిది.
సుఖాలు పూవులవంటివి, అనుభవించగానే అంతరిస్తాయి.
సొమ్ము పోయి దిమ్ము పట్టినది.
సొమ్మొకరిది సోకొకరిది.
సోమరితనం మనిషికి శత్రువు వంటిది.
సగంబెట్టి, మేనత్త అన్నట్టు.
సత్రంలో భోజనం – మఠంలో నిద్ర.
సన్నమో, ముతకో, సంతలో తేలిపోతుంది.
సన్యాసీ, సన్యాసీ రాసుకుంటే బూడిద రాలిందట.
సముద్రం కన్నా సహనం పెద్ద.
సున్నములో వున్నది సూక్ష్మం, సూక్ష్మంలో వున్నది మోక్షం.
సంసారి దుఃఖి, సన్యాసి సుఖి.
సున్నము పుట్టని వూళ్ళో అన్నము పుట్టునా ?
సరసానికైనా సమయముండాలి.
సరసమునందు, సమరమునందు సర్వమూ న్యాయసమ్మతమే.
సర్కారుకు చాటుగా వుండాలి, షావుకారి కెదురుగా వుండాలి.
సాగినమ్మ చాకలితో సరసాలాడితే తప్పులేదు. సాగనమ్మ సంసారితో మాట్లాడినా తప్పే.
సామ్రాట్టయినా, కూలీ అయినా స్వర్గంలో ఒకటే.
సాయబు సంపాదన బీబీ సోకులకే సరి.
సాలెవానికి కోతిపిల్ల తగులాటమైనట్లు.
సాక్షికాళ్ళు పట్టుకోవడం కన్నా, వాదికాళ్ళు పట్టుకోవడం మేలు.
సింగారం జూడరా నా బంగారు మొగడా?
సింహం ఏనుగును చంపుతుందిగానీ, చచ్చిన కుక్కను తింటుందా?
సీతాపతీ ! మనకింక చాపేగతి.
సంపదలో మరపులు, ఆపదలో అఱుపులు.
సూదిలా వచ్చి దబ్బనంలా తయారైనట్లు.
సాగితే బండి సాగకపోతే మొండి.
సాగితే బొంకు, సాగకపోతే రంకు.
సెగలేనిదే పొగరాదు.
సెంటు భూమి లేనివానికెందుకు సెంటు వాసనలన్నట్లు.
సేవకునిలా పని చెయ్యాలి, రాజులా అనుభవించాలి.
సోమరికి సోకులెక్కువ.
స్వామి కార్యం, స్వకార్యం కలిసి వచ్చినట్లు.
సీత పుట్టుక లంకకు చేటు.
సుఖం మరిగిన దాసరి పదం మరచినాడట.

సుపుత్రా ! కొంప ముంచకురా అన్నట్లు.
సంగీతానికి చింతకాయలు రాలుతాయా?

హ

హరుని ఎరుకలేక ఆకులల్లాడునా ?
హోరు గాలిలో దీపం పెట్టి ఓరి దేవుడా ! నీ మహత్యం చూపించు అన్నట్లు.
హనుమంతుని ముందు కుప్పి గంతులా?
హస్తకు ఆదిపంట చిత్తకు చిరిపంట.
హంస నడకలు రాకపోయే కాకి నడకలు మరచిపోయె.
హరిశ్చంద్రుని నోట అబద్ధమూ రాదు, నా నోట నిజమూ రాదు.
హాస్యగాణ్ణి తేలు కుట్టినట్టు.

క్ష

క్షణం తీరిక లేదు రూపాయి ఆదాయం లేదు.
క్షేమంగా పోయి లాభంగా రమ్మనట్టు.
క్షేత్రమెరిగి విత్తనం వెయ్యాలి, పాత్ర మెరిగి దానం చెయ్యాలి.

గుమ్మడికాయ పోయేదారి ఎరుగదు, ఆవగింజ పోయే దారి పట్టి చూస్తాడు.
గొడ్డువాడు గొడ్డుకు ఏడిస్తే తోలువాడు తోలుకు ఏడ్చాడు.
గొర్రెపిల్ల ఏడిస్తే తోడేలుకు విచారమా?
గుడ్డి కన్ను మూసినా ఒకటే, తెరిచినా ఒక్కటే.
తిట్టితే చచ్చినవాడూ లేడూ, దీవిస్తే బ్రతికినవాడూ లేదు.
తియ్యగా తియ్యగా రాగము, మూలగగా మూలగగా రోగము.
తుంటిమీద కొట్టితే పళ్ళు రాలినట్లు.
తెగించి దానం చేస్తాను తేరా పిడికెడు అటుకులు అన్నాడుట.
తెలివి తక్కువ, ఆకలి ఎక్కువ.
గుర్రంవలె కుక్కను పెంచి, తానే మొరిగాడుట.
గుర్రానికి గుగ్గిళ్ళు తింటం నేర్పినట్లు.
గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్నాడు.
గుడ్డివాడు ఎరుగునా కుందనపు ఛాయ.

గోవును కోసి చెప్పులు దానం చేసినట్లు.
చచ్చేవాడికి సముద్రం మోకాలిబంటి.
చిలుము వదిలితే ఛిద్రం వదులుతుంది.
చీకటి కొన్నాళ్ళు వెన్నెల కొన్నాళ్ళు.
చెట్టు ఎక్కించి నిచ్చెన తీసినట్లు.
చెప్పులు చిన్నవని కాలు కోసుకుంటామా?
చెరుకు తినటానికి కూలి అడిగినట్లు.
చెరుకు తీపు అని వేళ్ళతో కూడ తింటామా?
దున్నబోతే దూడలలోనూ, మేయబోతే ఆవులలోనూ
దున్నే రోజుల్లో దేశం మీద పోయి, కోసే రోజుల్లో కొడవలి పట్టుకొని వచ్చాడుట.
దూకూ దుకూ అనే వాళ్ళే గాని తోడు దూకేవాళ్ళు ఎవరూ లేరు.
దేవుడు ఇస్తాడు కాని వండీ, వార్చీ, నోట్లో పెడతాడా.
దొంగకు అందరిమీదా అనుమానమే.
దొంగకు తలుపు తీసి దొరను లేపేవాడు.
దొంగకు దొంగబుద్ధి, దొరకు దొర బుద్ధి.
చెరువు నిండితే కప్పలు చేరుతాయి.
జీతం లేని నౌకరు, కోపం లేని దొర.
జీవస్మృతుడు – మృతజీవుడు.
డబ్బుకూ ప్రాణానికి లంకె.
డబ్బు ఇవ్వనివాడు ముందు పడవ ఎక్కినట్లు.
తడికలేని ఇంట్లోకి కుక్క దూరినట్లు.
తడిగుడ్డతో గొంతు కోస్తాడు.
దాసరిపాట్లు పెరుమాళ్లకు ఎరుక.
దాసరివా, జంగమవా, అంటే ముందరి ఊరిని బట్టి అన్నాడుట.
దివిటీ క్రింద దీపం.
దిసె మొలవాడి దగ్గరకు దిగంబరుడు వచ్చి బట్ట అడిగినట్లు.
దుక్కి టెద్దు దేశాంతరం వెళ్ళినట్లు.
దున్నక చల్లితే కొయ్యక పండుతుంది.
దున్నపోతు మీద వాన కురిసినట్లు.
తడిసిగాని గుడిసె కప్పదు.
తన బంగారం కాకపోతే వన్నే లేదు. మెరుపూ లేదు.
తప్పులు చదివేవాడు తండ్రి, ఒప్పులు వెదికేవాడు ఓర్వలేనివాడు.
తప్పులేనివాడు ధరణిలో లేడు.
తలలు బోడులైతే తలపులు బోడులా?
తలాతోక లేని కథ – ముక్కూ ముఖము లేని పిల్ల.

తల్లి చనిపోతే తండ్రి పినతండ్రితో సమానం.
తల్లి దైవము, తండ్రి ధనము.
తల్లినిచూచి పిల్లనూ, పాడిని చూచి బర్రెనూ తీసుకోవాలి.
తల్లిలేని పిల్ల – ఉల్లి లేని కూర.
తాగనేరని పిల్లి బోర్ల పోసుకున్నది.
తాడు చాలకపోతే, నుయ్యి పూడ్చమన్నట్లు.
తాడిచెట్టు ఎక్కేవాడిని ఎందాకా ఎగదొయ్యగలం.
తాతకు దగ్గు నేర్పవలెనా?
తాదిన తవుడు లేదు, వారానికి ఒక పంది పిల్ల కావాలట.
తానుండేది దాలిగుంట, తలచేవి నేలమాళిగలు.
తాను మింగేది, తనను మింగేది చూచుకోవాలి.
తాను తుమ్మి తానే శతాయుస్సు అనుకొన్నట్లు.
తాగబోతే మజ్జిగలేదు, పెరుగుకు చీటీ వ్రాసినట్లు.
తింటే గాని రుచి తెలియదు, దిగితే గాని లోతు తెలియదు.
తేర సొమ్ము, బీర పీచు.
తేలుకు పుట్టి చలిపురుగు అయినట్లు.
చదివేస్తే ఉన్నమతి పోయింది.
చదివేది రామాయణము, పడగొట్టేవి దేవాలయాలు.
చిత్తం శివుని మీద, భక్తి చెప్పుల మీద
దొంగలు తోలుకుపోయిన గొడ్లు ఏరేవు దాటినా ఒక్కటే.
దొంగ వాకిట్లో మంచం వేసుకున్నట్లు.
దొంగిలించబోతే మంగలం దొరికింది.
నట్టేట పుట్టి మునిగినట్లు (పుట్టి =పడవ)
నడమంత్రపు సిరి, నరాల మీద కురుపు.
నవ్వు నాలుగందాల నష్టం.
పోరాని చోట్లకు పోతే రారాని నిందలు రాక మానవు.
ప్రసూతి వైరాగ్యం, పురాణవైరాగ్యం, శ్మశాన వైరాగ్యం.
బట్టతలకూ మోకాలికి ముడివేసినట్లు.
బిడ్డను బావిలో వేసి లోతు చూచినట్లు.
బొంత కుట్టుకున్నవాడు కప్పుకోలేడా?
నవ్వే ఆడదాన్నీ, ఏడ్చే మొగవాణ్నీ నమ్మకూడదు.
నా చేతి మాత్ర వైకుంఠ యాత్ర.
నా ఇంటికి నేనే పెద్దను, పిల్లికి పెట్టరా పంగనామం అన్నట్లు
నిజం చెప్పితే నిష్ఠూరం.
నిప్పూ – నీళ్ళ స్నేహం.
నిప్పు ముట్టకపోతే చెయ్యి కాలదు.

నిలకడలేని వాని మాట నీళ్లమూట
నిల్చోటానికి చోటు దొరికితే, కూర్చోటానికి అప్పుడే దొరుకుతుంది.
చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి.
తేళ్ళలో కొండి – పాముల్లో పడగ.
తోడేలును గొర్రెల కాపలాకు పెట్టినట్లు.
దాగపోయిన చోట దయ్యాలు పట్టుకొన్నట్లు.
దాగబోయి తలారి ఇంట్లో దూరినాడుట.
నీరు నీరు వంకనే పారుతుంది.
నీరు పల్లమెరుగు, నిజం దేవుడెరుగు.
నూటికి పెట్టి కోటికి గొరిగించేవాడు.
నూరు అయ్యేవరకు నన్ను కాపాడితే, నూరు అయిన తరువాత నిన్ను కాపాడుతా అన్నదిట లక్ష్మి.
నూరు కాకులలో ఒక కోకిల ఏమి చేస్తుంది.
నూరు మాటలు ఒక వ్రాతతో, సమానం కావు.
నేతి కుండను నేలమీద పెట్టి, వట్టి కుండను ఉట్టి మీద పెట్టేవాడు.
పక్షి మీద గురిపెట్టి మృగం మీద వేసినట్లు.
పాడు ఊళ్ళో పొగిడే వాళ్ళు లేరు, నాకు నేనే పొగుడుకుంటా నన్నాడుట.
పాముతో చెలిమి, కత్తితో సాము.
పిట్టపోరు పిట్ట పోరు పిల్లి తీర్చినట్లు.
పిల్లికి చెలగాటము ఎలుకకు ప్రాణ సంకటం.
తనకు అని తవ్వెడు తవుడు ఉన్నా, ఆకలి వేళకు ఆరగించవచ్చు.
తన కొంగున ఉన్న రూక, తన కడుపున పుట్టిన బిడ్డ అక్కరకు వస్తారు.
తన చెయ్యి కాలుతుందని సవతి బిడ్డ చేతితో అన్నం కలియబెట్టిందట.
తిమింగలాన్ని పట్టాలంటే చిన్నచేపల్ని ఎరవేయాలి.
మోయగల్గిన బరువునే నెత్తికి ఎత్తుకో.
అంతలో శ్మాపి జీర్యతి (చివరకు శిల కూడా శిధిలమవుతుంది)
అంతస్తాపో, బహిశ్శీతం (లోపలవేడి బయట చల్లన)
అధిక స్యాధికం ఫలం. (ఎక్కువకు ఎక్కువ ఫలితం)
అర్ధస్య పురుషోదాసః (డబ్బుకు మనిషి దాసుడు)
తన తలుపు తీసి పొరిగింటికి పెట్టి రాత్రి అంతా కుక్కలు తోలుతూ కూర్చునట్లు.
తన నీడ తనతోనే ఉంటుంది.
తన బలిమి కన్నా స్థాన బలిమి మిన్న.
పుట్టని బిడ్డకు పేరు పెట్టినట్లు.
పుట్టెడాముదంలో మునిగినా అంటే వరకే అంటుతుంది.
పుణ్యానికి పుట్టెడిస్తే, పిచ్చికుంచమని పోట్లాడినట్లు.

పులి మీసం పట్టుకొని ఉయ్యాల ఊగినట్లు.
పూచిన పూలల్లా కాయలైతే, భూమి పట్టడానికి స్థలము ఉండదు.
పెండ్లి సందట్లో తాళిబొట్టు కట్ట మరచినాడట.
పెడితే తినేవారే గాని, తిడితే పడేవారు లేరు.
పెట్టినవారికి పుట్టినదే సాక్షి.
పెట్టనివారికి పుట్టనిదే నిజం.
పెరటి చెట్టు మందుకు పనికిరాదు.
పెరుగుట విరుగుట కొరకే.
పేరు గంగానమ్మ తాగబోతే నీళ్ళు లేవు.
పొదుగు కోసి పాలు త్రాగినట్లు.
పొరుగింట చూడరా నా పెద్ద చెయ్యి.
పొరుగు పచ్చగా ఉంటే పొయ్యిలో నీళ్ళు పోసుకున్నట్లు.
పోయిన కంటికి మందు వేస్తే ఉన్న కన్ను ఊడిపోయింది.
బ్రతకని బిడ్డ జుట్టు బారెడు.
భక్తి లేని పూజ పత్రి చేటు.
మంచం ఉన్నంతవరకే కాళ్ళు ముడుచుకోవాలి.
మంచివానికి ఒక మాట – మంచి గొడ్డుకు ఒక దెబ్బ.
మంది ఎక్కువైతే మజ్జిగ పలచన.
మనిషికో మాట గొడ్డుకో దెబ్బ.
మాటకు మాట తెగులు నీటికి నాచు తెగులు.
మాటలు కోటలు దాటుతున్నాయి, కాలు గడపదాటదు.
రోట్లో తలకాయ పెట్టి రోకటి పోటుకు భయపడినట్లు.
లంకలో పుట్టినవారెల్లా రాక్షసులే.
లోభిసొమ్ము దొంగల పాలు.
వండలేని అమ్మకు మెప్పులు మెండు తేలేని అయ్యకు తిండిమెండు.
వచ్చినవాడు చచ్చినా పోదు.
వచ్చీరాని మాటలు రుచి, ఊరీ ఊరని ఊరగాయ రుచి.
వచ్చేకాలం కన్నా పోయిన కాలమే మేలు.
వడ్డించేవాడు మనవాడు అయితే కడబంతిని కూర్చున్నా ఒక్కటే.
విత్తనం ఒకటివేస్తే మొక్క ఒకటి మొలుస్తుందా?
విత్తం కొద్దీ విభం, విద్య కొద్దీ వినయం.
వినయం లోకవశ్యం, విద్య రాజవశ్యం.
విన్నవీ అన్నీ విశ్వసించవద్దు. విశ్వసించినవన్నీ వెలియబుచ్చవద్దు.
విస్సన్న చెప్పింది వేదం.
వెనుకకు వస్తే తన్ను, ముందుకు వస్తే పోటు.
వెన్న దగ్గర ఉంచుకుని నేతికి వెతికినట్లు.

మూర్ఖుని ప్రేమకంటే, స్నేహితుని కోపం మంచిది.
శుభారంభమే సుఖాంతం అవుతుంది.
మంచి ఆచరణయే గొప్ప ధర్మోపన్యాసం.
గొప్ప సంపద కన్నా గొప్ప పేరు మిన్న.
వెన్నలో వెంట్రుక తీసినట్లు.
వెయ్యి ఆవులు గలవానికి, ఒక్కటి వట్టిపోతేనేమి.
వెయ్యి పుట్లవడ్లకు ఒక్క చిలకపురుగు చాలు.
వెయ్యివరహాలు పెట్టి ఏనుగును కొనుక్కొని, అరవీసం అంకుశానికి వెనకాడినట్లు.
వెర్రివాడి చేతిరాయి.
వెల్లికిలా పడుకొని ఉమ్మివేస్తే తమ ముఖం మీద పడుతుంది.
వెళ్లి పొమ్మంటే చూరుపట్టుకొని వ్రేలాడినట్లు.
వేడి నీళ్ళకు ఓర్వలేనమ్మ సహగమనం చేస్తానన్నదట.
శుష్కప్రియాలు, శూన్యహస్తాలు.
సంతోషం సగం బలం.
స్వకార్య దురంధరుడు, స్వామి కార్యవంచకుడు.
స్వతంత్రం స్వర్గలోకం, పరతంత్రం ప్రాణసంకటం.
హాస్యగాడిని తేలు కుట్టినట్లు.
సంజాయిషీ చెప్పకుండా ఉండటం కన్నా ఏదో ఒకటి చెప్పటం మంచిది.
ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు.
బిక్షగాడు దివాలా తీయడు.
చేతిలో ఉన్న ఒక పక్షి–పొదలో ఉన్న రెండు పక్షులతో సమానము.
చేతులు కాలిన పిల్లకు నిప్పు అంటే భయం.
సంతోషంతో కూడిన చూపు వంటకాన్ని విందు చేస్తుంది.
సంతోషంగా ఉండే భార్యే జీవితంలో ఆనందం.
స్పష్టమైన మనస్సాక్షే ఇనుప కవచం.
నీటిలో మునిగిపోయేవాడు గడ్డిపోచను కూడా ఆధారం చేసుకోవాలనుకుంటాడు.
తప్పు ఒప్పుకుంటే సగం బాధ తీరినట్లే.
మూర్ఖుని దగ్గర డబ్బు నిలవదు.
తెలివిలేనివాడు కూడా ఒక్కొక్కసారి తెలివికలవానికి సలహా ఇవ్వగలడు.
కష్టాలలో ఆదుకొనేవాడే నిజమైన స్నేహితుడు.
నిజమైన స్నేహితుని పొందటం చాలా కష్టం. పోగొట్టుకోవటం చాలా సులభం.
మంచిపేరు సంపాదించటం చాల కష్టం. పోగొట్టుకోవటం చాలా సులభం.
గొప్ప నగరమే జీవితాన్ని చదివే పాఠశాల.
డబ్బును నిలుపుకోవటం కన్నా, సంపాదించటం తేలిక.
కట్టటం కన్న పడగొట్టటం తేలిక.
రోమ్‌లో ఉంటూ, పోప్‌తో పోట్లాడటం మూర్ఖత్వం.

ఎక్కువగా మాట్లాడేవాళ్ళు తక్కువగా పనిచేస్తారు.
అలవాటు రెండో ప్రకృతి.
ఏమీ లేనిదానికంటే ఎంతో కొంత మేలు.
ఆకలితో ఉన్నవాడికి కోపం ఎక్కువ.
అతి సరసము విరసము కొరకే.
కారుతున్న పీపా తొందరగా ఖాళీ అవుతుంది.
అబద్ధానికి కాళ్ళు లేవు.
అవసరానికి ఇచ్చింది అల్పమైనా గొప్ప బహుమానానికన్నా గొప్పదే.
అల్పజ్ఞానం ప్రమాదకరం.
చచ్చిన సింహానికన్నా బ్రతికి ఉన్న గాడిద గొప్పది.
అప్పులో పడినవాడు వలలో పడినవాడు ఒక్కటే.
గుర్రాన్ని నీటిదగ్గరకు తీసుకొని పోగలం కాని నీళ్ళు త్రాగించలేము.
సాహసవంతునికి మాటలతో పనిలేదు.
మాటలపసేగాని, చేతలపసలేనివాడు కలుపు మొక్కలతో కూడిన తోటవంటివాడు.
మతం లేని మనిషి – కళ్ళెం లేని గుర్రం.
మనిషికి అతని ఇల్లే కోట.
మూసుకున్న నోరు ఈగల్ని పట్టలేదు.
తృప్తి పొందిన మనస్సే ఆవిచ్ఛిన్నమైన విందు వంటిది.
పిరికివాడు ఎన్నోసార్లు చస్తాడు. ధైర్యవంతుడు ఒక్కసారే చస్తాడు.
పగిలిన గంట సరిగా మ్రోగదు.
దాచుకున్న పైసా–సంపాదించిన పైసాతో సమానం.
ప్రతి వస్తువూ నిర్దేశించిన చోటులో వుండాలి.
నెరవేర్చని వాగ్దానం – కారణం లేని శత్రుత్వం.
నిలకడ లేని వారు ఏదీ సాధించలేరు.
యజమాని లేనప్పుడే సేవకుని బుద్ధి బయటపడేది.
విజయానికి దగ్గర మార్గాలు లేవు.
ఒక చిన్న రంధ్రం, ఒక పెద్ద ఓడను ముంచుతుంది.
ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనస్సు.
సకాలంలో తీసుకున్న జాగ్రత్త ఎంతో మంచిది.
ఒక పని ప్రారంభిస్తే సగం పూర్తయినట్లే.
పండును బట్టే చెట్టుకు గుర్తింపు.
బంగారు గ్రుడ్లు పెట్టే బాతును చంపకూడదు.
ఒక దెబ్బతో రెండు పక్షులను కొట్టాలి.
మంచిమాటలకు ఏమీ ఖర్చుకాదు. కాని ఎంతో ప్రయోజనం ఉంటుంది.
నీవు ఆర్పలేని నిప్పును అంటించకు.
దయ దయను కోరుతుంది.

విజ్ఞానమే శక్తి.
ఇంట్లో ఈగ పులి, బయట పెద్దపులి.
చట్టాలను చేసేవారే వాటిని అతిక్రమించకూడదు.
సోమరిపోతులకే కష్టాలెక్కువ.
తెలివిగలవాడు అవసరమైతే అప్పుడప్పుడేనా తన మనస్సు మార్చుకుంటాడు. మూర్ఖుడు తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అంటాడు.
ఏదైనా మొదట చూచినప్పుడే ఆశ్చర్యం కల్గిస్తుంది. తరువాత అదే మామూలు అవుతుంది.
మనిషికి ఒక్కమాట చాలు.
మనుషులు దూరాలైతే మనసులు దగ్గరౌతాయి.
నీతులు చెప్పటం కన్నా ఆచరించి చూపటమే గొప్ప.
వివేకానికి అనుభవం తల్లివంటిది.
అనుభవమే బోధిస్తుంది.
అతి ఎప్పుడూ పనికిరాదు.
నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే వుంటుంది.
విఫలతలే విజయానికి సోపానాలు.
విఫలతే విజయాన్ని బోధిస్తుంది.
కొంచెం ధైర్యం లేకపోవటం వల్ల ప్రపంచంలో ఎంతో ప్రజ్ఞ వృధా అవుతుంది.
అన్నీ తప్పులే అనుకునే వాడికి తప్పుచూపేవాడే అవసరం లేదు.
జేబులు బరువుగా ఉంటే గుండె తేలికగా ఉంటుంది.
డబ్బు సంపాదించటం కన్నా దాచుకోవటం కష్టం.
చనువే అలక్ష్యాన్ని పెంచుతుంది.
కోపంః పాపస్య కారణం. (కోపం పాపానికి కారణం)
గతజల సేతు బంధనం (నీరు పోయిన తరువాత కట్ట కట్టినట్లు)
జన వాక్యంతు కర్తవ్యం (జన వాక్యమే కర్తవ్యం)
ధైర్యం సర్వత్ర సాధకం (ధైర్యం అన్నిటినీ సాధిస్తుంది)
బ్రతుకూ – బ్రతుకనివ్వు.
ప్రేమ తగ్గినప్పుడు, తప్పులు పెరుగుతాయి.
పొలాల (కంచెల)కు కళ్ళుంటాయి.
అడవుల (గోడల)కు చెవులుంటాయి.
అందమైన ఈకలు అందమైన పక్షులకే ఉంటాయి.
(మల్లె చెట్టుకు మల్లెపూలు పూస్తాయి)
నిప్పు మంచి సేవకురాలు, దుష్ట యజమానురాలు.
ముందు వచ్చినవారికి ముందు.
మొదట ప్రాకాలి. తరువాత నడవాలి.
పొగడ్త స్నేహితుల్ని తెస్తుంది. నిజం శత్రువుల్ని తెస్తుంది.

మూర్ఖత్వమే అన్నిరోగాలలో నయం కాని రోగం.
నది వెంటే పో సముద్రం నీకు కనబడుతుంది.
సంపదకు పరిశ్రమ కుడిచెయ్యి, పొదుపు ఎడమచెయ్యి.
కృతజ్ఞత గర్వానికి కుమార్తె.
ఎప్పుడూ పడనిదే మంచి గుర్రం.
ఎప్పుడూ విసుగుకోనిదే మంచి భార్య.
మంచి చేయటానికి మంచి ముహూర్తం అక్కరలేదు.
తొందరకు పోతే వృధా అవుతుంది.
తొందరతో ఎక్కేవాళ్ళే తొందరగా పడతారు.
అత్యల్పంగా కోరికలున్నవాడే అంత్యంత ధనవంతుడు.
ఎంత తక్కువ మాట్లాడేవాడే అంత ఎక్కువ తెలిసినవాడు.
ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.
మేకు లేక గుర్రం నాడా పోయింది. గుర్రం నాడా లేక గుర్రం పోయింది. గుర్రం లేక రౌతే పోయాడు.
తెలివితక్కువవాడికి తాడు ఇస్తే చాలు. వాడే ఉరివేసుకుంటాడు.
తను తిని ఇతరులను పెట్టే వారికే దేవుడు సంపద ఇస్తాడు.
అందరికీ సలహా ఇవ్వు. కానీ ఎవరికీ హామీ ఇవ్వకు.
అడిగేదాకా ఉప్పుగానీ, సలహాగానీ ఇవ్వకు.
ఎవరికి ఇవ్వవలసింది వారికే ఇవ్వు.
దయ్యానికి పెట్టేది దయ్యానికి పెట్టు.
మెరిసేదంతా బంగారం కాదు.
ఆటలు అసలే లేక ఎప్పుడూ చదువే అయితే పిల్లలు మందకొడిగా తయారవుతారు.
ప్రేమలో, యుద్ధంలో అన్ని మార్గాలు న్యాయమైనవే.
అతని వలలో చిక్కిన వన్నీ చేపలే.
సుఖాంతమైనవన్నీ మంచివే.
గ్రుడ్డివారి రాజ్యంలో ఒంటి కంటివాడే రాజు.
రోజూ ఒక యాపిల్ పండు తింటే డాక్టరుతో పని వుండదు.
ఖాళీ సంచి నిటారుగా నిల్చోలేదు.
పనిలేనివాడి మనస్సు రాక్షసుని కర్మాగారం.
ప్రతీకారం తీర్చుకున్న దెబ్బకన్నా, క్షమించి వదలివేసిన దెబ్బే మిన్న.
బండెడు తెలివితేటలుకన్నా పిడికెడు విచక్షణ మిన్న.
రూపం చూసి నమ్మకూడదు. రూపాలు మోసగిస్తాయి.
తింటుంటేనే ఆకలి పెంపొందుతుంది.
ఏ పంట వేస్తే , ఆ పంటే పండుతుంది.
ఎక్కువగా అడిగితే తక్కువగానైనా దక్కుతుంది.
చెడును దూరంగా ఉంచు, అది నీకు దూరంగా ఉంటుంది.

మొరిగే కుక్కలు కరవవు.
ఉదారంగా ఉండటానికి ముందు న్యాయంగా ప్రవర్తించు.
ఇతరుల తప్పులను నీవు క్షమించవచ్చు కాని నీ తప్పులను నీవు క్షమించకూడదు.
పోట్లాడటానికి ముందుండకు. దానిని ముగించడానికి వెనుక ఉండకు.
చెడు సావాసం కన్నా ఒంటరిగా ఉండటమే ఉత్తమము.
తెలివిగా ఉండటం కన్నా సంతోషంగా ఉండటం ఉత్తమం.
వైద్యునికి పెట్టే కన్నా వంటవానికి పెట్టడం మంచిది.
మానిపోయిన పుండును మళ్ళీ రేపినట్లు.
మితం తప్పితే అమృతమైనా విషమే.
మొదటికే మోసం, లాభానికి గుద్దులాట.
యదార్థానికి ఏడు చుట్లు అక్కర్లేదు.
రామాయణమంతా విని రాముడికి సీత ఏమి అవుతుందన్నట్లు.
రూకలేని వాడు పోకకు కొరగాడు.
మొరగని కుక్కతో, నిశ్చలంగా ఉన్న నీటితో జాగ్రత్తగా ఉండాలి.
ఒరే రకం పక్షులు ఒకే చోటుకు చేరతాయి.
నీటికన్నా రక్తం చిక్కన.
పుస్తకాలూ, స్నేహితులూ తక్కువగా ఉండాలి. ఉత్తమంగా ఉండాలి.
అరువు తెచ్చుకున్న దుస్తులు సరిగ్గా సరిపోవు.
ఎవరి భవిష్యత్తుకు వారే నిర్మాతలు.
ప్రతి ప్రశ్నకు ఒక సమాధానం ఉంటుంది.
వంకలు పెట్టటానికి అందరూ ముందే, అంతకన్నా బాగా చేసేది ఎవరో కొందరే.
చెప్పు ఎక్కడ కరుస్తుందో అందరికీ తెలుసు.
తను మోసేదే ఎక్కువ బరువని అందరూ అనుకుంటారు.
వేచి ఉండే వాడికే అన్నీ వస్తాయి.
సంగ్రహత్వమే సర్వశ్రేష్ఠము.
ఇతరుల తప్పులనుండి తెలివిగలవారు తమ తప్పులను సరిచేసుకుంటారు (గుణపాఠం నేర్చుకుంటారు)
రాజుగారి భార్య అనుమానానికి అతీతంగా ఉండాలి.
ఎలుగుబంటి చర్మం అమ్ముకోవాలనుకొనే ముందు దానిని పట్టుకో.
దానం ఇంటి దగ్గరే మొదలవుతుంది కాని అక్కడే ఆగిపోకూడదు.
చక్కగా ప్రారంభిస్తే సగం పని పూర్తయినట్లే.
అందరికీ చెందినది – ఎవరికీ చెందనిదే
నయం చేయలేనిదానిని భరించక తప్పదు.
ఖరీదు లేని దానికి విలువే ఉండదు.
పిల్లలు మనం పెంచినట్లే పెరుగుతారు.
క్రిస్టమస్ వస్తుంది కాని సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే.

ఇతరుల తప్పులనుండి వివేకం తెచ్చుకో.
చదువు తెలివికలవాడిని ఇంకా తెలివిగా చేస్తుంది. మూర్ఖుడిని ఇంకా మూర్ఖుణ్ణి చేస్తుంది.
నీవు పోగొట్టుకోవటానికి ఇష్టపడిందే అప్పుపెట్టు.
గడిచిపోయింది గడిచిపోయిందే (గతం గతః)
దాటి వచ్చిన వంతెనను తిట్టకు.
రాబోయే సంఘటనల నీడలు ముందే కనబడతాయి.
పోలికలు ద్వేషాన్ని పుట్టిస్తాయి.
నమ్మకమనేది ఆలస్యంగా పెరిగే చెట్టువంటిది.
కిరీటం ధరించే తల మీదే అసౌకర్యం ఉంటుంది.
ఐకమత్యమే మహాబలం.
గోడకు చెవులుంటాయి.
దుబారా లేమిని కల్గిస్తుంది.
స్నేహితులు లేకుండా మనం బ్రతకవచ్చు కాని పొరుగువాళ్ళు లేకుండా బ్రతకలేము.
వివాహబంధం ముట్టడింపబడిన కోట వంటిది. లోపలున్నవాళ్ళు బయటపడటానికి చూస్తారు. బయట ఉన్నవాళ్ళు లోపలికి పోవటానికి చూస్తారు.
ఊయలలో నేర్చుకున్నది సమాధిదాక ఉంటుంది.
ఒకరికి ఆహారం - ఇంకొకరికి విషం.
కన్ను మెచ్చని దానిని హృదయము కోరదు.
క్రిందపడే వాడిని ప్రతివారు క్రిందకి నెట్టేవారే.
రోములో ఉన్నప్పుడు రోమనులు చేసినట్లు చేయాలి.
దరిద్రం తలుపు తట్టినపుడు - ప్రేమ కిటికీలో గుండా పారిపోయింది.
వంచకులు పోట్లాడుకుంటే నిజాయితీపరులు బయటపడతారు.
పిల్లి దూరంగా పోతే - ఎలుకలు ఆడుకుంటాయి.
మద్యంలోపల పడితే, తెలివి బయటికి పోతుంది.
నీ పొరుగువాడి ఇల్లు తగలబడుతుంటే, నీ ఇంటిని గూర్చి నీవు జాగ్రత్తపడాలి.
ఏమి చేయాలో తెలియనప్పుడు వేచియుండు.
అజ్ఞానమే పరమానందం అయినచోట, తెలివిగా ఉండాలనుకోవటమే మూర్ఖత్వం అవుతుంది.
పొగ ఎక్కడ వస్తుందో నిప్పు అక్కడే ఉంటుంది.
మౌనమర్ధాంగీకారః (మౌనం అర్ధాంగీకారం)
యత్ర ధూమస్తత్ర వహ్నిః
(పొగ ఉన్నచోట నిప్పు ఉంటుంది, ఎక్కడ పొగ ఉన్నదో అక్కడ నిప్పు ఉంటుంది)
యధాపిత తధా పుత్రః (తండ్రిని బట్టి కొడుకు)
యధా బీజం తథాంకురః (విత్తనాన్ని బట్టి మొలక)
యధార్థవాదీ లోక విరోధీ (నిజం చెప్పినవాడూ లోకానికి విరోధి)

యాదృశః పురుషస్యాత్మా. తాదృశం సంప్రభాషతే (మనిషి ఆత్మను బట్టి మాట ఉంటుంది)
యాదృశీ మాతా తాదృశీ పుత్రీ (తల్లిని బట్టి కూతురు)
దిగితేగాని లోతు తెలియదు, ప్రయత్నించక ఏమీ తెలియదు.
ముసలివాళ్ళు మూర్ఖులని కుర్రవాళ్ళు అనుకుంటారు. కుర్రవాళ్ళు మూర్ఖులవుతారని ముసలివాళ్లకు తెలుసు. కుర్రవాళ్ళూ, ముసలివాళ్ళూ ఎప్పుడూ ఏకీభవించరు.
మనసుంటే మార్గం ఉంటుంది.
తప్పులు చూచేవాళ్ళకు అన్ని తప్పులే కనబడతాయికాని ఇంకేమి కనపడవు.
ఆలోచించి మాట్లాడు, కాని ఆలోచించేదంతా మాట్లాడకు.
ఏమీ చేయనివాళ్ళే ఎక్కువగా అరుస్తుంటారు.
గాజు ఇళ్ళలో ఉండేవాళ్ళు రాళ్ళు వేయకూడదు.
ఎవరైతే తమకాలాన్ని సద్వినియోగపర్చుకుంటారో వారికి సమయం మిగలదు.
కాలమూ, పోటుపాట్లు ఎవరికోసం ఆగవు.
ప్రాణం అంటే ఆశ ఉంటుంది.
నువ్వు కూర్చున్న కొమ్మను నువ్వే నరుక్కోకూడదు.
చచ్చినవారు కథలు చెప్పలేరు.
ఆలస్యం అమృతం విషం.
వజ్రం వజ్రాన్ని ఛేధిస్తుంది.
చాలా ఎక్కువకన్నా తగినంతే మంచిది.
ప్రతి గాడిద తనకూత వింటానికి ఇష్టపడుతుంది.
విచక్షణే పరాక్రమంలో ప్రధాన భాగం.
దూరపు కొండలు నునుపు.
నీకు ఇతరులు చేసినట్లు, నీవు ఇతరులకు చెయ్యి.
కోడి పొదగకముందే కోడిపిల్లల్ని లెక్కించకు.
నీ ముఖం మీద కోపంతో నీ ముక్కు కోసుకోకు.
బహుమతిగా ఇచ్చిన గుర్రానికి లోపాలు ఎంచకు.
నీ గ్రుడ్లు అన్నీ ఒకే బుట్టలో పెట్టకు.
బుద్ధిగా పోతున్న గుర్రాన్ని కాలితో తన్నకు.
నీరు తోడుతుంటే బావులు ఎండిపోవు.
చూడకుండా ఏదీ త్రాగకు. చదవకుండా దేనిమీద సంతకం చేయకు.
బ్రతకటానికి తిను, తింటానికే బ్రతకకు.
ఉద్యోగం సంతోషాన్ని తెస్తుంది.
ఖాళీ కుండలే ఎక్కువ శబ్దాన్ని చేస్తాయి.
ప్రతి చిన్నదీ ఉపయోగపడుతుంది.
ప్రతి మనిషీ తనకోసమే, దేవుడు మనందరి కోసం.

నీకు చాడీలు చెప్పేవాడు – నీ గురించీ చాడీలు చెప్తాడు.
ఎక్కువగా తెలిసినవాళ్ళు తక్కువగా మాట్లాడుతారు.
ఖర్చు పెట్టవలసినదానికంటే అతిగా ఖర్చుపెట్టేవారికి నిజంగా ఖర్చుపెట్టవలసినప్పుడు ఏమీ మిగలదు.
మర్యాదకు ఖర్చేమీకాదు.
ఎంత తొందరకుపోతే అంతనష్టం జరుగుతుంది.
గొప్పవారందరూ ఒకే విధంగా ఆలోచిస్తారు.
ఎంత లాభాలకు అంత సాహసాలు.
అందరికన్నా చివరగా నవ్వినవాడే అందరికన్నా బాగా నవ్వినవాడు.
ప్రతి మబ్బుకూ ఒక మెరుపు ఉంటుంది.
ప్రతి కుక్కకు ఒక రోజు వస్తుంది.
పెరుగుట విరుగుట కొరకే (ప్రతిపోటుకూ ఒక పాటు ఉంటుంది.)
శ్రద్ధగా పాటుపడటమే గొప్ప బోధకుడు.
అతడు వేటకుక్కలతో పరిగెత్తుతాడు. కుందేళ్ళతో వేటాడతాడు.
కొండమీదకు ఎవరు ముందువెళ్తే, వారు తమ ఇష్టం వచ్చిన చోట కూర్చోవచ్చు.
మాటలు కన్నా చేతలు గొప్ప.
కష్టాలే శీలానికి గీటురాళ్ళు.
సలహా అత్యవసరమైనప్పుడే అరుదుగా పాటించబడుతుంది.
మధ్యాహ్న భోజనం తరువాత కూర్చో, రాత్రి భోజనం తరువాత కాసేపు నడువు.
తుఫాను తరువాత ప్రశాంతత నెలకొంటుంది.
వృద్ధులు ఆలోచిస్తారు యువకులు తెగిస్తారు.
దురాశ దుఃఖం చేటు.
మోసే గుర్రం మీదనే బరువులు వేస్తారు.
అప్పుపెడితే స్నేహితుడ్ని పోగొట్టుకున్నట్లే.
అప్పుకుపోతే, దుఃఖాన్ని కొని తెచ్చుకున్నట్లే.
తక్కువగా తెలుసుకున్నవాడు తరువాత బాధపడతాడు.
ప్రేమ పస్తుండటం వల్ల చావదు, అజీర్తివల్ల చూస్తుంది. (ప్రేమ ఎడబాటు కల్గితే పోదు. అతి అయితే పోతుంది)
ప్రతి ఒప్పందమూ స్పష్టంగా తేటతెల్లంగా ఉండేటట్లు చూడు, తరువాత ఎవరికీ పోట్లాటలు రావు.
ఎండ ఉన్నప్పుడే గడ్డిని ఎండపెట్టుకో. (దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకో)
అసలు ఏమీ తెలియనివాడికి అనుమానాలేరావు.
బాదం పప్పుకావాలంటే బాదంకాయ పగులకొట్టాల్సిందే.
దైవప్రార్థన చేయనివాడు వృద్ధి పొందలేడు.

రెండు కుందేళ్ళ వెంటపడేవాడు దేనినీ పట్టుకోలేడు.
చరిత్ర పునరావృత్తం అవుతుంది.
గాలి ఉన్నప్పుడే తెరచాప ఎత్తాలి. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి.
నిజాయితీగా ఉండటమే ఉత్తమమైన పద్ధతి.
మనం పోగొట్టుకొనే వాటిలో చిట్టచివరిది ఆశ మాత్రమే.
మానవ హృదయంలో ఆశ శాశ్వతంగా ఉంటుంది.
గర్వంకన్నా వినయమే ప్రయోజనకరం.
ఆకలి రాతిగోడలను కూడ పగులగొట్టుతుంది.
ఆకలే అన్నిటికన్నా రుచికరమైనది.
ఎవరైనా నన్ను ఒకసారి మోసం చేస్తే అది వాడికి సిగ్గుచేటు, రెండోసారి మోసం చేస్తే అది నాకు సిగ్గు చేటు.
గ్రుడ్డివాడికి గ్రుడ్డివాడు త్రోవచూపితే ఇద్దరూ కలిసి గోతిలో పడతారు.
తెలివితక్కువ వాళ్ళు మార్కెట్టుకు వెళ్ళకపోతే, పాడు వస్తువులు అమ్ముడుపోవు.
ఒలికిపోయిన పాలకోసం ఏడవటం దండగ.
పోట్లాటకు కనీసం ఇద్దరుకావాలి (రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు)
అన్నిట్లో వ్రేలు పెడతాడు. ఏ ఒక్కటీ పూర్తిగారాదు.
పరిగెత్తడానికి ముందు నడవటం నేర్చుకో.
పడిన మనిషిని కొట్టకు.
ఇవ్వాళ చేయగల్గిన పనిని రేపటికి వాయిదా వేయకు.
నేర్చుకోవటానికి వయస్సు మీరింది అనుకోకు, మారటానికి ఆలస్యం అయిందని ఆగకు.
కష్టం నిన్ను కష్టపెట్టేదాకా, కష్టాన్ని నువ్వు కష్టపెట్టకు.
కష్టాలు లేకుండా లాభాలు రావు.
తండ్రివలె కొడుకు, తల్లివలె కూతురు ఉంటారు.
చిన్నగొడ్డలి దెబ్బలే పెద్ద చెట్లను పడగొట్టుతాయి.
అల్ప విద్యో మహాగర్వం(చదువు తక్కువ గర్వం ఎక్కువ)
ఆత్మవన్మన్యతే జగత్
ప్రపంచమంతా తనవలె ఉన్నదని ప్రతివారు అనుకుంటారు.
ఉద్యోగః పురుషలక్షణం. (ఉద్యోగం పురుష లక్షణం)
కష్టేఫలే (కష్టానికి తగిన ఫలితం ఉంటుంది.)
కాలః క్రీడతి గచ్ఛత్యాయుః (కాలం క్రీడిస్తుంది, ఆయుస్సు తరుగుతుంది)
ప్రేమ గ్రుడ్డిది.
చెడ్డ బేరంలో కూడ లాభం తీయి.
మనిషి ఒకటి తలిస్తే, దైవం ఒకటి తలుస్తుంది.

మంచి ప్రవర్తనే మనిషిని తయారు చేస్తుంది.
అప్పుచేయటానికి ఇష్టపడేవాడు తీర్చడానికి ఇష్టపడడు.
నిచ్చెన ఎక్కాలనుకున్నవాడు క్రిందనుండే మొదలుపెట్టాలి.
ఎక్కువగా వినాలి, తక్కువగా మాట్లాడాలి.
తప్పులెన్నటానికి అందరూ పెద్దలే.... చక్కచేయటం మాత్రం ఎవరికీ చేతకాదు.
తలా ఒక చేయివేస్తే పని తొందరగా పూర్తవుతుంది.
గడ్డి పోచలన్నీ ఒక్కటైతే ఏనుగును బంధిస్తాయి.
వివాహాలు స్వర్గంలో నిర్ణయించబడతాయి.
ఆత్రంగా పెళ్ళిచేసుకుంటే, తీరిగ్గా ఏడవాల్సి ఉంటుంది.
మగవాళ్ళ వయస్సు వాళ్ళు అనుకోవటంలో ఉంటుంది.
ఆడవాళ్ళ వయస్సు వాళ్ళు కనబడటంలో ఉంటుంది.
బలం ఉన్నవాడిదే రాజ్యం.
పనిలో ఉన్నమనస్సే సంతోషంతో కూడిన మనస్సు.
విద్యావాన్ ధనవాన్ భవేత్ (విద్యావంతుడు ధనవంతుడవుతాడు)
విధి విహితం బుద్ధిరనుసరతి (విధిని బట్టి బుద్ధి ఉంటుంది)
విభూషణం మౌనమపండితానాం (పండితులు కానివారికి మౌనమే భూషణం)
సాహసాద్భజతే లక్ష్మీ (సాహసంతో సంపదను సాధించవచ్చు)
ఐశ్వర్యానికి అంతం లేదు, దారిద్ర్యానికి మొదలూ లేదూ.
ఐసా పయిసా.
కష్టాలు ఒంటరిగా రావు.
డబ్బు మంచిసేవకుడు, చెడ్డ యజమాని.
రోగమేమిటో తెలుసుకోవటమే సగం చికిత్స.
పక్షిని భయపెట్టటం, పక్షిని పట్టుకొనేందుకు మంచి పద్ధతికాదు.
కందిరీగల తుట్టెను కదిలించినట్లు.
వంటవాళ్ళు ఎక్కువైతే వంటకం చెడిపోతుంది.
నిజమైన ప్రేమ ఎప్పుడూ పాత పడదు.
ఇతరులను నమ్ము –కాని అతిగా నమ్మకు.
డబ్బుంటే కొండమీద కోతైనా దిగి వస్తుంది.
అంతా హడావుడే కాని పని జరగదు.
ప్రకృతి శూన్యాన్ని సహించదు.
అవసరం చట్టాన్ని చూడదు.
అవసరమే అన్ని ఆవిష్కరణలకు మూలం.
అప్పుతేకూడదు. అప్పు పెట్టకూడదు.
పిచ్చివాళ్ళైనా, తెలివికలవాళ్ళైనా పరికరాలు లేకపోతే పనిచేయలేరు.

ముల్లు లేకుండా గులాబి పువ్వు ఉండదు.
వంతెన వచ్చినప్పుడే దానిని దాటాలి.
అక్కరలేని మనిషే ఉండదు.
శత్రువు లేని మనిషే ఉండదు.
లేనివార్తలే మంచి వార్తలు.
నిప్పు లేనిదే పొగరాదు.
మౌనం కన్నా వివేకం లేదు.
చూడని వాడికంటే గ్రుడ్డివాడు లేడు. వినని వానికంటే చెవిటివాడు లేడు.
కృతనిశ్చయం ఉన్నవానికి అసాధ్యమైనది ఏదీలేదు.
విజయానికన్నా విజయవంతమయ్యేది ఏదీలేదు.
ప్రయత్నం లేకపోతే, విజయం లేదు.
ఏమీ లేకుండా ఏమీ రాదు.
గడ్డి పోచలు నిలుచుంటే మర్రిచెట్టు పడిపోవచ్చు.
పరిశీలనే మంచి గురువు.
కీడుతో పాటు అనేక కీడులు వస్తాయి.
రెండు కష్టాలలో తక్కువదాన్ని ఎంచుకో.
ముసలితనానికన్నా బరువైనది ఏమీలేదు.
ముసలి పక్షులను పొట్టుతో పట్టుకోలేం.
పాతగాయాలు త్వరగా మానవు.
దూరపు ప్రయాణంలో గడ్డిపోచ కూడా బరువే.
కొంచెంతో బ్రతకవచ్చు, ఏమీలేకపోతే అసలు బ్రతకలేము.
ఎవరైనా చచ్చేది ఒక్కసారే.
ఒక మూర్ఖుడు చాల మంది మూర్ఖులను తయారుచేస్తాడు.
ఒక్క పూవుతో దండకాదు.
ఒకరికి ఆహారమైంది రెండో వారికి విషం కావచ్చు.
పడటం తేలిక – పైకి లేవడం కష్టం.
ఒక నేడు రెండు రేపులతో సమానం.
అప్పు నుండి బయట పడితే, ప్రమాదం నుండి బయటపడినంత.
దృష్టి నుండి తొలగింది, మనస్సునుండీ తొలగుతుంది.
పెనం మీద నుండి నిప్పులో పడ్డట్లు.
ఓర్చుకోవటమే అన్ని గాయాలకు మందు.
కత్తి కంటే కలం గొప్పది.
పట్టుదలే అన్ని సుగుణాలకు మూలము.
వినయమే మానవత్వానికి కమలం.

ధర్మ సూత్రాలను వల్లించటం కన్నా ఆచరించి చూపటం ఉత్తమం.
అభ్యాసం పరిపూర్ణతను సిద్ధింపజేస్తుంది.
గర్వం – బీదరికం చెడ్డవి. కాని అవి రెండూ కలిసే ఉంటాయి.
నహి సర్వస్సర్వం జానాతి. (అన్నీ తెలిసిన వారు ఎవరూ లేరు)
నహి సుఖం దుఃఖైర్వినా లభ్యతే (దుఃఖం లేకుండా సుఖం రాదు)
నీచోవదతి న కురుతే నవదతి కురుతే సజ్జనః
(అల్పుడు చేస్తానంటాడు కాని చెయ్యడు, సజ్జనుడుచేస్తానని చెప్పడు కాని చేస్తాడు)
పతితఃపర్వతోలఘః (పడిన పర్వతం తేలిక)
భూతే పశ్యంతి బర్బరాః (మూర్ఖులు గతం నుండి నేర్చుకుంటారు)
కాల విలంబనమే కాలానికి దొంగ.
సమయపాలనే వ్యాపారానికి ఆత్మ.
డబ్బుని నమ్మకు కాని డబ్బుని నమ్మకమైన చోట పెట్టు.
ఆశను చంపుకోకు, ఆశ చస్తే అన్నీ చస్తాయి.
వయస్సులో అశ్రద్ధగా ఉన్నవారు ముసలితనంలో కష్టపడతారు.
రోము నగరం ఒక్కరోజులో నిర్మింపబడలేదు.
నీ కామక్రోధాదులను అదుపులో ఉంచుకో లేకపోతే అవి నిన్ను అదుపులో ఉంచుకుంటాయి.
పుకారే గొప్ప ప్రయాణీకురాలు. (పుకార్లు త్వరగా వ్యాపిస్తాయి)
దుఃఖము, సంతోషము ఒకదాని తరువాత ఒకటి వస్తాయి.
బాగుగా చెప్పటం మంచిదే కాని బాగుగా చేయటం అంతకన్నా మంచిది.
చెప్పటం వేరు చేయటం వేరు.
నా వీపు నువ్వు గోకు, నీ వీపు నేను గోకుతా.
చూడటమే నమ్మటం.
స్వయం సహాయమే అన్నిటికన్నా గొప్పసాయం.
దొంగను పట్టుకోవటానికి దొంగనే పెట్టు.
అబద్ధాలకోరును నాకు చూపిస్తే, దొంగను నీకు చూపిస్తా.
మౌనం అర్ధాంగీకారం (మౌనంగా ఉంటే అంగీకరించినట్లే)
మునుగు లేదా ఈదు.
ఆరు అన్నా, అరడజను అన్నా ఒక్కటే.
బలం కన్నా నేర్పు గొప్పది.
బద్ధకం ఉన్నవాడికి అన్నీ కష్టమే, శ్రమించేవాడికి అన్నీ సులభమే.
నిదానమే కాని నిస్సందేహం.
చిన్న ప్రారంభాలే గొప్ప ముగింపులను తెస్తాయి.
మెత్తని మాటలే బండగుండెల్ని కరిగిస్తాయి.

కొంతమంది తెలివైనవారు, మరికొంతమంది తెలివితక్కువవారు.
ఏమీ లేని దానికన్నా ఎంతో కొంత ఉండటం ఉత్తమం.
కొన్ని సమయాల్లో పోగొట్టుకోవటమే గొప్పలాభం.
చెప్పటం తేలిక, చేయటం కష్టం.
బెత్తానికి పనిచెప్పకపోతే పిల్లవాడు పాడవుతాడు.
తక్కువగా మాట్లాడు కాని నిజం మాట్లాడు.
మాట్లాడటం మానవత్వం, మౌనంగా ఉండటం దైవత్వం.
మాట్లాడటం వెండి, మౌనంగా ఉండటం బంగారం.
పోయిన ఉప్పును అంతా ప్రోగుచేయలేము.
నిలకడగా ఉండే నీళ్ళు లోతుగా ఉంటాయి.
వేడిగా ఉన్నప్పుడే ఇనుమును కొట్టాలి.
చెడు నేర్చుకోవటం తొందర (చెడు తొందరగా పట్టుపడుతుంది)
ఉత్తమోత్తమమైన వైద్యులు ఎవరంటే –ఆహారం, శాంతం, సంతోషం.
పిల్లికి చేపను తినాలని ఉంటుంది, కాని కాలికి తడికాకూడదు.
పాలు త్రాగుతూ పిల్లి కళ్ళు మూసుకుంటుంది.
నేటి పిల్లలే రేపటి తండ్రులు.
నలుగురూ కలిసి తింటేనే విందుభోజనం అవుతుంది.
ఎదమీద శిలువ – ఎదలో దెయ్యం.
జీవితానికి కీర్తి, కిరీటమూ శీలమే.
కటిక చీకటి సంజె వెలుగుకు దగ్గరే ఉంటుంది.
కుక్కమొరిగినా బిడారుల గుంపు పోతూ ఉంటుంది.
ముందుగా వచ్చిన పక్షులే పురుగుల్ని పట్టుకొంటాయి.
ఫలితాలే సాధనాల మంచిని నిర్ణయిస్తాయి.
ఎంత అందమైన గులాబీ అయినా చివరికి వాడిపోతుంది.
ముసలి కుక్కలకు క్రొత్తటక్కులు నేర్పలేవు.
దిగితేగాని లోతు తెలియదు, ప్రయత్నించక ఏమీ తెలియదు.
ముసలివాళ్ళు మూర్ఖులని కుర్రవాళ్ళు అనుకుంటారు. కుర్రవాళ్ళు మూర్ఖులవుతారని ముసలివాళ్లకు తెలుసు. కుర్రవాళ్ళూ, ముసలివాళ్ళూ ఎప్పుడూ ఏకీభవించరు.
కుర్రవాళ్ళు ఆశతో జీవిస్తారు. ముసలివాళ్ళు జ్ఞాపకాలతో బ్రతుకుతారు.
విజ్ఞానం లేని ఉత్సాహం, పారిపోతున్న గుర్రం వంటిది.
విజ్ఞానం లేని ఉత్సాహం, కాంతి లేని నిప్పువంటిది.
ప్రారంభంలో ఊట స్వచ్ఛంగానే ఉంటుంది.
మేకను ఎక్కడ కట్టివేస్తామో, అది అక్కడే మేయాలి.
సన్యాసి దుస్తులు వేసుకున్నంత మాత్రాన సన్యాసికాదు.

తల కంటే హృదయం ఎక్కువ దూరం చూస్తుంది.
గొప్పవారు ఉన్నత శిఖరాలను ఒక్క ఎగురుతో చేరుకోలేరు.
ఆలోచన తక్కువైతే, మాటలు ఎక్కువౌతాయి.
ఉన్నతమైన ప్రతీకారం – క్షమించటమే.
క్రొత్త పద్ధతికి చోటు ఇవ్వటానికి పాతపద్ధతి మారుతుంది.
వంటకం రుచి తినటంతోనే తెలుస్తుంది.
ప్రజలకు కృతజ్ఞత ఉండదు.
గంధపు చెట్టు తనను నరికే గొడ్డలికి కూడ సువాసన ఇస్తుంది.
నీ దోవలో లేని రాయి నీకు కోపాన్ని తెప్పించదు.
నాలుక ఎప్పుడూ నెప్పిపుట్టే పన్నువైపుకే పోతుంది.
పనే పవిత్రమైన పూజ.
జన్మకన్నా సామర్థ్యమే ప్రధానం.
రొట్టెను తినాలి – దాచుకోవాలి అంటే కుదరదు. (అవ్వా కావాలి – బువ్వా కావాలి అంటే ఎట్లా)
రాతి నుండి రక్తం తీయలేవు.
నీ దగ్గర లేనిదానిని నీవు పోగొట్టుకొనే ప్రశ్నేలేదు.
పంది చెవుల నుండి సట్టు పర్సు చేయలేవు.
పరిగెత్తే గుర్రానికి నాడా కొట్టలేవు.
ముసలి కుక్కలకు క్రొత్తటక్కులు నేర్పలేవు.
ప్రతిప్రశ్నకూ రెండు ప్రక్కలుంటాయి.
చిన్నవి లేకపోతే పెద్దవి ఉండవు.
ఈర్ష్య లేకపోతే నిజమైన ప్రేమా లేనట్లే.
నాలుక వంటి చెడ్డ విషం లేదు.
ప్రతి గాయానికీ మందు ఉంటుంది.
పెదవికీ, పెదవికీ మధ్య ఎన్నో అవాంతరాలు.
అధిక సంఖ్యలో భధ్రత ఉంది.
డాక్టరుకన్నా కాలమే గాయాలను ఎక్కువగా మాన్పుతుంది.
కాలం ఎగిరిపోతుంది.
కాలమే మానని గాయాలను మాన్పుతుంది, తెలియని విషయాలను తెల్పుతుంది.
కాలమే ధనం.
కాలమే మంచి సలహాదారు.
కుక్కకాటుకు చెప్పుదెబ్బే సరైన మందు.
తప్పులు చేయటం మానవ సహజం, క్షమించటం దైవలక్షణం.
చేసిన తప్పును మరిచిపోవటమే మంచి ప్రతీకారం.

క్రొత్త అధ్యాయం ప్రారంభించు.
ఒంటి కంటి కంటే రెండుకళ్ళు బాగా చూస్తాయి.
ఒక తల కంటే రెండు తలలు కూడటం మంచిది.
ఇద్దరైతే స్నేహము, ముగ్గురైతే గుంపు.
రెండు తప్పులు ఒక ఒప్పుకావు.
పొగ ఎక్కడ వస్తుందో నిప్పు అక్కడే ఉంటుంది.
మనసుంటే మార్గం ఉంటుంది.
ప్రాణం అంటే ఆశ ఉంటుంది.
నీకు చాడీలు చెప్పేవాడు – నీ గురించీ చాడీలు చెప్తాడు.
ఎక్కువగా తెలిసినవాళ్ళు తక్కువగా మాట్లాడుతారు.
ఖర్చు పెట్టవలసినదానికంటే అతిగా ఖర్చుపెట్టేవారికి నిజంగా ఖర్చుపెట్టవలసినప్పుడు ఏమీ మిగలదు.
చెప్పినమాట వినకపోతే తరువాత బాధ పడవలసి ఉంటుంది.
పిల్లి మెడలో గంట కట్టేది ఎవరు?
దేవునిచే ప్రేమింపబడినవాడు చిన్నతనంలోనే చనిపోతాడు.
కావాలని చేసే వృధా బాధాకరమైన దారిద్రాన్ని సృష్టిస్తుంది.
మధువు, మగువ మగవారి డబ్బుల్ని ఖాళీ చేస్తాయి.
శరీరానికి ఆరోగ్యం ఎటువంటిదో ఆత్మకు విజ్ఞానం అటువంటిది.
భార్య యౌవనంలో, గృహిణి నడివయస్సులో, సహధర్మచారిణి వృద్ధాప్యంలో సంరక్షకురాలు.
విజ్ఞానం విఫలత చెందిన చోట ఆశ్చర్యం వృద్ధి పొందుతుంది.
పనే పవిత్రమైన పూజ.
జన్మకన్నా సామర్థ్యమే ప్రధానం.
రాతి నుండి రక్తం తీయలేవు.
పరిగెత్తే గుర్రానికి నాడా కట్టలేవు.
ప్రజలకు కృతజ్ఞత ఉండదు.
గంధపు చెట్టు తనను నరికే గొడ్డలికి కూడా సువాసనను ఇస్తుంది.
నీ దోవలో లేని రాయి నీకు కోపాన్ని తెప్పించదు.
అనుకోని సంఘటనలే ఎక్కువగా జరుగుతుంటాయి.
ఆలోచనలకు తెలివికలవారే తండ్రులు.
ప్రపంచం ఒక మెట్ల వరుస, కొందరు పైకి ఎక్కుతుంటారు. మరికొందరు క్రిందికి దిగుతుంటారు.
ప్రతిప్రశ్నకూ రెండు ప్రక్కలుంటాయి.